సంపుటి : 74 సంచిక : 35 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ జ్యేష్ఠ బహుళ చతుర్దశి
27 జూన్ - 03 జూలై 2022
వెల : ₹15/-



# పట్టాలు తప్పిన పౌరుషం

# గుడ్డి ద్వేషం

ఇవాళ దేశంలో కనిపిస్తున్న అరాచకమంతా ముస్లిం మతోన్మాద శక్తులు,
బీజేపీపై నిరసన పేరుతో భారతీయతను వ్యతిరేకిస్తున్న విధ్వంసకర శక్తులు కలసి చేస్తున్నదే

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

www.jagritiweekly.com



బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశానికి...
జూలై 2,3 తేదీలలో భాగ్య నగరానికి
విచ్చేయుచున్న జాతీయ నాయకులకు
స్వాగతం.. సుస్వాగతం...
బూరుగుల శ్యామ్‌సుందర్ గౌడ్
మహంకాళి సికింద్రాబాద్ జిల్లా
బి.జె.పి. అధ్యక్షులు
జె. రామకృష్ణ
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్
ఎస్.రాజు
బి.జె.పి. దళిత మోర్చా మహంకాళి
సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు
జూలై 3న సా..5 గం॥లకు
సికింద్రాబాద్
పరేడ్ గ్రౌండ్‌లో జరుగనున్న
భారత ప్రధాని నరేంద్రమోదీ గారి
భారీ బహిరంగ సభ
విజయవంతం చేద్దాం.
శ్రీమతి బి.రజని
ఎమ్.ఏ. (పొలిటికల్ సైన్స్) ఎం.బి.ఏ. (హెచ్.ఆర్.)
బిజెపి కంటెస్టెడ్ ఎంఎల్ఏ, బిజెపి జాతీయ ఎస్సీ మోర్చా మాజీ కార్యవర్గ సభ్యురాలు
బిజెపి మహాంకాళీ సికింద్రాబాద్ జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షురాలు కంటోన్మెంట్ అసెంబ్లీ,
వార్డ్ 5, ప్లాట్ నెం.18, రవి కాలనీ, రోడ్ నెం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026



జి. కిషన్‌రెడ్డి
(కేంద్ర మంత్రి వర్యులు)
అందెల శ్రీరాములు
మహేశ్వర నియోజకవర్గం
రాజ్యసభ సభ్యుడిగా
(ఉత్తరప్రదేశ్ నుంచి) ఎన్నికైన
డా॥ కె.లక్ష్మణ్
గారికి అభినందనలు...
కాశెట్టి కుమార్, MBA, BL
kvk infrastructur pro. Cow foundation chairman.
Cow News CEO, 9908671999

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- ✦ అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- ✦ తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- ✦ పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- ✦ చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- ✦ రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ✦ ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- ✦ మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- ✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- ✦ **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- ✦ చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | 9959310103 |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

**భా**రతదేశంలో ప్రతిపక్షాలు వాటి కర్తవ్యాన్ని ఏనాడో విస్మరించాయి. ఇప్పుడు వాటి కార్యక్రమాలు రెండే. వాటి కోసమే అవి చావో రేవో అన్నంత పట్టుదలతో పోరాడుతున్నాయి. ఒకటి -ఎన్నికలొస్తే బీజేపీని ఓడించడానికి వ్యూహాలు వెతకడం. రెండు - బీజేపీ ప్రభుత్వం ఏ పథకం తెచ్చినా క్షణం కూడా ఆలస్యం చేయకుండా దానిలో రంధ్రాన్వేషణ చేయడం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు; ప్రాంతీయంగా తృణమూల్ కాంగ్రెస్, తెరాస, ఆప్, జేఎంఎం, ఎంఐఎం ఏ పార్టీ చూసినా ఇదే వైఖరి. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ బహుశా తొలిసారి ప్రతిపక్షాలకు వాటి కర్తవ్యం ఏమిటో గుర్తు చేసే విధంగా ఢిల్లీ, బెంగళూరులలో రెండు వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి మంచి తలపెట్టినా, ఎంత సదుద్దేశంతో మొదలుపెట్టినా ప్రతిపక్షాలు అందులో రాజకీయాలు వెతకడం ఈ దేశ దౌర్భాగ్యం అంటూ ఢిల్లీలో మోదీ కాస్త కటువుగానే వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికి కొంచెం ఇబ్బంది పెట్టవచ్చు. కానీ దీర్ఘకాలంలో అవి దేశానికి ఎంతో మేలు చేసేవే అని బెంగళూరులో వివరించవలసి వచ్చింది.

2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి, అతిశయోక్తి కాదు, మరుక్షణం నుంచే చాలా వరకు ప్రతిపక్షాలు ఇలాంటి విధ్వంసక వైఖరిలోనే ప్రయాణిస్తున్నాయి. అవార్డు వాపసీ, గోరక్షకుల హత్యలు, సీఏఏ వ్యతిరేక ఆందోళన పేరుతో షాహీన్‌బాగ్ -1 తమాషా, రైతు సంస్కరణలకు వ్యతిరేకత పేరుతో షాహీన్‌బాగ్-2, తాజాగా అగ్నిపథ్ వ్యవహారం ఇవన్నీ ఎలాంటి ముందుచూపు లేకుండా ప్రతిపక్షాలు, కొన్ని విధ్వంసకర ఎన్‌జీవోలు చేపట్టినవే. త్రివర్ణ పతాకాలు, గాంధీజీ పటాలు పెట్టుకుని మరీ షాహీన్‌బాగ్ గుడారంలో దేశాన్ని విభజించడం గురించి ఉపన్యాసాలు ఇప్పించిన తుంటరితనం ఈ పార్టీలది. గణతంత్ర దినోత్సవంలోనే ఎర్రకోట మీద దాడి చేసిన దుందుడుకుతనం కూడా వీటికే సొంతం.ఆ దాడులలోనే కాదు, అగ్నిపథ్ దాడులలో దేశానికీ, రైల్వేలకీ, ఇతర ప్రభుత్వ సంస్థలకు వందల కోట్ల రూపాయలు నష్టం వాటిల్ల

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ జ్యేష్ఠ బహుళ చతుర్దశి**

### లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం

**పట్టాలు తప్పిన పౌరుషం**

6లో

**ఇంత రగడ ఎందుకు?**



12లో



ధారావాహిక నవల

**లంబసింగి రోడ్డు**

- డా॥ గోపరాజు నారాయణరావు

20లో

# జాగృతి

## సంపాదకీయం

చేసిన రాక్షస గణాలను నిస్సిగ్గుగా సమర్థించే తెంపరితనానికి కూడా ఇవి వెనకాడడం లేదు. అంతేనా! దారుణ హత్యకో, అంతకంటే దారుణంగా సామాజిక వివక్షకో గురైన వ్యక్తి వర్గాన్ని బట్టి ప్రతిపక్షాల ఉద్యమాలు నడుస్తున్న సంగతి మరచిపోరాదు. ఏ మహిళ మీద లైంగిక అత్యాచారం జరిగినా అది ఘోరమే. కానీ మహిళ సామాజిక వర్గాన్ని బట్టి, మతాన్ని బట్టి ఆ ఘోరాన్ని ఖండించే నీచ పక్షపాత ధోరణి కూడా విపక్షాలలో సర్వసాధారణమైంది. బీజేపీ ప్రభుత్వం చట్టబద్ధంగా ఎన్నికై వచ్చినదన్న కనీస జ్ఞానాన్ని కూడా అవి విస్మరిస్తున్నాయి. ఎన్నికలలో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసింది కాబట్టి, దానికి కొన్ని నిర్ణయాలు

# పనికిమాలిన ప్రతిపక్షాలు

తీసుకునే అధికారం రాజ్యాంగం ఇచ్చిందన్న ఇంగిత జ్ఞానం కూడా విపక్షాలలో ఇంకిపోయింది. కోర్టులు చెప్పిన మాటను గౌరవించాలన్న సంస్కారానికి బీజేపీ వ్యతిరేకతా మంత్రంతో అవి ఎప్పుడో నీళ్లు వదిలిపెట్టాయి. పార్లమెంటు లేదా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రోడ్డెక్కే గూండాగిరిని అవి ఆశ్రయిస్తున్నాయి. అగ్నిపథ్ పథకం వెనక్కి తీసుకోకుంటే రక్తపాతం తప్పదని గొంతు చించుకున్నాడొక కాంగ్రెస్ ఎమ్మెల్యే. సైన్యంలో చేరాలనుకున్న తమకు అన్యాయం జరిగిపోతున్నదంటూ యువకులు విధ్వంసం సృష్టించడం సబబే అంటాడో ముస్లిం మతోన్మాదం, బీజేపీ వ్యతిరేకత తలకెక్కిన ఓ మౌల్వీ. ఇతడి పేరు తౌకీర్. ఉండేది ఉత్తరప్రదేశ్‌లోనే. ఇతడు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలోను దేశం మరోసారి విడిపోతుందంటూ తాటాకు చప్పుళ్లు చేశాడు.

దేశాన్ని రక్షించే సైన్యాన్నీ, వారి త్యాగాలనీ అతి నీచంగా కించపరిచే దుష్ట సంస్కృతికి దాదాపు ప్రతి ప్రతిపక్షం దిగజారింది. సర్జికల్ స్ట్రైక్స్‌ను కూడా రాహుల్, మమత, కేజ్రీవాల్ ఎద్దేవా చేసిన సంగతి దేశం మరచిపోలేదు. అగ్నిపథ్‌కు ఎన్నికైనవారు నాలుగేళ్ల తరువాత బయటకు వస్తారు, వాళ్లంతా ఆర్ఎస్ఎస్, బీజేపీ గూండాలుగా ఉపయోగపడతారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించడం దానికి కొనసాగింపు. వీళ్లే ఇప్పుడు సైన్యంలో చేరబోయే యువకులకు అన్యాయం జరిగిపోతున్నదంటూ వీరంగం వేస్తున్నారు. సుబోధ్‌కాంత్ సాహే అనే కేంద్ర మాజీ మంత్రి మోదీకి పిల్లి శాపనార్థాలు పెట్టడం పరమ రోతగా, జుగుప్సాకరంగా అనిపిస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రాపకంలో కాలక్షేపం చేస్తున్న ఈ నాయకుడిని ప్రజలు మూడు దశాబ్దాల క్రితమే చెత్తబుట్ట చిరునామాకు విసిరేశారు. హిట్లర్ నియంత పోకడలను వీడకుంటే, మోదీకి కూడా హిట్లర్ చావు తప్పదని సాహే శాపనార్థాల సారాంశం. ప్రతిపక్షాల ఈ వైఖరితోనే భారత వ్యతిరేకతతో, హిందూద్వేషంతో కుళ్లిపోతున్న కొందరు ముస్లిం మతోన్మాదులకు బలం చేకూరుతోంది.

బీజేపీని ఓడించాలంటే, మోదీని గద్దె దించాలంటే రాజ్యాంగబద్ధమైన మార్గాలు ఉన్నాయి. అందుకు ప్రజలను సమీకరించాలి. ప్రభుత్వ విధానాలను నిర్మాణాత్మకంగా విమర్శించాలి. అంతకంటే ముందు రాజ్యాంగం పట్ల నిబద్ధతనీ, ప్రజాస్వామ్యం మీద తమ భక్తిని చాటాలి. దురదృష్టవశాత్తు రాజ్యాంగబద్ధమైన ఏ ఒక్క మార్గాన్ని అనుసరించడానికి ఇవాళ్టి ఒక్క ప్రతిపక్షం కూడా సిద్ధంగా లేదు. అరాచకాన్ని సృష్టించడం, దేశాన్ని అల్లకల్లోలం చేయడం, సెక్యులరిజం పేరుతో మైనారిటీలను మెజారిటీల మీదకు ఉసిగొల్పడం, కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ ముద్ర గుద్ది చెలామణి చేసుకుంటూ ఢిల్లీ పైసా విదల్చడం లేదని శాపనార్థాలు పెట్టడం ఇదీ ఇవాళ ప్రతిపక్షాలు దేశంలో చేస్తున్న నిర్వాకం. ప్రజలు వీళ్లకి దేశాన్ని అప్పగిస్తారా? ఏం చూసి? ★

27 జూన్ 2022, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



ప్రత్యేక వ్యాసం

**విశ్వదేవుని విశేష రథయాత్ర**

26లో



సంస్కృతి

**బౌద్ధ ప్రదర్శనల్లో స్వయంసేవక్ చొరవ**

36లో

కథ

**చెరువు చెమర్చింది**

– పోతుబరి వెంకట రమణ



32లో

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

**భారతీయాత్మపై చెరగని సంతకం**



40లో


| | | |
|---|---|---|
| విధ్వంసానికి బాధ్యులెవరు? (తెలంగాణ) | – | 14 |
| గోదావరి జిల్లాల్లో పంట విరామం (ఆంధ్రప్రదేశ్) | – | 16 |
| ఆధ్యాత్మికం | – | 18 |
| రాష్ట్రపతి అభ్యర్థి కావలెను! (జాతీయం) | – | 24 |
| 'ఈ ఉత్సాహంతో మరింత వేగంగా పనిచేయాలి' (వార్త) | – | 28 |
| పునరాగమనం కాదది 'పునర్జన్మ' (వేదిక) | – | 30 |
| జగము నేలిన తెలుగు–చరిత్రలోకి అన్వేషణ (పుస్తక సమీక్ష) | – | 35 |
| ఆత్మతృప్తి (కథ) | – | 38 |
| భారతగడ్డపై తొలి చెస్ ఒలింపియాడ్ (క్రీడ) | – | 43 |
| వార్తా విశేషాలు | – | 44 |
| బాలజాగృతి | – | 46 |
| వారఫలాలు | – | 48 |
| పదరసం | – | 49 |
| కాలంచెల్లిన సిద్ధాంతానికి..... 'విరాటపర్వం'! (సినిమా) | – | 50 |



క్రాంతి

# పట్టాలు తప్పిన

**జవాన్లు కావాలని కలలు కన్నవాళ్లు చేయవలసిన పనా ఇది? దేశ రక్షణ ఆశయం కలిగిన వారి ప్రవర్తన ఇదా? దేశసేవ కోసం జీవితాన్ని అర్పిద్దామని నిర్ణయించుకున్న వారు వీరేనా?**

జూన్ మూడవ వారంలో దాదాపు సగం దేశంలో జరిగిన పరిణామాలను గమనించిన వారందరికీ వచ్చిన ప్రశ్నలు ఇవే. సైనిక నియామకాలలో కొత్త విధానాన్ని ప్రవేశ పెడుతూ జూన్ 14, 2022న కేంద్ర ప్రభుత్వం 'అగ్నిపథ్' పథకాన్ని ప్రకటించింది. సైన్యంలో చేరాలని అనుకుంటున్న వారు ఆ వెంటనే మాతృదేశం మీద యుద్ధం ప్రకటించారని చెప్పడం కొంచెం బాధాకరమే అయినా అతిశయోక్తి కాదు. 13 రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు జరిగాయి. ఈ నిరసనలు ప్రధానంగా రైల్వే ఆస్తులను లక్ష్యంగా చేసుకుని సాగాయి. ప్రజలను నిశ్చేష్టులను చేశాయి. ఇందుకు బిహార్ తొలి వేదిక అయింది. 15వ తేదీన అక్కడ నిరసనలు మిన్నంటాయి. తర్వాత కొన్ని అసాంఘిక శక్తులు దేశవ్యాప్తంగా పథకం ప్రకారం ఆందోళనలకు తెర తీశాయి. 17వ తేదీన సికింద్రాబాద్‌లో జరిగిన అల్లర్లు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. జూన్ 17న ఒక్కరోజే 12 రైళ్లు దగ్ధమయ్యాయి. ఆ నాలుగైదు రోజులలో 300 రైళ్లు దెబ్బతిన్నాయి. అరవై బోగీలు దగ్ధమయ్యాయి. పాతిక స్టేషన్లు ధ్వంసమైనాయి. 214 రైళ్లను రద్దు చేయవలసి వచ్చింది. 90 రైళ్లు గమ్యస్థానాలకు చేరుకోలేక పోయాయి. 19వ తేదీ నాటికి రైల్వేలకు రూ. 700 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని తూర్పు మధ్య రైల్వే అధికారి వీరేంద్ర కుమార్ చెప్పారు. జూన్ 20 నాటి భారత్ బంద్ వరకు కూడా ఈ అరాచకం కొనసాగుతూనే ఉంది. బిహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తెలంగాణ (సికింద్రాబాద్), రాజస్తాన్‌లలో ఆందోళనకారులు రైల్వే ఆస్తులను లక్ష్యంగా చేసుకున్నారు. బిహార్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఇంటిని ధ్వంసం చేశారు. ఆ పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టారు.

మాజీ సైనికాధికారులు, ప్రస్తుత సైనికాధికారులు, రక్షణ రంగ నిపుణులు – వీరిలో ఎవరి వాదనతోను సంబంధం లేకుండా బీజేపీ మీద గుడ్డి వ్యతిరేకతతో కాంగ్రెస్, ఆప్, టీఎంసీ, ఆర్‌జేడీ వంటి పార్టీలు అగ్నిపథ్ పథకం గురించి చేస్తున్న ప్రచారం,

ఈ దేశంలో ముస్లిం మతోన్మాదులు వివాదాలు రేపడం, పెట్రేగిపోవడం, విధ్వంసం సృష్టించడం కొత్త కాదు. కానీ మహమ్మద్ ప్రవక్త పేరును కూడా ఇందుకు ఉపయోగించుకోవడం దురదృష్టకరం. ఇప్పుడు వివాదానికీ, రగడకూ కేంద్ర బిందువులైన ప్రవక్త పై వ్యాఖ్యలు లేదా దైవ దూషణ కొత్తవి కాదు. ప్రవక్త, ఆయేషా అనే బాలిక ఇతివృత్తం మీద గతంలోను వివాదాలు చెలరేగాయి. అయితే వారి బంధం మీద ఎవరు విపరీత వ్యాఖ్యలు చేసినా సబబు కాదు. అలాగే ఆయన పేరును తమ రాజకీయ ప్రయోజనాల కోసం, రాజకీయ, మత ప్రత్యర్థి మీద విజయం కోసం ఉపయోగించుకోవడం మాత్రం ఏమాత్రం సబబు?

దేశంలో అయోధ్య హిందువులదేనని తీర్పు వచ్చిన నాటి నుంచి ముస్లిం మతోన్మాదుల వైఖరిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ముస్లింలు తమ స్థానాన్ని కోల్పోతున్నారన్న ప్రచారం, ఇస్లాం ప్రమాదంలో పడిందన్న అపోహలు ఎక్కువయ్యాయి. తరువాత అక్కడ రామమందిర నిర్మాణానికి శంకుస్థాపన జరగడం కూడా వారికి రుచించడం లేదని వారి ప్రకటనలను బట్టే అర్థమవుతుంది. తరువాత మధుర వివాదంలోను హిందువులకే అనుకూల సంకేతాలు రావడం ఇంకాస్త బాధించినట్టు ఉంది. చివరికి కాశీలోని జ్ఞాన్‌వాపి మసీదులో శివలింగం బయటపడడం దేశంలో ముస్లింలను ఆత్మరక్షణలో పడేసింది. ఇలాంటి పరిస్థితిని కొందరు ముస్లిం రాజకీయ పార్టీ నాయకులే సృష్టించి పెట్టారు. మసీదులో దొరికినద



బీజేపీని రాజకీయంగా, ఎన్నికల బరిలో ఓడించే సామర్థ్యం లేదని గ్రహించిన ప్రతిపక్షాలు రోజురోజుకీ దిగజారి వ్యవహరిస్తున్నాయి. ఉత్తర ప్రదేశ్ ఎన్నికలలో బీజేపీని ఓడించాలని ఎన్ని విన్యాసాలు చేసినా ప్రజలు ఆ పార్టీకే పట్టం కట్టారు. ఇది విపక్షాలకు పెద్ద నిరాశ. అలాగే అయోధ్యలో సుప్రీంకోర్టు అనుకూల తీర్పు మొదలు, జ్ఞాన్‌వాపి, మధుర వివాదాల వరకు హిందువులదే పై చేయి కావడం సహించలేని ముస్లిం మతోన్మాద శక్తులు కూడా రెచ్చిపోతున్నాయి. ఇవాళ దేశంలో కనిపిస్తున్న అరాచకమంతా ముస్లిం మతోన్మాద శక్తులు, బీజేపీని వ్యతిరేకించే పేరుతో భారతీయతను వ్యతిరేకిస్తున్న విధ్వంసకర శక్తులు కలిసి చేస్తున్నదే. ఒక విధ్వంసక శక్తికి ఇంకొక విధ్వంసక శక్తి మద్దతుగా నిలుస్తోంది. జ్ఞాన్‌వాపి, తరువాత ప్రవక్త మీద వ్యాఖ్యల వివాదం, తాజాగా సైనిక నియామకాలకు సంబంధించి అగ్నిపథ్ అల్లర్లు ఈ రెండు శక్తుల ఉమ్మడి విన్యాసమే. ఒక అల్లరి తరువాత ఒక అల్లరి సృష్టిస్తూ బీజేపీని ఓడించాలన్నదే వీటి ధ్యేయం. కానీ దీనికి సామాన్య ప్రజలు బలైపోతున్నారు. ప్రభుత్వం ఆస్తులు ధ్వంసమవుతున్నాయి.



# పౌరుషం



సికింద్రాబాద్‌లో

యువతను రెచ్చగొడుతున్న తీరు విద్రోహం వంటిదేననడానికి ఎలాంటి సందేహం అక్కరలేదు. ఇందులో ముస్లిం మతోన్మాదులు కూడా తమ వంతు మంట మండిస్తున్నారు. బీజేపీ మీద వ్యతిరేకతతో కొద్దికాలం క్రితం ముస్లింలను, తరువాత రైతులను, ఇప్పుడు సైన్యంలో చేరాలనుకుంటున్న యువతను ఈ రాజకీయ పార్టీలు దగా చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఏం చేసినా అందులో లోపాలు వెతకడం, వాటిని భూతద్దంలో చూపడం ఇవాళ్టి ప్రతిపక్షాలు పనిగా పెట్టుకున్నాయి. గాంధీ కుటుంబం మీద పడిన నేషనల్ హెరాల్డ్ అవినీతి నిందను అగ్నిపథ్ ఆందోళనల ద్వారా చెరిపి వేసుకోవచ్చునని కాంగ్రెస్ నేతలు ఆశపడుతున్నారు.

సైన్యంలో ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న యువతలో కొన్ని అరాచక శక్తులు అపోహలను సృష్టించి హింసాత్మక చర్యలకు పురిగొల్పినట్లు ప్రాథమిక దర్యాప్తులో బయటపడింది. ఈ కుట్రలో అమాయకులు బలిపశువులుగా మారడం బాధాకరం. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన హింసాత్మక ఘటనలను అదుపు చేసే క్రమంలో జరిగిన కాల్పుల్లో వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం దబ్బీర్‌పేటకు చెందిన రాకేశ్ మరణించాడు. మరో 13 మంది గాయపడ్డారు. ఇక్కడ ఆందోళనకారులు మూకుమ్మడిగా స్టేషన్‌లోకి చొచ్చుకొచ్చారు. రైళ్ల అద్దాలు ధ్వంసం చేయడంతో పాటు, ప్లాట్‌ఫాంపై ఉన్న స్టాళ్లను ధ్వంసం చేశారు. ఆ తర్వాత మూడు రైళ్లలోని నాలుగు బోగీలకు నిప్పు

---

శివలింగం కాదంటూ, ఫౌంటెన్ అంటూ కొందరు నాయకులు తిక్క వాదనలు చేసి, అభాసు పాలయ్యారు. కోర్టు కూడా శివలింగం ఉన్న ప్రాంతాన్ని అదుపులోకి తీసుకోమని ఆదేశించడం కూడా మూలిగే నక్క మీద తాటికాయ పడినట్టయింది. అయోధ్య వివాదం హిందువులకు అనుకూలంగా ముగియడం, మధుర, కాశీ వివాదాలు ఆదిలోనే హిందూ అనుకూలంగా కనిపించడం కొందరికి దిక్కు తోచని స్థితిని తెచ్చి పెట్టింది. కశ్మీర్‌లో 370 అధికరణం రద్దుతో ముస్లింలు సర్వం కోల్పోయారన్న భావనను కొందరు తీసుకువచ్చారు. ఇప్పటికీ అక్కడ పండిత్‌ల మీద, హిందువుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి. హిజాబ్ మీద ఒక వ్యర్థ వివాదం లేపి, భంగపడడం కూడా మనం చూశాం. తరువాత రామనవమికి, హనుమత్ జయంతి శోభాయాత్రల మీద రాళ్ల దాడి

# గుడ్డి ద్వేషం



కాన్పూరులో

చేసి, మతోన్మాదులు మరొకసారి బోనులో నిలబడ వలసి వచ్చింది. ఈ స్థితిలోనే కిందపడినా విజయం తమదే అన్నట్టు ఒక కొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అదే బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి నుపూర్ శర్మ వ్యాఖ్యల వివాదం.

ప్రవక్త మీద కువ్యాఖ్యలు చేయడం సబబు కాదనే బీజేపీ చెబుతోంది. నుపూర్ శర్మను, సరిగ్గా ఇలాంటి వివాదంలోనే చిక్కుకున్న నవీన్ జిందాల్ అనే మరొక నాయకుడిని కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. నవీన్ ఢిల్లీలో పార్టీ అధికార ప్రతినిధి. ఆమె వ్యాఖ్యను జిందాల్ సమర్థించారు. నుపూర్ దిష్టిబొమ్మకు ఉరేసి మతోన్మాదులు తమ నైజాన్ని చాటుకున్నారు. కర్ణాటకలోని బెలగావిలో ఇది జరిగింది.

నుపూర్ వ్యాఖ్యల వివాదం జ్ఞాన్‌వాపి, ముస్లిం దురాక్రమణ వారసత్వాన్ని నిరూపిస్తూ అందులో దొరికిన హిందూ ఆధారాల నేపథ్యంలో వచ్చినదే. ఏ విధంగా చూసినా ఈ వివాదం ఒక పథకం ప్రకారం సృష్టించిందనే చెప్పాలి. ఎందుకంటే అలాంటి వ్యాఖ్యలు ఇదివరకు ఏనాడూ ఎవరూ చేయనివి కాదు. ప్రవక్త భార్య ఆయేషా గురించి చేసిన వ్యాఖ్యలవి. సరిగ్గా జ్ఞాన్‌వాపి వివాదం మీద టైమ్స్ నౌ చానల్ మే 27న ఏర్పాటు చేసిన చర్చలో ఆమె పాల్గొన్నప్పుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు కూడా ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఎందరో ఆయేషా గురించి అదే తీరులో

పెట్టారు. పోలీసులపైకి రాళ్లు రువ్వుతూ లోకో ఇంజిన్ల వైపు వస్తుండడంతో కాల్పులు జరపాల్సి వచ్చింది. లోకో ఇంజిన్‌లో 4వేల లీటర్ల హెచ్‌ఎస్‌డీ ఆయిల్ ఉంది. 3వేల లీటర్ల సామర్థ్యం ఉన్న లోకో ఇంజిన్లకు ఆందోళనకారులు నిప్పు పెట్టి ఉంటే ఊహించని ప్రాణ, ఆస్తినష్టం సంభవించేది. దీన్ని దృష్టిలో ఉంచుకొని 20 రౌండ్ల కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ హింసాత్మక ఘటనలో రైల్వేస్టేషన్‌లో ఉన్న ప్రయాణికులు ఎంత భయపడి ఉంటారో ఊహించవచ్చు.

తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో విధ్వంసానికి సైనిక నియామకాలకు వెళ్లే వారికి తర్ఫీదును ఇచ్చే సంస్థలే కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో విధ్వంసానికి కుట్ర కేసులో ఏపీలోని నరసరావుపేటకు చెందిన సాయి డిఫెన్స్ అకాడమీ నిర్వాహకుడు ఆవుల సుబ్బారావును పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అల్లర్లు జరిగిన రోజు ఆవుల సుబ్బారావు సికింద్రా బాద్ పరిసర ప్రాంతంలోనే ఉన్నారని గుర్తించారు. కేంద్ర ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం ద్వారా ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకోవచ్చని ఆర్మీ అభ్యర్థులను ఆయన రెచ్చగొట్టారని ఆరోపణ. అల్లర్లకు పాల్పడిన యువకులకు సుబ్బారావు ఆశ్రయం కల్పించడంతో పాటు ఆహారాన్ని అందించినట్లు గుర్తించారు. గత 15 నెలలుగా ఆర్మీ ఎంపికలకు శిక్షణ ఇస్తున్న సుబ్బారావు కేంద్రం ప్రకటనతో నష్టపోతాననే భావనతో విద్యార్థులను రెచ్చగొట్టినట్లు అనుమానిస్తున్నారు. సుబ్బారావుతో పాటు మరికొందరు శిక్షణా సంస్థల నిర్వాహకుల ప్రమేయాన్ని పోలీసులు గుర్తించారు. కొన్ని గంటల తరువాత సుబ్బారావు మీద పోలీసుల కథనం మారిపోవడం విశేషం.

**పక్కా పథకంతోనే**

సికింద్రాబాద్ ఉదంతంలో రైల్వే పోలీసు, నిఘా విభాగాలతో పాటు సాధారణ పోలీసుల వైఫల్యం కూడా ఉందని సర్వత్రా విమర్శలు ఉన్నాయి. ప్రైవేటు డిఫెన్స్ అకాడమీల నిర్వాహకులతో పాటు, కొందరు అభ్యర్థులు కూడా ఆందోళనకు ఉసిగొల్పి, విధ్వంసానికి కారకులయ్యారని పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. 'సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ బ్లాక్' పేర ఓ వాట్సాప్ గ్రూపు, దానికి అనుబంధంగా మరో 3 గ్రూపులు ఏర్పాటు చేసుకుని తీవ్రస్థాయిలో ఆందోళనకు పక్కాగా పథకం రూపొందించుకుని, అమలు చేసినట్టు తేల్చారు. ఈ విధ్వంసం కేసులో 45 మందిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. కామారెడ్డి వాసి మధుసూదన్‌ను కూడా ప్రధాన సూత్రధారిగా పోలీసులు తేల్చారు. ఆదిలాబాద్ నుంచి వచ్చి దిల్‌సుఖ్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటున్న సాబేర్ జెండాలు, కర్రలు, రాళ్లు వంటివి తెచ్చే బాధ్యత తీసుకున్నాడు. ఈ మేరకు సాబేర్‌తో పాటు శ్రీను అనే మరొక యువకుడిని



కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరో పది మంది అనుమానితులను కూడా పట్టుకున్నారు. మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన అభ్యర్థి రాజా సురేంద్ర కుమార్ 'సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ బ్లాక్' గ్రూపులో సభ్యులందరినీ రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టాడు. ఆందోళనకు వచ్చే వారంతా పాత టైర్లు, వస్త్రాలు, రాడ్లు, పెట్రోల్ తీసుకుని రావాలని, వాటితో విధ్వంసం సృష్టిద్దామని సూచించాడు. రైల్వేస్టేషన్‌లోకి ప్రవేశించే ముందు బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు అద్దాలను, ప్లాట్‌ఫామ్‌పై ఉన్న రైళ్ల ఏసీ బోగీల అద్దాలను పగలగొట్టింది అతడేనని పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీల ద్వారా గుర్తించారు. ఇక

---

ప్రస్తావించిన సందర్భాలు ఉన్నాయి. అచ్చురూపంలో కూడా ఆ సమాచారం ఉంది. అప్పుడు ఎవ్వరికీ లేని అభ్యంతరం జ్ఞాన్‌వాపి వివాదం నేపథ్యంలో జరిగిన చర్చతో ఎందుకు వచ్చింది? అది బీజేపీ అధికార ప్రతినిధి చేసింది కాబట్టే ఈ వివాదమంటే అభ్యంతరం ఉండనక్కరలేదు. చానల్‌లో ఆ వ్యాఖ్యలు వెలువడిన కొంత సమయం వరకు వీటి మీద ఎలాంటి ఆందోళన జరగకపోవడం విశేషం. ఆల్ట్ న్యూస్ అనే నిజనిర్ధారణ వెబ్‌సైట్ సహ వ్యవస్థాపకుడు మహమ్మద్ జుబేర్ ఆ క్లిప్‌ను సామాజిక మాధ్యమాలలో ఉంచడంతోనే వివాదం మొదలైంది. వెంటనే ఆమెను చంపుతామని, లైంగిక అత్యాచారం చేస్తామని బెదిరింపులు మొదలైనాయి. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్‌లో కేసు



నుపూర్



జిందాల్

నమోదు చేశారు. ఇంకా పలు పట్టణాలలోను ఆమెపై దైవ దూషణ ఆరోపణతో కేసులు నమోదయ్యాయి. పోలీసులు పావుగంట పక్కకు జరిగితే ఈ దేశంలో హిందువుల పని పడతాం అని బహిరంగంగా హెచ్చరించిన అక్బరుద్దీన్ ఒవైసీ ఇతడి సోదరుడే.

నుపూర్ వ్యాఖ్యలకు నిరసనగా జూన్ 3న కాన్పూర్ బంద్‌కు ఒక ముస్లిం సంస్థ పిలుపునిచ్చింది. ఆ తరువాతి పరిణామాలే ముస్లిం మతోన్మాదుల అసలు ఉద్దేశాన్ని బయటపెట్టాయి. ఇక్కడే భారీ ఎత్తున విధ్వంసం, హింస జరిగాయి. 40 మంది గాయపడ్డారు. ఆ మరునాడే, అంటే జూన్ 4న ఇదొక అంతర్జాతీయ వివాదంగా మారిపోయింది. జూన్ 5 సాయంత్రమే నుపూర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటన వెలువడింది. తరువాత నుపూర్ కూడా తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నారు. అయితే తాను వ్యాఖ్యానించడానికి కారణం శివలింగం గురించి ఆగకుండా వస్తున్న అవమానకర వ్యాఖ్యల వల్లనేనని ఆమె పునరుద్ఘాటించారు.

నుపూర్ మీద కేసులు వెల్లువెత్తాయి. వీటిని ఆధారం చేసుకుని మతోన్మాదులు ఉత్తర ప్రదేశ్ సహా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్‌లలో రాళ్లు రువ్విన ఘటనలు చోటు చేసుకున్నాయి. రెండేళ్ల క్రితం ఇద్దరు సాధువులను అతి దారుణంగా నరికి చంపినా స్పందించని మహారాష్ట్ర పోలీసులు ప్రవక్త మీద వ్యతిరేక వ్యాఖ్యల కేసులో జూన్ 25న రాష్ట్రానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వవలసిందిగా తాఖీదులు ఇచ్చారు. నగరంలోని పైథోని పోలీసు స్టేషన్‌లో ఆమె మీద కేసు నమోదైంది. తరువాత మహారాష్ట్రలోనే బీడ్ పోలీసు స్టేషన్‌లో కూడా మరొక కేసు నమోదైంది. దాదాపు వారం పాటు ఈ గొడవ ఆధారంగా దేశంలో అల్లకల్లోలం సృష్టించడానికి ప్రయత్నాలు జరిగాయి. వీటన్నిటికీ పరాకాష్ఠ అనదగిన పరిణామం బెంగాల్‌లో జరిగింది. ప్రవక్త మీద నుపూర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బెంగాల్ శాసనసభ జూన్ 20న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఏడుగురు బీజేపీ శాసనసభ్యులను సస్పెండ్ చేసిన తరువాత సభ ఈ తీర్మానం ఆమోదించింది. రాష్ట్రంలో జరిగిన అల్లర్లకు (నుపూర్ వ్యాఖ్యల నేపథ్యంలో) పాల్పడిన వారి మీద తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ, అయితే ఇప్పటికీ ఆ మహిళ (నుపూర్)ను ఎందుకు



బిహార్‌లో

రైలుబోగీల్లోకి ప్రవేశించి నిప్పుపెట్టిన వారిలో ఆదిలాబాద్‌కు చెందిన పృథ్వీరాజ్, కామారెడ్డికి చెందిన సంతోష్ కీలకంగా వ్యవహరించినట్టు తేల్చారు. ఇందులో ఎవరినీ వదిలిపెట్టరు. ఇది తథ్యం. దేశ రక్షణ కోసం జీవిద్దామనుకుని, క్షణికావేశంలో పౌర సమాజం మీద యుద్ధం ప్రకటిస్తే పర్యవసానాలు తీవ్రంగానే ఉంటాయన్న జ్ఞానం యువతరానికి ఉండాలి. నిరసనల పేరుతో విధ్వం సానికి పాల్పడుతున్నవారిని ఆర్మీలో చేర్చుకునేది లేదని త్రివిధ దళాధిపతులు తేల్చి చెప్పిన సంగతిని గుర్తు చేసుకోవాలి. ఆర్మీలో క్రమశిక్షణా రాహిత్యానికి తావుండదు. 'భారత ఆర్మీ పునాదులు క్రమశిక్షణ నుంచే ఏర్పడ్డాయి. ఆస్తుల విధ్వంసానికి తావు లేదు. ప్రతి అభ్యర్థి నిరసనల్లో పాల్గొనలేదని ధ్రువపత్రం సమర్పించాలి. అది లేకుంటే ఎవరినీ చేర్చుకునేది లేదు. ఎవరిపై అయినా ఎఫ్ఐఆర్ దాఖలు అయితే వారికి ఆర్మీలో చేరే అవకాశం ఉండదు. విధ్వంసానికి పాల్పడలేదని వారు ఎన్రోల్మెంట్లో రాతపూర్వకంగా పేర్కొనాలి. ఆ తర్వాత పోలీసుల ద్వారా వెరిఫికేషన్ ఉంటుంది' అని అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారు. ఇదంతా స్వయంకృతం కాదా? వాస్తవాలు తెలుసుకోకుండా ఇంతటి దారుణానికి ఒడిగట్టడం ఎంతవరకు సబబు? కొన్ని రాజకీయ పార్టీలు, శక్తులు అగ్నిపథ్ విషయంలో అపోహలు సృష్టించాయి. అపోహలను దూరం చేయడానికి కేంద్రం తన వంతు ప్రయత్నం చేసింది. చివరికి ఈ పథకాన్ని కొనసాగించి తీరుతామని స్పష్టం చేసింది. ఇంతకీ అగ్నిపథ్ వాస్తవాలు ఏమిటి?

**ఏమిటీ అగ్నిపథ్**

త్రివిధ దళాల నియామక ప్రక్రియలో కొత్త మార్పులకు నాంది పలుకుతూ కేంద్ర ప్రభుత్వం 'అగ్నిపథ్' విధానాన్ని తీసుకొచ్చింది. నియామక ప్రక్రియలో యువత, సాంకేతికతకు ప్రాధాన్యమిస్తూ మార్పులను తీసుకురావడం దీని ఉద్దేశం. భారత సైన్యం, రక్షణ రంగ నిపుణులు ఈ సంస్కరణలను స్వాగతించారు. సైనిక దళాల నియామకాల్లో విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుడుతూ చేపట్టిన షార్ట్ సర్వీసెస్ పథకం 'అగ్నిపథ్'. మన సేనలను ప్రపంచంలోనే ఉత్తమ దళాలుగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుంది. ఉద్యోగావ కాశాలు పెరుగుతాయి. దీనికి ఎంపికయ్యే అభ్యర్థులను 'అగ్నివీర్' అని పిలుస్తారు. కొత్త విధానం ద్వారా నియామకాల కోసం టూర్ ఆఫ్ డ్యూటీ పేరుతో ప్రత్యేక ర్యాలీలు చేపడతారు. వచ్చే మూడు నెలల్లో తొలి ర్యాలీ నిర్వహించనున్నారు. మన యువత జీవిత ఆరంభంలో నాలుగేళ్లపాటు దేశ రక్షణ కోసం పని చేసి మంచి ప్యాకేజీతో సైన్యం నుంచి బయటకు వచ్చి, భావి జీవితాన్ని ఇతర ప్రభుత్వ ఉద్యోగం లేదా ఇంకేదైనా నచ్చిన వృత్తి, వ్యాపారం కొనసాగించేందుకు అవకాశం కల్పిస్తోంది.

**నేపథ్యం**

రక్షణ రంగానికి కేటాయించే వార్షిక బడ్జెట్‌లో అత్యధికం వేతనాలు, పింఛన్లకే పోతోంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రక్షణ రంగ బడ్జెట్ రూ.5 లక్షల 25వేల 166కోట్లు. అందులో పెన్షన్ల వాటా రూ.లక్షా 19వేల 696 కోట్లు. రెవెన్యూ వ్యయం రూ.2 లక్షల 33వేల కోట్లు. అయితే అగ్నిపథ్ ద్వారా చేపట్టిన సంస్కరణల కారణంగా రక్షణశాఖకు కొంతమేర ఆర్థికభారం తగ్గనుంది. మిగులు నిధులతో త్రివిధ దళాల ఆధునీకరణకు వెసులుబాటు లభించనుంది.

'అగ్నివీర్'లుగా చేరేందుకు 17.5 ఏళ్ల నుంచి 21 ఏళ్ల మధ్య యువత దరఖాస్తు చేసుకోవచ్చు. వైద్యపరీక్షల్లో ఉత్తీర్ణత, ఇతర అర్హతలు ఉన్నవారికే

---

అరెస్టు చేయలేదని సభ సాక్షిగా ఆ మహిళా ముఖ్యమంత్రి మమత గుండెలు బాదుకున్నారు.

ప్రవక్త వ్యక్తిగత జీవితం మీద వ్యాఖ్యలు ఈనాటివి కావు. ఇవన్నీ ఇప్పటికీ రకరకాల మాధ్యమాలలో స్థిరంగానే ఉన్నాయి. అందులో ఆయేషా, ప్రవక్తల బంధం ఒకటి. నిజానికి జీసస్ మీద కూడా రాతలు ఉన్నాయి. జీసస్‌ను బ్రహ్మచర్యం పాటించిన వానిగా, మహ్మద్ ప్రవక్తను బహుభార్యత్వం కలిగిన వానిగా చూపుతారు. ఇవి వాస్తవదూరం కాదు. ప్రాచ్య భాషల నిపుణుడు, సామాజిక శాస్త్రవేత్త డబ్ల్యు మాంట్‌గోమరీ వాట్ ప్రవక్త మీద చేసిన వ్యాఖ్య ప్రముఖమైనది. ప్రపంచంలో పుట్టిన గొప్ప వ్యక్తులలో మహమ్మద్ ఒకరంటూనే, ఆయన మీద వచ్చినన్ని ప్రతికూల వ్యాఖ్యలు ఇంకెవరి మీద రాలేదని చెబుతాడు. నిజానికి ఆయేషా ఉదంతం మీద, పెళ్లి, కాపురాల మీద ముస్లింలలోనే ఏకాభిప్రాయం లేదు. ప్రవక్త అలా చేయరని, ఏడో శతాబ్దం నాటి అరేబియాలో యౌవనం వచ్చిన తరువాతే వివాహాలు జరిగాయని కొందరు చెబుతారు. ఆయేషాకు ఆరేళ్ల వయసులో ప్రవక్తతో వివాహం నిశ్చయమైందనీ, తొమ్మిదో ఏట వివాహం జరిగిందని నుపూర్ చెప్పడమే ఇప్పుడు వివాదానికి దారి తీసింది. కాబట్టే ఇదంతా దురుద్దేశంతో సృష్టించిన రగడ అని ఎక్కువ మంది విశ్వసించవలసి వస్తున్నది. ఆయేషా గాథను వామపక్ష భావాలకు చెందిన వారి కొన్ని మాధ్యమాలు కూడా పలుమార్లు ఇచ్చాయి. నేటి వివాదం నేపథ్యంలోను గుర్తు చేశాయి. అయినప్పటికి ఇలాంటి వ్యాఖ్యల విషయంలో ఎవరైనా కొంచెం సంయమనం చూపించడం అవసరమే.

నుపూర్ వ్యాఖ్యల మీద దాదాపు 16 ముస్లిం దేశాలు నిరసన వ్యక్తం చేశాయి. తరువాత కొన్ని వెనక్కి తగ్గాయి అది వేరే విషయం. కానీ నుపూర్ వ్యాఖ్యల మీద రగడ నేపథ్యంలో కొన్ని ప్రశ్నలు వస్తున్నాయి. ఆ దేశాలు మత సామరస్యం మీద గౌరవంతోనే అలా మాట్లాడాయా? లేక ప్రవక్తకు అపచారం అన్న భావనతో మాట్లాడాయా? అదీకాక, 1990 నాటి కశ్మీరీ పండిట్లను ముస్లిం మతోన్మాదులు ఊచకోత కోసినప్పుడు ఈ దేశాలు ఎందుకు నోరు విప్పలేదన్న ప్రశ్న కూడా తీవ్రంగానే వినిపించింది. చార్లీ హెబ్డో కార్టూన్ ఉదంతంతో ఫ్రాన్స్‌ను అల్లకల్లోలం చేసిన విధంగానే, నుపూర్ వ్యాఖ్యలతో భారత్‌ను కూడా కల్లోల పరచాలన్న కుతంత్రం ఉందని కూడా అంతర్జాతీయంగా కొన్ని చానళ్లు వ్యాఖ్యానించాయి. అలాగే హిందూ ఫోబియా చూపించి, అంతర్జాతీయంగా భారత్ పరువు ప్రతిష్టలను దిగజార్చాలన్న కుతంత్రంలో తాజా అల్లర్లు కూడా భాగమేనని కొన్ని మీడియా సంస్థలు అభిప్రాయపడుతున్నాయి.


కొన్ని పాత వ్యాఖ్యలను తీసుకుని సరికొత్త కల్లోలం సృష్టించిన సంగతి అర్థమవుతూనే ఉంది. ఇందులో సెక్యులరిస్టులుగా చెప్పుకునే ఉదారవాదుల మౌనం ప్రమాదకరమైన పాత్రను పోషించింది. హిందువుల శోభాయాత్రల మీద రాళ్ల దాడి మొదలు, జ్ఞాన్‌వాపిలో శివలింగం వివాదం వరకు ఏ విషయం లోను ఉదారవాదులు మౌనం వీడలేదు. అమెరికా ఏ అంశాన్ని లేవనెత్తినా విరుచుకుపడే ఉదారవాదులు నుపూర్ విషయంలో ఆ దేశం కలగచేసుకోవడం గురించి కూడా మాట్లాడ లేదు. నుపూర్‌కు వచ్చిన బెదిరింపు సందేశాలు నీచంగా ఉన్నాయి. వాటి గురించి మాట్లాడలేదు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఇంకెన్ని విపరిణామాలు చూడవలసి వస్తుందో! ★


బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశానికి...
నగరానికి విచ్చేయుచున్న జాతీయ నాయకులకు
స్వాగతం.. సుస్వాగతం...
రవీందర్ విశ్వనాథ్
బిజెపి, లీగల్ సెల్ రాష్ట్ర సంయోజకులు
గోకుల్ రామారావు
బార్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ,
బిజెపి, లీగల్ సెల్ రాష్ట్ర సహ సంయోజకులు
కె. ఆంథోని రెడ్డి
ఎలక్షన్స్ సెల్ ఇంఛార్జ్
ఎం. కృష్ణారావు
బిజెపి లీగల్ సెల్
సీనియర్ నాయకులు
బిజెపి లీగల్ సెల్ - తెలంగాణ


బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశానికి...
జూలై 2,3 తేదీలలో భాగ్య నగరానికి విచ్చేయుచున్న
జాతీయ నాయకులకు స్వాగతం.. సుస్వాగతం...
జులై 3న సా.. 5 గం॥లకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగనున్న
భారత ప్రధాని నరేంద్రమోదీ గారి భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం.
సురేందర్ గౌర్
బిజెపి ట్రేడ్ సెల్ కన్వీనర్
బిజెపి మహంకాళి సికింద్రాబాద్ జిల్లా, 9959975166

ప్రవేశం లభిస్తుంది. ఆసక్తిగల అభ్యర్థులు కేంద్ర డేటాబేస్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి. ఎంపికలు ఆటోమేటెడ్ పద్ధతిలో జరుగుతాయి. ఎంపికైన వారందరికీ రెగ్యులర్ కేడర్‌లో ప్రవేశానికి అర్హత లభిస్తుంది. అగ్నివీర్‌ల సేవాకాలం నాలుగేళ్లు. ఆరు నెలల శిక్షణ,మూడున్నరేళ్ల సర్వీసు. నాలుగేళ్ల సర్వీసు అనంతరం 'అగ్నివీర్ స్కిల్ సర్టిఫికెట్'తో పాటు తదుపరి ఉపాధి అవకాశాలు పొందేలా నిబంధనల్లో మార్పులు చేయనున్నారు. సీఏపీఎఫ్ (CAPF), రాష్ట్ర పోలీసుల నియామకాల్లో ప్రాధాన్యం ఇస్తారు. అలానే ఇతర రంగాలలో కూడా వారికి అనేక అవకాశాలను కేంద్రం కల్పిస్తుంది. స్వయం ఉపాధి కోసం కేంద్రం ఆర్థిక ప్యాకేజీ, బ్యాంకు రుణ పథకం అందజేస్తుంది. పైచదువులు చదవాలనుకునే వారికి 12 తరగతికి సమానమైన సర్టిఫికేట్ ప్రదానం చేస్తుంది. మొత్తం మీద అగ్నివీర్‌ల భవిష్యత్తు చాలా సురక్షితమే. వీరి భవిష్యత్తు అగమ్యగోచరమన్న వాదన అవాస్తవం.

అగ్నిపథ్ ద్వారా దేశానికి సేవలందించే యువతీ యువకులకు సాయుధ దళాలలో పనిచేసే అవకాశాలు మెరుగుపడతాయి. సాయుధ దళాలలో ప్రస్తుతం జరుగుతున్న రిక్రూట్‌మెంట్ల కంటే అగ్ని వీరుల రిక్రూట్‌మెంట్లు కొన్నేళ్లలో మూడు రెట్లు పెరుగుతాయి. కొత్త విధానంతో రెజిమెంటల్ వ్యవస్థలో ఎలాంటి మార్పు ఉండదు. ఈ పథకం వల్ల అగ్నివీరులుగా అత్యుత్తమమైన యువత ఎంపికవుతుంది. దీనితో సాయుధ బలగాల మధ్య సమన్వయాన్ని మరింత పెంచినట్లు అవుతుంది. సైన్యంలో అగ్నిపథ్ తరహా స్వల్పకాలిక నియామక విధానం ప్రపంచంలో పలు దేశాలలో ఉంది. శక్తిమంతమైన సైన్యాన్ని పెంచాలంటే ఈ విధానమే ఉత్తమం. మొదటి సంవత్సరంలో రిక్రూట్ అయ్యే అగ్నివీరుల సంఖ్య సాయుధ దళాలలో 3% మాత్రమే.




## 'అగ్నిపథ్' విశేషాలు ఇవీ

- *త్రివిధ దళాలు, సాయుధ బలగాల నియామకంలో యువత, సాంకేతికతకు అధిక ప్రాధాన్యం.*
- *కొత్త విధానం వల్ల భారత సైనిక దళాల్లో ఎక్కువ భాగం యువత ఉండే అవకాశం*
- *అగ్నిపథ్ నియామకాలను షార్ట్‌టర్మ్, ఒప్పంద ప్రాతిపదికన చేపడతారు. 'అగ్నివీర్'ల సర్వీసు నాలుగేళ్లు.*
- *90 రోజుల్లో తొలి బ్యాచ్ నియామకం. అందులో దాదాపు 45వేల మందికి అవకాశం.*
- *చేరిన యువతకు సైనికులతో సమాన ర్యాంకులు, వేతనాలు.*
- *సర్వీసులో రూ.30వేల నుంచి రూ.40వేల వరకు వేతనం, ఇతర సదుపాయాలు.*
- *ప్రతిభ, ఖాళీల ఆధారంగా 25 శాతం మందిని శాశ్వత సర్వీసుకు పరిగణనలోకి తీసుకుంటారు.*
- *మిగతా వారికి రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేటు రంగ నియామకాల్లో ప్రాధాన్యం.*
- *సర్వీసులో మెరుగైన ప్రతిభ చూపినవారికి సేవాపతకాలు లభిస్తాయి.*

పనిచేసిన కాలానికి వేతనం నుంచి 30 శాతాన్ని సేవా నిధి ప్యాకేజీ కింద తీసుకుంటారు. దీనికి సమానంగా కేంద్రం తన వంతు జమచేస్తుంది. నాలుగేళ్ల తరువాత ఏక మొత్తంగా రూ. 11.71 లక్షల నిధి(పన్ను మినహాయింపుతో) అందిస్తుంది. బ్యాంకు నుంచి రూ.16.5 లక్షల రుణ సదుపాయం కల్పిస్తుంది. దీంతో పాటు సర్వీసులో రూ.48లక్షల వరకు బీమా రక్షణ ఉంటుంది. కొవిడ్ వల్ల రెండేళ్లుగా సైన్యంలో నియామకాలు చేపట్టలేదు. ఈ నేపథ్యంలో ప్రధాన నరేంద్ర మోదీ అగ్నివీరుల నియామకానికి ఈ ఏడాదికి మాత్రం వయోపరిమితిని 21 నుంచి 23 ఏళ్లకు పెంచారు.

నాలుగేళ్ల తర్వాత సైన్యంలోకి యువతను తీసుకునే ముందు అగ్నివీరుల పనితీరును పరీక్షిస్తారు. అందువల్ల ఆర్మీ పర్యవేక్షక ర్యాంక్‌ల కోసం అనుభవం, అర్హత ఉన్న సిబ్బందిని పొందడం సాధ్యమవుతుంది. అగ్నివీరులు సర్వీసు పూర్తయ్యాక సమాజంలోకి వస్తే ప్రమాదకారులవుతారని, ఉగ్రవాదులతో చేతులు కలుపుతారనే ప్రచారం జరుగుతోంది. ఈ వాదనలు పెద్ద అపోహ. ఈ వ్యాఖ్యలు భారత సైన్యాన్ని అవమానించేవే. నాలుగేళ్లు యూనిఫాంలో ఉండి, భారత మాతకు సేవలందించిన యువకులు జీవితాంతం దేశం కోసమే పనిచేస్తారు. దేశానికి ద్రోహం చేయలేరు. ఏటా వేలాది సైనికులు పదవీ విరమణ పొందుతున్నారు. వారిలో ఏ ఒక్కరూ దేశ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న దాఖలాలు లేవు.

**రక్షణ రంగ నిపుణులను సంప్రదించలేదా?**

సాయుధ దళాల మాజీ అధికారులను, రక్షణ రంగ నిపుణులను సంప్రదించకుండా అగ్నిపథ్ పథకాన్ని ప్రకటించారనే ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదు. ఈ అంశం మీద కేంద్రం రెండేళ్లు సంప్రదింపులు జరిపింది. మిలిటరీ అధికారులతో కూడిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిలిటరీ ఆఫీసర్స్ ఈ ప్రతిపాదనను రూపొందించారు. మాజీ అధికారులందరూ ఈ పథకం ప్రయోజనాలను గుర్తించి స్వాగతించారు. రగడ నేపథ్యంలో నరేంద్ర మోదీ కూడా సంస్కరణలు దీర్ఘకాలంలో దేశానికి మేలు చేస్తాయని అన్నారు. దేశవ్యాప్తంగా నిరసలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో నౌకా, వైమానిక దళాల అధిపతులతో పాటు సైనిక విభాగం అధిపతి కూడా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఈ పథకం అమలుపై గానీ, అగ్నివీరుల శిక్షణ విషయంలో గానీ రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. భారత సైన్యాన్ని యువత, అనుభవజ్ఞుల కలయికతో రూపొందించేందుకే అగ్నిపథ్‌ను తీసుకొచ్చినట్లు త్రివిధ దళాల ఉన్నతాధికారులు కూడా స్పష్టం చేశారు. సైన్యం సగటు వయసు పెరుగుతుండటం ఆందోళనకరమని చెబుతున్నారు. ఇందుకోసం ఇతర దేశాల సైనిక వ్యవస్థల గురించి కూడా సమగ్ర అధ్యయనం చేశారు. అగ్నిపథ్ విషయంలో వచ్చిన అనుమానాలను నివృత్తి చేసేందుకు రక్షణ శాఖ సైనిక వ్యవహారాల విభాగం కార్యదర్శి లెఫ్టినెంట్ జనరల్ అనిల్ పురీ, ఎయిర్ మార్షల్ ఎస్కే ఝా, నేవీ వైస్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి మీడియా ముందుకు వచ్చారు. కార్గిల్ రివ్యూ కమిటీ సైతం దీనిని ప్రస్తావించిందని గుర్తు చేశారు.

సైన్యంలో సంస్కరణలు తేవాలన్న నిర్ణయం అమలు కాక ఇప్పటికే ఆలస్యమయింది. పథకం పనితీరును అంచనా వేయడం సహా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు మొదట 46 వేల మందిని తీసుకుంటారు. వచ్చే నాలుగైదు ఏళ్లలో రిక్రూట్మెంట్ సంఖ్య 50వేల నుంచి 60వేల వరకు ఉంటుంది. దీన్ని క్రమంగా 90 వేల నుంచి లక్ష వరకు పెంచుతారు. సమీప భవిష్యత్‌లోనే ఇది 1.25 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం 46 వేల మందిని తీసుకుంటున్నారు. భవిష్యత్ నియామకాలు ఇదే స్థాయిలో మాత్రం ఉండవు. దేశసేవలో అమరుడైతే అగ్నివీరుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం అందుతుంది. కేవలం అగ్నిపథ్

వల్లే ఆర్మీ నుంచి సిబ్బంది బయటకు వెళ్తారన్న వాదన సరికాదు. త్రివిధ దళాల నుంచి ఏటా సగటున 17,600 మంది స్వచ్ఛందంగా పదవీ విరమణ చేస్తున్నారు. వీరంతా రిటైర్మెంట్ తర్వాత ఏం చేస్తారని ఎవరూ అడగడం లేదు. ఎవరి దారులు వారికి తెరిచి ఉంటాయి.

**కంపెనీల బాసట**

అగ్నిపథ్ పథకంపై విపక్షాలు రాజకీయం చేసినా దేశ వ్యాప్తంగా ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు బాసటగా నిలిచాయి. ఆనంద్ మహీంద్రా అగ్ని వీరులకు మంచి ఆఫర్ ప్రకటించారు. ఈ పథకం కింద సైన్యంలో పనిచేసి రిటైర్ అయిన వారికి తమ సంస్థలో పనిచేసే అవకాశం కల్పిస్తామని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. గతేడాది ఈ పథకం గురించి తెలిసినప్పుడు నేను ఒక్కటే చెప్పాను. ఇప్పుడూ అదే చెబుతున్నా. ఈ పథకంతో అగ్నివీరులు పొందే క్రమ శిక్షణ, నైపుణ్యాలు వారికి మంచి ఉపాధి లభించేలా చేస్తాయి. అలాంటి శిక్షణ పొందిన, సమర్థులైన యువకులను రిక్రూట్ చేసుకునే అవకాశాన్ని మహీంద్రా గ్రూప్ స్వాగతిస్తోంది' అని మహీంద్రా వెల్లడించారు. ఆందోళనలు విచారకరమని అన్నారు.

మహీంద్రా బాటలోనే మరికొందరు పారిశ్రామిక వేత్తలు తమ సంస్థల్లో ఉద్యోగం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఆర్‌పీజీ గ్రూపు కూడా అగ్నివీరులకు స్వాగతం పలికింది. మహీంద్రా ట్వీట్‌కు హర్ష గోయెంకా రీట్వీట్ చేస్తూ అగ్నివీరులకు తమ సంస్థలో ఉద్యోగం కల్పిస్తామని వెల్లడించారు. 'ఇతర కార్పొరేట్ సంస్థలు సైతం ఈ ప్రతిజ్ఞను చేస్తాయని, యువత భవిష్యత్తుపై భరోసా ఇచ్చేందుకు ముందుకొస్తాయని ఆశిస్తున్నా' అంటూ గోయెంకా ట్వీట్ చేశారు. 'ఇండస్ట్రియల్ జాబ్ మార్కెట్ రిక్రూట్‌మెంట్‌లో అగ్నివీర్‌లకు ప్రత్యేక ప్రయోజనం ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నా' అని కిరణ్ మజుందార్ పేర్కొన్నారు. అపోలో హాస్పి టల్ గ్రూప్ సైతం ముందుకొచ్చింది. 'అగ్నివీరులు పొందే క్రమశిక్షణ, నైపుణ్యాలు మార్కెట్, పరిశ్రమకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని గట్టిగా నమ్ము తున్నా. అలాంటి సామర్థ్యం ఉన్న యువతకు ఉద్యోగం కల్పించేందుకు మా సంస్థ సిద్ధంగా ఉంటుంది' అని వెల్లడించారు అపోలో గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి. 'అగ్నిపథ్' పథకం సమాజంపై గణనీయమైన సానుకూల ప్రభావాన్ని చూపుతుందని, దేశ నిర్మాణానికి గొప్పగా దోహదపడుతుందని టీవీఎస్ మోటార్ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆర్థిక వృద్ధిని మెరుగుపరచడంలో, సమా జాన్ని బలోపేతం చేయడంలో అగ్నివీరులు కీలక పాత్ర పోషిస్తారని వేణు ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

**అంతర్జాతీయంగా భారత్‌ను, నరేంద్ర మోదీ నాయకత్వంలోని నేషనల్ డెమాక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్జేసేందుకు కొన్ని శక్తులు చురుగ్గా పనిచేస్తున్నాయి. ఏ చిన్న అవకాశం వచ్చినా భారత ప్రభుత్వాన్ని, మోదీ ప్రతిష్ఠను మసకబర్చేందుకు అవి అదే పనిగా ప్రయత్నిస్తున్నాయి. సమస్యను గోరంతలు కొండంతలుగా చేయడం, భూతద్దంలో చూడటం వాటికి అలవాటుగా మారింది. మోదీ అధికారం చేపట్టిన 2014 నుంచి గత ఎనిమిదేళ్లలో అంతర్జాతీయంగా భారత్ సాధించిన విజయాలను చూసి ఓర్వలేని శక్తులు తమ ప్రయత్నాలకు పదును పెడుతున్నాయి. దేశంలోని కొన్ని విపక్షాలు వాటికి ఊతమిచ్చే విధంగా మాట్లాడటం సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. అంతర్గతంగా, విధానాల పరంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ అంతర్జాతీయంగా ఒకే మాట వినిపించాల్సిన, నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన కొన్ని విపక్షాలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన, ఆవేదన కలిగిస్తోంది. పార్టీని, ప్రభుత్వాన్ని వేర్వేరుగా చూసే పరిణతి లోపించడం విచారకరం. భారతీయ జనతా పార్టీ మాజీ నాయకులు నుపూర్‌శర్మ, నవీన్‌కుమార్ జిందాల్ చేసిన వ్యాఖ్యల నుంచి చలిమంటలు కాచుకునే పరిస్థితికి విపక్షాలు దిగజారడం బాధాకరం.**

ఒక్కసారి వారి వ్యాఖ్యలను, మాటలను విశ్లేషించి చూస్తే వాస్తవం ఏమిటో బోధపడుతుంది. మహమ్మద్ ప్రవక్తపై ఒక టీవీ చర్చా కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి నుపూర్‌శర్మ, ఢిల్లీ మీడియా విభాగ బాధ్యుడు నవీన్‌కుమార్ జిందాల్ చేసిన వ్యాఖ్యలు వివాదం రేపాయి. వీటిపై ప్రభుత్వం, పార్టీ వెనువెంటనే స్పందించాయి. నుపూర్ శర్మపై పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. నవీన్ కుమార్ జిందాల్‌ను కూడా పార్టీ నుంచి బహిష్క రించింది. దేశహితాన్ని కోరే, బాధ్యతాయుతమైన పార్టీగా తమకు అన్ని మతాలపై సంపూర్ణ గౌరవం ఉందని, ఎవరినీ, ఏ మతాన్ని తక్కువ చేసి తమ పార్టీ చూడదని కమలం పార్టీ స్పష్టం చేసింది. పార్టీ నియమావళికి విరుద్ధంగా, మతసామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన ఇద్దరు నేతలపై తక్షణమే చర్యలు తీసుకున్నట్లు బీజేపీ క్రమశిక్షణ సంఘం పేర్కొంది. వ్యక్తిగతంగా జిందాల్ కూడా వివరణ ఇచ్చారు. జ్ఞానవాపి మసీదు సహా వివిధ అంశాల్లో హిందూమతాన్ని కించపరుస్తున్న వారి మాటేమిటని మాత్రమే తాను ప్రశ్నించానని, అంతకు మించి ఎవరినీ తక్కువ చేసి చూపే ఉద్దేశం లేదని జిందాల్ పేర్కొన్నారు. హిందూమత విశ్వాసాల గురించి అవహేళనగా మాట్లాడటాన్ని తాను సహించ లేక స్పందించానని, తన వ్యాఖ్యలు ఎవరినైనా బాధించి ఉన్నట్లయితే వాటిని బేషరతుగా వెనక్కి తీసుకుంటున్నానని జిందాల్ స్పష్టంగా పేర్కొన్నారు. విషయం ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు దాని గురించి రాద్ధాంతం చేయడాన్ని ఏమను కోవాలి?

వీరి ప్రకటన పట్ల ముస్లిం దేశాల స్పందనను కాసేపు పక్కనబెడితే దేశంలోని విపక్షాలు స్పందించిన తీరు విస్తుగొల్పింది. లౌకిక పార్టీలుగా జబ్బలు చరుచుకునే కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర ఊరూపేరూ లేని కొన్ని పార్టీలు ఒక్కసారిగా విపరీతంగా మాట్లాడటం మొదలుపెట్టాయి. మత ప్రాతిపదికన ప్రజల్లో చీలిక తీసుకువచ్చి దేశాన్ని చీకట్లోకి నెట్టేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్ని స్తోందని షరామామూలుగా పదునైన పడికట్టు పదాలతో హస్తం పార్టీ ధ్వజమెత్తింది. ఆ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా ఈ మేరకు



కువైట్ సూపర్ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తుల మీద నిషేధం

గోపరాజు విశ్వేశ్వరప్రసాద్

# ఇంత రగడ ఎందుకు?

పత్రికా సమావేశాల్లో, ప్రకటనల్లో అదేపనిగా ఊదర గొట్టారు. ఇక వామపక్షాల గురించి, హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే మజ్లిస్, కేరళకు చెందిన ఐయూఎంఎల్ (ఇండియన్ యూనియన్ ఆఫ్ ముస్లిం లీగ్) వంటి మతవాద పార్టీల గురించి చెప్పనక్కర లేదు. ఇక్కడే విపక్షాల గురించి కొన్ని విషయాలు చెప్పుకోవాలి. పార్టీ నేతల వ్యాఖ్యలకు ప్రభుత్వానికి ముడిపెట్టడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. పార్టీ, ప్రభుత్వం వేర్వేరన్న విషయాన్ని అవి ఉద్దేశపూర్వకంగానే విస్మరించి మాట్లాడాయి. మరోపక్క నుపూర్ శర్మ వ్యాఖ్యలపై చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోంది. ఆమెపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జిందాల్ పైనా కేసు నమోదు చేశారు. శర్మ వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు పోలీసులు ఆమెకు నోటీసులు ఇచ్చారు.

నుపూర్‌శర్మ, జిందాల్ వ్యాఖ్యలపై అంతర్జాతీయ ముస్లిం సమాజం స్పందించింది. ఆయా దేశాలు భారత రాయబారులను పిలిచి తమ నిరసన వ్యక్తంచేశాయి. అదే సమయంలో భారత ప్రభుత్వం తీసుకున్న దిద్దుబాటు చర్యలపై అవి సంతృప్తిని కూడా వ్యక్తం చేశాయి. పార్టీ నేతలు చేసిన వ్యాఖ్యలతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్న భారత రాయబారుల వాదనలోని సహేతుకతను అవి అర్థం చేసుకున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉండటం భారతీయ నాగరిక వారసత్వమని, తమ దేశంలో అన్ని మతాలకు సమాన గౌరవం లభిస్తుందని మన రాయబారులు వారికి సోదాహరణంగా వివరించారు. పాకిస్తాన్ విషయాన్ని పక్కనపెడితే ఇస్లామిక్ దేశాలతో భారత్‌కు మొదటి నుంచీ బలమైన సంబంధాలు ఉన్నాయని, వాటిని దెబ్బతీసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, వాటి వలలో పడవద్దని సూచించారు. సంబంధాల బలోపేతానికి మరింత కలసికట్టుగా పనిచేయాలన్న భారత రాయబారుల సూచనతో ఆయా దేశాలు ఏకీభవించడం గమనార్హం. పాకిస్తాన్, టర్కీ వంటి కొన్ని మత ఛాందసవాద దేశాలు మినహా మిగిలిన ముస్లిం దేశాలు భారత్ వైఖరిని అర్థం చేసుకున్నాయి. విషయాన్ని మరింత సాగదీయకుండా విజ్ఞతను ప్రదర్శించాయి.

57 దేశాలకు ప్రాతినిధ్యం వహించే ఇస్లామిక్ దేశాల కూటమి ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కంట్రీస్ (ఓఐసీ) నిరసన వ్యక్తంచేసింది. పాకిస్తాన్ ప్రధాని షెహబజ్ షరీఫ్ ఎప్పటిలాగానే తన వక్రబుద్ధిని చాటుకున్నారు. దీనికి భారత్ కూడా దీటుగానే బదులిచ్చింది. తమ దేశంలోని మైనార్టీల హక్కులను కాలరాస్తున్న పాక్ మరో దేశంలోని మైనార్టీల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించిన తీరులా ఉందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ పేర్కొన్నారు. పొరుగున ఉన్న బంగ్లాదేశ్ అది భారత అంతర్గత వ్యవహారమని, తాము జోక్యం చేసుకోలేమని విస్పష్టంగా వ్యాఖ్యానించింది. లౌకిక దేశంగా భారత్ నిబద్ధత, చిత్తశుద్ధి తిరుగులేనిదని, అక్కడి ప్రభుత్వం అన్ని మతాలనూ ఆదరిస్తోందని, ఈ విషయం ఆచరణలో అనేకసార్లు రుజువైందని పేర్కొంది. పార్టీ నేతల వ్యాఖ్యలకు, ప్రభుత్వానికి మధ్య గల సన్నటి విభజన రేఖను అర్థం చేసుకోవాలని, రెండింటిని ముడిపెట్టి చూడరాదని స్పష్టం చేసింది. ఈ మేరకు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, విదేశాంగ మంత్రి హసన్ మహమ్మద్ స్పష్టంగా వ్యాఖ్యానించారు. అయినప్పటికి కొన్ని ఛాందసవాద శక్తులు రాజధాని నగరం ఢాకాలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. డచ్ చట్టసభ సభ్యుడు గీర్ట్ వైల్డర్ నుపూర్ శర్మ, జిందాల్‌ను సమర్థించారు. ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ ఉందన్న విషయాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. వారి వ్యాఖ్యలతో విభేదించవచ్చు, నిరసనలు వ్యక్తం చేయవచ్చు, కానీ వారిని చంపుతామని బెదిరించడం వంటి ప్రకటనలు చేయడం అనాగరికమని పేర్కొన్నారు. సినీ నటి కంగనా రనౌత్ కూడా శర్మకు మద్దతుగా నిలిచారు. తన అభిప్రాయాలను వెల్లడించే హక్కు ఆమెకుందన్నారు. ఆమె వ్యాఖ్యలతో విభేదించే వారు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని, అంతే తప్ప హతమారుస్తామంటూ ప్రకటన చేయడం సమంజసం కాదన్నారు. ఇది అఫ్ఘానిస్తాన్ కాదు. ఇక్కడ ప్రజాస్వామ్య పద్ధతుల్లో పనిచేసే ప్రభుత్వం ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నవీన్‌జిందాల్‌కు కూడా చంపుతామంటూ బెదిరింపులు రావడం గమనార్హం. ఈ నేపథ్యంలో భారత్‌లోనూ దైవదూషణ చట్టం తీసుకురావాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. మరోపక్క నుపూర్‌శర్మ, జిందాల్‌లకు మద్దతుగా నేపాల్‌లోని కొన్ని హిందూ సంస్థలు శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహించాయి.

మైనార్టీల హక్కులను పరిరక్షించడంలో, వారి విశ్వాసాలను గౌరవించడంలో ప్రపంచంలోని అన్ని దేశాల కన్నా భారత్ ముందున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉంది. భారత్ లౌకికవాద దేశం. ముస్లిం దేశాలు తమవి మతపరమైన దేశాలే అని బహిరంగంగా ప్రకటించుకుంటాయి. అనేక పాశ్చాత్య దేశాలు బహిరంగంగా ప్రకటించనప్పటికీ వాటి అధికార మతమేదో అందరికీ తెలిసిందే. ఒక్క భారత్ మాత్రమే తమది లౌకికవాద దేశమని ప్రకటించడంతో పాటు మనసా వాచా కర్మణా దానికి అనుగుణంగా వ్యవహరిస్తోంది. ఎవరెన్ని చెప్పినా ఇందులో రెండో అభిప్రాయానికి తావు లేదు. ఒకటి రెండు చిన్నపాటి సంఘటనలను ఉదాహరణలుగా చూపి యావత్ దేశం పరిస్థితి ఇలానే ఉందని భావించడం పూర్తిగా పొరపాటు. భారత్‌లో మైనార్టీల హక్కులకు, వారి విశ్వాసాలకు రాజ్యాంగం పూచీ వహిస్తోంది. వారి హక్కులకు భంగం కలిగితే స్వతంత్ర ప్రతిపత్తి గల న్యాయవ్యవస్థ చూస్తూ ఊరుకోదన్న సంగతి తెలియనిది కాదు. ఇతర దేశాల్లో మైనార్టీల దుస్థితి గురించి చెప్పుకోవాలంటే చేంతాడంత కథ ఉంటుంది. పొరుగున ఉన్న పాకిస్తాన్‌లో హిందువుల బాధల గురించి చెప్పనక్కర్లేదు. ఇక అఫ్ఘాన్ గురించి సరేసరి. మయన్మార్‌లో రోహింగ్యా ముస్లింలు, చైనాలోని టిబెట్‌లో ఉయ్ ఘర్ ముస్లింలు, శ్రీలంకలోని తమిళుల కడగండ్లు, దుస్థితి గురించి ఎంతైనా చెప్పవచ్చు. తెల్లవారి లేచింది మొదలు మానవహక్కుల గురించి ప్రపంచ దేశాలకు పాఠాలు చెప్పే పెద్దన్న అమెరికాలో నల్ల జాతీయులు ఎదుర్కొంటున్న వివక్ష, దాడుల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆక్రమిత కశ్మీరులో ప్రజల హక్కులను పాక్ కాలరాస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. బలూచిస్తాన్ ప్రావిన్స్ పట్ల, అక్కడి ప్రజల పట్ల ఇస్లామాబాద్ ప్రదర్శిస్తున్న అణచివేత వైఖరి అంతర్జాతీయ సమాజానికి తెలియనిది కాదు. శ్రీలంకలో తమిళుల వివక్షపై భారత్ ఏనాడూ బహిరంగంగా వ్యాఖ్యానించలేదు. అంతేకాక అక్కడ ఉగ్రవాదాన్ని అణచి వేసేందుకు సైన్యాన్ని పంపిన విషయాన్ని మరచిపోలేం. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న ఆ ద్వీప దేశానికి తన వంతుగా మానవీయ కోణంలో సాయం అందించడం తాజా పరిణామం. ఈ నేపథ్యంలో భారత్‌లో మైనార్టీలకు ఏదో జరుగుతుందని భావించడం అమాయకత్వం, అవగాహనా రాహిత్యం అవుతుంది తప్ప మరొకటి కాదు. సర్వేజనః సుఖినోభవంతు అన్న ఆర్యోక్తిని పాటిస్తున్న ప్రపంచంలోని ఏకైక దేశం భారత్ అన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వసుధైక కుటుంబం అన్న భావనను భారత్ త్రికరణ శుద్ధిగా పాటిస్తోంది. ఈ విషయం తెలిసీతెలియనట్లు నటించే వారి గురించి ఏం చేయలేం. అయితే వారు చేసే దుష్ప్రచారం గురించి ఒక కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తాజా ఘటనపై అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా ముస్లిం సమాజం వాస్తవాలను గ్రహించడం స్వాగతించదగ్గ అంశం.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**




# విధ్వంసానికి బాధ్యు

**ఒక విధ్వంసం పక్కా రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలకు వేదికయింది. ఒక కాల్పుల సంఘటన విపక్షాలకు, చివరకు రాష్ట్రంలో ప్రభుత్వ పక్షానికి కూడా నినాదం అయింది. ఓ నిండు ప్రాణం బలైపోవడం రాజకీయ ప్రాభవం పెంచుకునేందుకు వాహకంగా తయారయింది. ఇన్ని పరిణామాలకు, ఇంతగా రాజకీయ ప్రకంపనలకు కేంద్రంగా మారిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ విధ్వంసం ఎలా జరిగింది? దీని వెనుక ఎవరున్నారు?**

దక్షిణాదిలోనే అతిపెద్ద రైల్వేస్టేషన్లలో, రైల్వే జంక్షన్లలో ఒకటైన.. నిత్యం లక్షల మంది ప్రయాణించే సికింద్రాబాద్ స్టేషన్‌లో ఓ మరక నమోదయింది. ఏనాడూ జరగని విధ్వంసం, కనీసం ఊహించని పరిణామం చోటుచేసుకుంది. అయితే, అది ఆగ్రహావేశాలతో పెల్లుబికిన విధ్వంసం కాదని, నిరుద్యోగులు సహనం కోల్పోయి చేసిన నిరసన ఎంతమాత్రం కాదని తర్వాత తేలిపోయింది. ఆర్మీలో ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల ముసుగులో కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడానికి పక్కా ప్రణాళికతో చేసిన రణరంగమని పోలీసుల విచారణలో తెలుస్తోంది.

వారంతా సైన్యంలో చేరాలని కలలు కంటున్న వాళ్లు. దేశం కోసం సరిహద్దుల్లో గస్తీ కాయాల్సిన వాళ్లు. నిలువెల్లా దేశభక్తి నింపుకొని శత్రుదేశాల పీచమణచాల్సిన వాళ్లు. దేశ ప్రజలందరిలో ఆర్మీ పట్ల, సైన్యం పట్ల గౌరవభావం పెంపొందించాల్సిన వాళ్లు. కానీ ప్రజలను, ప్రయాణికులను వణికించారు. అందరిలోనూ భయం పుట్టించారు. వీళ్లు భవిష్యత్తులో సైన్యంలో చేరితే దేశాన్ని ఎలా రక్షిస్తారన్న సందేహాలను సృష్టించారు.

జూన్ 17.. శుక్రవారం ఉదయం సుమారు ఎనిమిది గంటల సమయం. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రశాంతంగా ఉంది. ప్లాట్‌ఫామ్‌లపై నాలుగైదు రైళ్లు వచ్చి ఆగాయి. ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు రైళ్లకోసం ఎదురు చూస్తున్నారు. అంతలో మూడో నెంబర్ గేటునుంచి ఒక్కొక్కరుగా యువకులు ఒకటో నెంబర్ ప్లాట్‌ఫారం మీదకు చేరుకున్నారు. కొద్దిసేపట్లోనే వందల మంది పోగయ్యారు. ఇంకొందరు రాత్రినుంచే ప్లాట్‌ఫామ్‌లపై ఉన్నారు. వాళ్ల దగ్గరున్న బ్యాగుల్లో ఇనుపరాడ్లు, పెట్రోల్ నింపిన సీసాలు ఉన్నాయి. అసలు రైల్వేస్టేషన్‌లోకి విధ్వంసకర వస్తువులు నిషేధం. కానీ పోలీసులు, ఆర్‌పీఎఫ్ బలగాల కళ్లు గప్పి ఆ మారణాయుధాలతో స్టేషన్‌లోకి ప్రవేశించారు. కోట్ల రూపాయల విలువైన రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. రైల్వేస్టేషన్‌లో రణరం గాన్ని తలపించారు. ప్లాట్‌ఫామ్ మీద ఆగి ఉన్న రైలు బోగీలను తగులబెట్టారు. ప్రయాణికుల్లో వణుకు పుట్టించారు. ఊరెళ్లేందుకు వచ్చిన వాళ్లను బతుకు జీవుడా అంటూ పరుగులు తీసేలా చేశారు. ముందు స్టేషన్ బయటే కాసేపు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ క్రమంలో అక్కడే ఓ బస్సు అద్దాలను పగులగొట్టారు. 9 గంటల సమయంలో స్టేషన్ లోపలికి దూసుకొచ్చి పట్టాలపై బైఠాయిం చారు. అనంతరం ప్లాట్‌ఫాంపై ఉన్న స్టాళ్లను తొలగించి, స్టేషన్‌లో నిలిపిన రైళ్ల అద్దాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత రైల్వే పార్సిల్ విభాగం వద్ద ఉన్న వస్తువులను తీసుకొచ్చి పట్టాలపై వేసి తగుల బెట్టారు. ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు నిప్పు పెట్టారు.



కోట్ల రూపాయల రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. రైల్వేస్టేషన్‌లో రణరంగాన్ని తలపించారు. ప్లాట్‌ఫామ్ మీద ఆగి ఉన్న రైలు బోగీలను తగులబెట్టారు. ప్రయాణికుల్లో వణుకు పుట్టించారు. ఊరెళ్లేందుకు వచ్చిన వాళ్లను బతుకు జీవుడా అంటూ పరుగులు తీసేలా చేశారు. ముందు స్టేషన్ బయటే కాసేపు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ క్రమంలో అక్కడే ఓ బస్సు అద్దాలను పగుల గొట్టారు. 9 గంటల సమయంలో స్టేషన్ లోపలికి దూసుకొచ్చి పట్టాలపై బైఠాయించారు. అనంతరం ప్లాట్‌ఫాంపై ఉన్న స్టాళ్లను తొలగించి, స్టేషన్‌లో నిలిపిన రైళ్ల అద్దాలను ధ్వంసం చేశారు.

అప్పటిదాకా నిరసనకారుల పట్ల సంయమనం వహించిన ఆర్‌పీఎఫ్ బలగాలు చివరకు రంగంలోకి దిగక తప్పలేదు. ఎందుకంటే రైల్వేస్టేషన్‌లో ఆగి ఉన్న ట్రైన్ల ఇంజన్లలో భారీ ఎత్తున డీజిల్ నిల్వలు ఉన్నాయి. అలాగే, ట్రాక్‌లపైనా రైళ్ల ఇంజన్లలో నింపేందుకు ట్యాంకర్లలో పెద్ద ఎత్తున డీజిల్ ఉంది. ఒకవేళ ఇంజన్లకు గానీ, ఆ ట్యాంకర్లకు గానీ మంటలు వ్యాపిస్తే రైల్వేస్టేషన్ పూర్తిగా ధ్వంసమయ్యే ప్రమాదం ఉండేది. చుట్టూ దాదాపు కిలోమీటర్ దాకా ఈ ప్రభావం ఉండేది. దీనిని గమనించిన భద్రతా బలగాలు నిరసనకారులపై కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఓ నిరుద్యోగి దుర్మరణం పాలయ్యాడు.

సుజాత గోపగోని, 6302164068



# లెవరు?

మరికొందరు గాయపడ్డారు. గాయపడ్డ వాళ్లందరినీ ఆర్‌పీఎఫ్ పోలీసులే స్ట్రెచర్‌లపై రైల్వేస్టేషన్ బయటకు తీసుకొచ్చి గాంధీ ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. పోలీసుల కాల్పులతో నిరసనకారులు కాస్త వెనక్కి తగ్గారు. అప్పటిదాకా కొనసాగించిన దూకుడుకు ఫుల్‌స్టాప్ పెట్టారు. రైల్వేట్రాక్‌లపై బైఠాయించి శాంతియుత నిరసన వాదం ఎత్తుకున్నారు. సాయంత్రం దాకా పోలీసులు వాళ్లను చర్చలకు ఆహ్వానించినా ససేమిరా అన్నారు. ఆర్మీ అధికారులే తమ దగ్గరికి వచ్చి వివరణ ఇవ్వాలని, అగ్నిపథ్‌ను వెనక్కి తీసుకుంటామని ప్రకటన చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. కానీ, సాయంత్రం అవుతున్న కొద్దీ నిరసనకారుల్లో చాలామంది బయటకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేశారు. కానీ, పోలీసులు పూర్తిగా రైల్వేస్టేషన్‌ను తమ అధీనంలోకి తెచ్చుకొని నిరసనకారులను అరెస్ట్ చేశారు.

**పక్కా ప్రణాళికతోనే**

ఈ పరిణామాలు గమనిస్తే ఈ విధ్వంసంలో రాజకీయ పార్టీల ప్రమేయం. ఉన్నట్లుగా తెలుస్తోంది. అంతేకాదు, రాజకీయ వ్యూహకర్తల కనుసన్నల్లోనే ఇది సాగిందంటున్నారు విశ్లేషకులు. ఆర్మీ ఉద్యోగ ఆశావహులు వాట్సాప్ గ్రూపుల్లో ఈ సందేశాన్ని ముందుగానే ప్రచారం చేసినట్లు తెలుస్తోంది. వాళ్లను రెచ్చగొట్టి పక్కా ప్లాన్‌తోనే సికింద్రాబాద్ స్టేషన్‌కు రప్పించి నిరసన కార్యక్రమాలు చేపట్టి అల్లర్లు చెలరేగేలా చేశారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇంత విధ్వంసం జరుగుతున్నా నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. అంతేకాదు, అసలు అగ్నిపథ్‌కు, ఆర్మీ విద్యార్థులకు సంబంధం లేదన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదంతా టీఆర్ఎస్, ఎంఐఎం గుండాలు విద్యార్థుల ముసుగులో సృష్టించిన విధ్వంసమని బీజేపీ నాయకులు మండిపడ్డారు.

**రాష్ట్ర పోలీసుల నిఘా వైఫల్యం**

తెలంగాణ పోలీసులు దేశంలోనే టాప్.. ఇది సీఎం కేసీఆర్ ఎప్పుడూ చెప్పేమాట. టెక్నాలజీ వాడకంలోనూ హైదరాబాద్ పోలీసులకు అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి. సీసీ కెమెరాలు హైదరాబాద్‌లో వీధికొకటి ఏర్పాటుచేశారు. చీమ చిటుక్కుమన్నా కనిపెట్టే సామర్థ్యం తమకు ఉందంటూ తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు చెబుతూ ఉంటారు.

నిఘా పెట్టడంలో, టెక్నాలజీ వాడకంలో ముందుండే హైదరాబాద్ పోలీసుల కళ్లు గప్పి వందలాది మంది యువకులు రైల్వే స్టేషన్‌లోకి ఎలా వచ్చారన్నదే ఇప్పుడు ప్రశ్నగా మారింది. విపక్షాలు ఆందోళనలకు పిలుపిస్తే .. రాత్రికి రాత్రే నేతలను అదుపులోనికి తీసుకుంటారు పోలీసులు. వాళ్ల ఫోన్లపై నిఘా పెట్టి ఎక్కడ ఉన్నారో ట్రేస్ చేసి పట్టేస్తారు. అలాంటిది ఇంతమంది యువకులు వాట్సాప్ గ్రూపుల్లో చాటింగ్ చేసుకుంటూ ఆందోళనకు ప్లాన్ చేసినా హైదరాబాద్ పోలీసులు ఎందుకు పసిగట్టలేక పోయారన్నది పలు అనుమానాలకు తావిస్తోంది. ఆందోళనలు జరుగుతాయని తెలిసినా.. పోలీసులు కావాలనే నిర్లక్ష్యంగా ఉన్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీ పెద్దల సూచనలతోనే పోలీసులు చూసీచూడనట్లుగా వ్యవహరించి విధ్వంసానికి పరోక్ష కారకులయ్యారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆందోళనకారులు రైల్వే స్టేషన్‌లోకి చొరబడి రైళ్లపై దాడులు చేస్తున్నా... దాదాపు గంట వరకు రాష్ట్ర పోలీసులు అక్కడికి రాలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోవడంతోనే వారు రైల్వే స్టేషన్‌కి ఆలస్యంగా వచ్చారని బీజేపీ నేతలు ఆరోపించారు. ఇదంతా పథకం ప్రకారం జరిగిన కుట్రని అంటున్నారు.

**భారీ కుట్రకు ప్రయత్నం**

రాష్ట్రంలో ఇలాంటి తీవ్రమైన సంఘటనలు గతంలో ఎప్పుడూ జరగలేదు. ఉద్యోగాల కోసం చాలా ఉద్యమాలు జరిగాయి. కానీ, విధ్వంసాలు జరగలేదు. ఉవ్వెత్తున ఎగిసిపడిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోనూ ఈ తరహా అల్లర్లు జరగలేదు. విద్యార్థులు తమకు తాము నిప్పు అంటించుకున్నారు కానీ.. ఇలా ప్రభుత్వ ఆస్తులపై దాడులకు దిగలేదు. ఇటీవల కాలంలోనూ ఉద్యోగాల కోసం విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. కాని విధ్వంసానికి మాత్రం దిగలేదు. అలాంటిది ఆర్మీ ఉద్యోగాల కోసమంటూ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీ విధ్వంసానికి దిగడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీని వెనుక పెద్ద కుట్రే ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన విధ్వంసం వెనుక ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ (పీకే) వ్యూహం ఉందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. రాజకీయ వ్యూహాల్లో భాగంగా దాడులు, అల్లర్లకు పీకే ప్రణాళికలు రచిస్తాడనే పేరుంది. ఏపీలో జగన్‌కు వ్యూహకర్తగా పనిచేసిన సమయంలో జరిగిన తుని ఘటన, కోడికత్తి దాడి అందులోనే భాగమంటారు. తునిలోనూ రైలును తగులబెట్టారు. సికింద్రాబాద్‌లోనూ రైళ్లను తగలబెట్టారు. తుని ఘటనకు, సికింద్రాబాద్ ఘటనకు పోలిక ఉందనే చర్చ వినిపిస్తోంది. ఇదే అంశం సోషల్ మీడియాలోనూ వైరల్ అవుతోంది.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**



వరిపంటకు ధాన్యాగారంగా పిలుచుకునే తూర్పు, పశ్చిమ గోదావరి (కోనసీమ, కాకినాడ, ఏలూరు, నరసాపురం) జిల్లాల్లో ఈ సారి సార్వా వరి పంటను నిలిపివేసేందుకు రైతులు సన్నద్ధం అయ్యారు. వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు, అడ్డంకులు సృష్టించడమే దీనికి కారణంగా రైతులు పేర్కొంటున్నారు. వరికి కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు ఇవ్వకపోవడం, తీసుకున్న ధాన్యానికి నెలల తరబడి బిల్లులు చెల్లించక పోవడం, విత్తనాలు సరిగా సమకూర్చకపోవడం, నాసిరకం విత్తనాల సరఫరాను అడ్డుకోలేకపోవడం, కేంద్ర పంటల బీమా పథకాన్ని అమలుచేయక పోవడం వంటి సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. అప్పు తీర్చకపోవడంతో వ్యాపారులు ఎరువులు, మందులు ఇవ్వడం లేదు. చేసిన అప్పులకు చక్రవడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. దీనికి తోడు ఆక్రమణలు, పూడికలతో నిండిపోయిన డ్రెయిన్లను కూడా బాగు చేయకపోవడంతో వ్యవసాయం చేసే అవకాశం లేదని అన్నదాతలు భావిస్తున్నారు.



# గోదావరి జిల్లాల్లో పంట



పదిరోజులుగా పలు గ్రామాల రైతులు వరుసగా పంట విరామం ప్రకటిస్తున్నారు. ప్రభుత్వం ఆందోళన చెంది పాక్షికంగా కొంత చెల్లించింది. ధాన్యం బకాయిలు 20 శాతం వరకు, 2021–22 పంటల బీమా సొమ్ము కొంత చెల్లించింది. కాని ఇవేమీ వారిని ఆదుకునేలా లేవు. మొత్తం చెల్లింపులు జరిగితే తాము అప్పుల ఊబి నుంచి బయటపడ గలమని, అప్పుడే ఉత్సాహంగా పంట వేస్తామని లేకుంటే పంట వేయలేమని చెబుతున్నారు.

**చెల్లింపుల్లో జాప్యం**

ప్రభుత్వం పంట బకాయిలు చెల్లించక పోవడంతో రైతులు తదుపరి పంట పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి జరుగుతున్న వ్యవహారం. కొనుగోలు చేసిన ధాన్యానికి 21 రోజుల్లో సొమ్ము ఇస్తామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో దీనికి విరుద్ధంగా ఉంటోంది. గతేడాది సార్వాలో నాలుగు నెలలకు, దాళ్వాలో మూడు నెలలకు రైతులకు సొమ్ములు వచ్చాయి. దీనికి తోడు మద్దతు ధర ఇచ్చే వరి రకం వేరని, తేమ శాతం అంటూ ఏదో వంకతో బస్తా ధాన్యానికి రూ.200 తక్కువగా గడిచిన దాళ్వాలో కొనుగోలు చేశారు. ఇలా ధాన్యం ధరలో కోత కోశారు. గడువు పూర్తయినా రైతు ఖాతాలో సొమ్ములు జమ చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో వడ్డీ వ్యాపారుల వద్ద ఎరువులు, పురుగు మందులు, సాగు పెట్టుబడిగా సొమ్ము అప్పు తీసుకుంటారు. ప్రభుత్వం సొమ్ములు చెల్లించినప్పుడు వారు వడ్డీతో సహా రైతు వద్ద వసూలు చేస్తుంటారు. రైతు సక్రమంగా చెల్లించకపోతే చక్రవడ్డీలు వేస్తున్నారు.

**ఎరువుల భారం**

రైతులు ఎరువుల కోసం తీసుకున్న అప్పుల్ని సకాలంలో చెల్లించలేకపోతున్నారు. గోదావరి జిల్లాల్లో మొత్తం రూ.1500 కోట్లకు పైగానే ఎరువుల కోసం రైతులు వెచ్చించారు. ప్రభుత్వం రైతులకు డబ్బులు జమ చేస్తే వాటిని ఎరువుల వర్తకులకు చెల్లిస్తారు. గత రెండేళ్ల నుంచి ఎరువుల క్రయ విక్రయాలు గాడితప్పాయి. సక్రమంగా సొమ్ములు వసూలు కాకపోవడంతో కంపెనీలు అరువు ఇవ్వడాన్ని నిలిపివేశాయి. సొమ్ములు చెల్లిస్తేనే ఎరువులు ఇస్తామంటూ స్పష్టం చేస్తున్నాయి. ఇవేమీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదు. ఏదో వంకతో బకాయిల చెల్లింపులో జాప్యం చేస్తూ రైతులను నష్టపెడుతోంది. ఇప్పుడు పంట వేయాలంటే విత్తనాలు కొనాలి. నాట్లు వేయాలి. ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనాలి. కలుపుతీతకు కూలి డబ్బులు ఇవ్వాలి. చేతిలో చిల్లి గవ్వలేని పరిస్థితుల్లో అప్పు పుట్టక, ప్రభుత్వం నుంచి డబ్బు రాక రైతులు పంట విరామం ప్రకటించారు.

**ఆందోళనగా కౌలు రైతుల పరిస్థితి**

చిన్న, సన్నకారు రైతుల పరిస్థితి ఇలా ఉంటే కౌలు రైతుల పరిస్థితి మరింత అందోళనకరంగా ఉంది. కౌలు రైతులకు రుణాలపై వడ్డీ రాయితీ, పంటలు నష్టపోతే బీమా పరిహారం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. వరి సాగులో ఉపయోగించే యాంత్రిక పనిముట్లను 50 శాతం సబ్సిడీతో



# విరామం



తురగా నాగభూషణం

అందించేవారు. సబ్సిడీ రావడంతో రైతులు, కౌలు రైతులకు భారంగా ఉండేది కాదు. ఉమ్మడి జిల్లాల్లో ఏడాదికి రూ.25 కోట్ల సబ్సిడీ యాంత్రిక పనిముట్లకు అందేది. ప్రస్తుతం అది లేకుండా పోయింది. కౌలు భారీగా పడిపోయింది. మూడేళ్ల క్రితం రెండు పంటలకు కలిపి ఎకరానికి 32 బస్తాలు కౌలు ఇచ్చేవారు. ఇప్పుడు రెండు పంటలకు 18 బస్తాలు, అంతకన్నా తక్కువ అడుగుతున్నారు. దీంతో భూయజమానికి ఎకరానికి సంవత్సర ఆదాయం రూ.18 వేలు పడిపోయింది. రెండేళ్లుగా కౌలు రైతులు నష్టాల్లోకి వెళ్లారు. గడిచిన రెండు సార్వాలు ప్రకృతి కన్నెర్రతో భారీ నష్టం చవిచూడడంతో పాటు ఈ దాళ్వాలో డెల్టా ప్రాంతంలో ఎకరం 40 బస్తాలలోపు దిగుబడి రావడం, అకాల వర్షాలతో ధాన్యం తడిచిపోవడంతో నష్టం చూడాల్సి వచ్చింది. కౌలు రైతుకు ఆదాయం లేని సాగుగా వరి మారింది. దీంతో ఈ ఏడాది కౌలుకు తీసుకుని వరి సాగు చేసేందుకు కౌలు రైతులు వెనుకంజ వేస్తున్నారు. భూములున్న రైతులైతే పంట విరామాన్ని ఇప్పటికే ప్రకటించారు.

**పూడుకుపోతున్న మురుగు డ్రెయిన్లు**

ఇది గోదావరి పరివాహక ప్రాంతమైనందున మురుగు డ్రెయిన్లు తుప్పలు, తూటు, గుర్రపుడెక్క, వ్యర్థాలతో పూర్తిగా పూడుకుపోవడంతో పంట పొలాల్లోని ముంపునీరు ముందుకుపారే పరిస్థితి లేదు. ఖరీఫ్ నారుమళ్ల సమయం నుంచి వర్షాలు కురుస్తూ ఉంటాయి. అదే విధంగా నాట్లు వేసిన సమయం నుంచి ఖరీఫ్ సీజను మొత్తం అల్పపీడనాలు, రుతుపవనాల ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురిసి పంట పొలాలు ముంపుబారిన పడుతూ ఉంటాయి. ఆ సమయంలో పంట పొలాల్లోని నీరు ప్రధాన మురుగు డ్రెయిన్ల ద్వారా బయటకు వెళ్లాలి. కానీ ఈ సంవత్సరం మురుగు డ్రెయిన్ల ఆధునికీకరణకు చర్యలు చేపట్టకపోవడంతో మురుగు దిగే సమస్య మరింత జటిలమైంది. రైతులు ఆందోళన చేపట్టిన ప్రాంతాల్లో అధికారులు జోక్యం చేసుకుని కొంతమేర ఆధునికీకరించారు. గోదావరి జిల్లాల్లో ఉన్న ప్రధాన మురుగు డ్రెయిన్లు పూడుకుపోయాయి. పలు మండలాల్లో కొన్ని డ్రెన్లు మరీ అధ్వాన్నంగా తయారై మురుగు పారలేని పరిస్థితి ఏర్పడింది. రోడ్లపక్కన, గ్రామాల్లోను ఉన్న చెత్తాచెదారాలను సైతం మురుగు డ్రెయిన్లలో వేసేయడంతో ఆ ప్రాంతంలో మురుగు నీరు దిగే అవకాశం లేకుండా పోతోంది. కొన్నిచోట్ల కల్వర్టులు, తూరలు పూడుకుపోయాయి. పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోతే పంట విరామానికి వెళతామని రైతులు రెవెన్యూ అధికారులకు స్పష్టం చేస్తున్నారు.

ఇదిలా ఉంటే పంట విరామం ప్రకటించిన రైతులతో ఎలాగైనా పంటను వేయించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందస్తు ఖరీఫ్ అంటూ డెల్టా కాలువలకు నీటిని విడుదల చేసింది. రైతు భరోసా కింద రూ.5500 ఖాతాల్లో వేసింది. వ్యవసాయానికి సాధనాలు సమకూర్చుకోకుండా నీరు వదలడం వల్ల ఉపయోగం ఏమిటి? వరి పంటకు ఎకరానికి రూ.30 వేల వరకు ఖర్చవుతుంది. రబీలో పండించిన ధాన్యానికి ఇంకా డబ్బు చేతికి రాకపోతే ఎలా పెట్టుబడి పెట్టగలడు? ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహక మొత్తం నారుమడికి కూడా సరిపోదు. పైగా ఒక రైతు ఎన్ని ఎకరాలు సాగుచేసినా ఏడాదికి రూ.13,500 మాత్రమే ఇస్తారు. రైతు చేతిలో పెట్టుబడి లేకుంటే ఏరువాకకు సిద్ధం కాలేడు. సిద్ధం కావాలంటే అప్పు చేయవలసిందే. అదీ ప్రస్తుతం పుట్టడం లేదు.

**మరలా రోడ్డెక్కిన రైతులు**

ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం బకాయిలు ఇవ్వడానికి చుక్కలు చూపించిన జగన్ ప్రభుత్వం, ఇప్పుడు రబీలోనూ సొమ్ములు ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతుండడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. రైతు భరోసా కేంద్రాలు, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయారు. దీంతో రోడ్డెక్కి నిరసన తెలియచేస్తున్నారు. ఇప్పుడు గోదావరి జిల్లాల్లో ఏ రోడ్డుపై చూసినా రైతులు దర్నాలు చేస్తూ కనిపిస్తున్నారు. తమ కష్టాలు తీర్చాలంటూ అన్నదాతలు రోడ్డెక్కితే ప్రభుత్వం అరెస్టులు చేస్తోంది.

**ఆదరాబాదరా పరిహారం**

రైతుల ఆందోళనను ఎలాగైనా విరమింప చేసేందుకు ప్రభుత్వం బీమా పరిహారం ఇస్తున్నట్లు ప్రకటించింది. 2020–21 బీమా పరిహారం ఇవ్వకుండా 2021–22 పరిహారం మాత్రం పాక్షికంగా విడుదల చేసింది. పెద్ద మొత్తంలో పరిహారం రావాల్సిన రైతులకు పరిహారం అందలేదు. రూ.50 వేలు పైన రావాల్సిన రైతులను మినహాయించి తక్కువ చెల్లించాల్సిన వారికి బీమా జమ చేసింది. రూ.50 వేలకు పైగా నష్టపరిహారం అందాల్సిన రైతులు గోదావరి జిల్లాల్లో సుమారు పది వేల మందికి పైగా ఉండడంతో వారంతా ఆందోళనలో ఉన్నారు. 2021–22 సంవత్సరానికి సంబంధించిన పరిస్థితి ఇలా ఉంటే 2020–21 సంవత్సరంలో రూ.లక్ష దాటి బీమా సొమ్ము రావాల్సిన రైతులకు పైసా వేయలేదు. ఆ సొమ్ము కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిన రైతులకు కాళ్ల నొప్పులు తప్ప వేరే ప్రయోజనం లేదు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**



❄ 'మొక్క'బడి ❄

# సూర్య బింబానికి చిహ్నం



మహాభారత ఇతిహాసంలో, భారతీయ నాగరికతలో హిందువుల పూజలలోను పాలు పంచుకుంటున్న వృక్ష జాతులలో బదరీ వృక్షం ఒకటి. భగవంతుడికి నివేదించే అతికొద్ది పండ్లలో రేగుపండు ఒకటి. రేగు పండును బదరీఫలం అంటారు. రామాయణంలో శబరి శ్రీరామునికి తినిపించింది ఈ ఫలాలనే. పిల్లలకు పోసే భోగిపండ్లు రేగి పండ్లే. సూర్యభగవానుడికి రేగు పండ్లంటే ఇష్టమట. రథ సప్తమినాడు చిక్కుడు ఆకులతోపాటు రేగు ఆకులను కూడా తలమీద పెట్టుకుని స్నానం చేస్తారు. వినాయ కుని పూజలోనూ రేగు ఆకులను సమర్పిస్తారు. బదరీనాథ్‌లో ఉన్న స్వామివారికి రేగుపండ్లంటే అమిత ఇష్టమట. అందుకే ఆయనకు బదరీ నారాయణుడనే పేరు వచ్చింది. అలాగే వ్యాసుడికి బాదరాయణుడనే పేరు బదరీ ద్వీపంలో పుట్టినందు వల్లే వచ్చింది.

ముఖ్యంగా సంక్రాతికి చిన్న పిల్లలకు రేగు పండ్లను భోగి పండ్లుగా పోస్తారు. భోగినాడు పోస్తారు కాబట్టి వీటిని భోగిపండ్లు అంటారు. రేగు పండ్లను భానుడికి చిహ్నంగా భావిస్తారు. అందుకే సంక్రాంతి సమయంలో భోగిరోజున పిల్లలు భోగ భాగ్యాలతో తులతూగాలని ఈ పండ్లను పోస్తారు.

వినాయక చవితిరోజు చేసుకునే వరసిద్ధి వినాయక 'ఏకవింశతి పత్రి 'పూజా క్రమంలో ఈ ఆకు ఐదవది. 'బదరీపత్రం సమర్ప యామి' అని చదివి ఆకును వినాయకుని పాదాల చెంత అర్పిస్తాం. రేగుపండులో ఔషధ గుణాలు చాలా వున్నాయి. వీటిని తింటే కడుపులో మంట తగ్గుతుంది. అజీర్తికి చాలా మంచిది. గొంతు నొప్పిని, ఆస్తమాని, కండరాల నొప్పిని తగ్గించే గుణం దీనిలో ఉంది. రేగుగింజలు చాలా గట్టిగా ఉంటాయి. వీటిని పొడి చేసి నూనెతో కలిపి రాసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి. రేగు చెట్టు బెరడును నీళ్లలో మరిగించి డికాక్షన్‌గా తాగితే నీళ్ల విరేచనాలకు తగ్గుతాయి. ఒక గుప్పెడు రేగు పండ్లను ఒక అరలీటరు నీళ్లలో వేసి నీరు సగం అయ్యే వరకు మరగనివ్వాలి. దానికి పంచదార కానీ తేనె గానీ కలిపి ఆ రసాన్ని రోజూ నిద్రించే ముందు తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. రక్తంలోకి గ్లుటామిక్ ఆమ్లం ఎక్కువగా విడుదలై మెదడు బాగా పనిచేయడానికి ఉపకరిస్తుంది. రేగు పండ్లు తరచూ జ్వరం, జలుబు రాకుండా చేస్తాయి. శూలనొప్పి, డయేరియా, రక్త విరేచనాలను అరికట్టడానికి రేగి చెట్టు బెరడును ఉపయోగిస్తారు.

ఈ చెట్టు బెరడు కషాయం మలబద్ధకానికి బాగా పనిచేస్తుంది. రేగు ఆకులను నూరి కురుపుల వంటి వాటి మీద రాసుకుంటే త్వరగా నయమవుతాయి. రేగుపండు తీయని పండే కాదు మంచి హెర్బల్ మందుకూడా. ఈ పండ్లు బరువు పెంచి, కండరాలకు బలాన్నిచ్చి, శారీరకంగా శక్తిని పెంచడంలో బాగా ఉపయోగ పడతాయి. కాలేయం సక్రమంగా పనిచేయడానికి సహకరిస్తాయి. రేగుపండ్లు బాధానివారిణిగా పనిచేస్తాయి. క్యాన్సర్ రాకుండా శరీరానికి తగిన శక్తినిస్తాయి. రక్తాన్ని శుభ్రం చేసి, జీర్ణశక్తిని పెంచుతాయి. ఆకలిని పెంచి, రక్త హీనత






❄ తాత్వికత ❄

# చర్మకారుని వేదాంత బోధ

ఆయన ఓ తత్త్వజ్ఞాని. ఆయన ప్రసంగం వినడానికి ఇరుగు పొరుగు ప్రాంతాల నుంచి అనేక మంది వచ్చిపోతుండేవారు. వాటిని ఆధారంగా చేసుకుని తమ ఆధ్యాత్మిక చింతనను పెంచుకునేవారు. ఆయనను ప్రశంసించే వారనేకులు. ఆయన ప్రసంగాలలో ఆధ్యాత్మిక చింతనే కాకుండా రోజువారీ మామూలు విషయాలు కూడా ఉప యోగపడేవిగా ఉంటూఉండేవి. బుద్ధుడు, మహావీరుడు తదితర పెద్దల మాటలను కూడా ఆయన తన ప్రసంగాలలో ఉదహరిస్తూ వచ్చేవారు.

ఓరోజు ఆయన వీధిలో నడచుకుంటూ పోతున్నారు. ఇంతలో బాగా అరిగిపోయిన ఆయన చెప్పులు తెగిపోయాయి. ఆయన మెల్లగా కాళ్ళీడుస్తూ రోడ్డు పక్కనున్న చెప్పులు కుట్టే వ్యక్తి దగ్గరకు చేరుకున్నారు.

"ఇదిగో, ఈ చెప్పులు బాగు చేసివ్వు. తెగిపోయాయి" అన్నారాయన చెప్పులు కుట్టే వ్యక్తికి రెండు చెప్పులూ ఇస్తూ.

దోర్బల పూర్ణిమాస్వాతి

# బదరీ ఫలం

తగ్గించి, నీరసాన్ని నివారిస్తుంది. గొంతునొప్పి,శ్వాసనాళాల వాపు రానివ్వదు. రేగు విత్తనాలు కూడా చాలా ఔషధగుణాలను కలిగి ఉంటాయి. నిద్రలేమి నివారణకు విత్తనాలను వాడతారు.

అజీర్తిని అరికట్టడంలో రేగు వేర్లను ఉపయోగిస్తారు. వేర్లను పొడి చేసి పాత గాయాలకు పెడితే త్వరగా ఉపశమనం కలుగుతుంది. ఆకులు జ్వర సంహారిగా ఉపయోగపడతాయి. వెంట్రుకలు పెరగడానికి రేగుపండ్లు సహ కరిస్తాయి. వేళ్లతో, బెరడుతో చేసిన రసం కీళ్లవాతానికి బాగా పనిచేస్తుంది. ఐతే, దీనినీ అదేపనిగా వాడరాదని మనకు తెల్సుకదా! ఎక్కువ తీసుకుంటే ప్రమాదం. చైనీయులు, కొరియన్లు వత్తిడిని తగ్గించడానికి సంప్రదాయక మందులలో వీటిని వాడతారు. ఆయుర్వేదం, సిద్ధ వైద్యాల్లో విరివిగా రేగుచెట్టు భాగాలన్నింటినీ వాడుతారు. ఇంత గొప్ప వైద్య పోషక విలువలు ఉండటం వల్లే పూర్వం నుంచీ రేగుపండ్లను విరివిగా లభించేకాలంలో వాడుతూ వస్తున్నారు. తంత్ర శాస్త్ర గ్రంథాలలో కూడా బదరీ వృక్షం ప్రసక్తి ఉంది. ఈ చెట్టు పండులోనే గాదు, ఆకులలోను బెరడులోను, చివరకు గింజల్లో కూడ ఔషధ గుణాలున్నాయని పరిశోధకులు కనిపెట్టారు. నిజానికి దీనిని వైద్యంలో వినియోగించే పద్ధతి భారతదేశంలో ఈ నాటిది కాదు. పూర్వం నుండే వాడుకలో ఉంది. మందమతులుగా ఉన్న పిల్లలచేత రోజూ కాసిన్ని రేగుపండ్లు తినిపిస్తే వారి బుద్ధి వికసిస్తుందట.

అలాగే, దీని ఆకు పసరును పుండ్లు, వ్రణాలు వంటి వాటికిపై పూతగా వాడితే త్వరగా తగ్గిపోతాయట. కొన్ని దేశాలలో వీటి లేత ఆకులను కూరగా వండుకొని తింటారు. రేగుపండ్లతో పండ్లరసాలు, వడియాలు వంటి కొన్ని వంటకాలు కూడా చేస్తారు. ★

చెప్పులు కుట్టే వ్యక్తి వాటిని అటూ ఇటూ తిప్పి చూసాడు. 'ఇవి బాగా అరిగిపోయున్నాయి. ఇక్కడ వదిలేసి వెళ్ళండి, సరిచేసి పెడతాను. రేపొచ్చి తీసుకుపోగలరు" అన్నాడు.

"ఏంటీ, రేపా" అన్నారు జ్ఞాని.

"అవునయ్యా, ఇప్పటికే చేతి నిండా బోలెడంత పని ఉంది. ఆ పనంతా పూర్తి చేస్తే తప్ప మీ చెప్పుల విషయానికి రాలేను. పైగా ఈ చెప్పులు బాగు చేయడానికి చాలా సమయం పడుతుంది" అన్నాడు.

అప్పుడు "ఓ రోజంతా చెప్పులు లేకుండా ఎలా గడపాలి" అని అడిగారు జ్ఞాని.

"ఒక్క రోజే కదండీ, వీటికి బదులు నా దగ్గరున్న మరో జత చెప్పులు ఇస్తాను. వాటితో గడపండి" అన్నాడు ఆ పనివాడు.

"ఏంటీ" అని స్వరం పెంచారు జ్ఞాని. "మరొకరి చెప్పులను నా కాళ్ళు మోయాలా, నీకలా చెప్పడానికి ఎలా మనసొచ్చింది"అని జ్ఞాని ఆవేశంగా అన్నారు.

చెప్పులు కుట్టే వ్యక్తి ఓ నవ్వి, అనంతరం అతను ఆయనను చూసి "ఇతరులు చెప్పిన అభిప్రాయాలన్నింటినీ మీ బుర్రలో పెట్టుకుని మోస్తూ తిరుగుతుంటారు. వాటిని అందరికీ చెప్తుంటారు... అలాంటిది మీరు ఒక్కరోజు మాత్రమే మరొకరి చెప్పులు వేసుకుని వాటిని మోయడంలో మీకొచ్చిన కష్టమేమిటండీ" అని అడిగాడతను.

ఆ మాటలతో జ్ఞాని "సరే రేపు వస్తాను...."అని మరొక్క మాటా మాట్లాడకుండా అక్కడి నుంచి వెళ్ళిపోయారు. ★

❋ పౌరాణికం ❋

తను దేని కోసమైతే పుట్టాడో అది నెరవేర్చడానికి రామభద్రుడు బయల్దేరుతున్నాడు. మంధర అందరితోబాటే నించుని చూస్తోంది జరుగుతున్న జగన్నాటకాన్ని. కాబోయే మహారాజుని నిర్దాక్షిణ్యంగా కట్టుబట్టల్తో ఇంట్లోంచి వెళ్ళగొట్టేస్తున్న ఇంతటి ఎంతో దుడుకుగల నన్నే దొర కొడుకు బ్రోచురా? కడుపు తరుక్కుపోతోంది కానీ తప్పదు. జగదానందకారకా! నా ఒక్కదాని కోసం కాదు కానీ జగత్కల్యాణం కోసం పద్నాలుగు సంవత్సరాలు కొంచెం ఓర్చుకో తండ్రీ. విశ్వామిత్రులవారిచ్చిన అస్త్ర సంపదకు ప్రయోజనం చేకూరే రోజు దగ్గిర్లోనే ఉంది. తోకతొక్కిన కోడెతాచులా భుజం మీద మెరుస్తున్న ధనుస్సు సర్వశక్తులూ కూడగట్టుకుని పడగవిప్పి కాటువేయడానికి ఉద్యుక్తమౌతోంది. ఎవరయ్యా ఈ శరాగ్నుల్లో శలభల్లా కాలిపోకుండా

# రావణ గర్వభంగం-6



మిగిలేది? నారబట్టలు కట్టుకుని సీతాలక్ష్మణులతో బయల్దేరే రాముడి మొహంలోకి సూటిగా చూసింది మంధర. ఎప్పటిలాగే గంభీరంగా, ప్రశాంతంగా అదే మోము – పరమ శాంతచిత్త జనకజాధిప సరోజభవ వరదాఖిల, జగదానందకారక.

మంధర మొహం సంతోషంతో వికసించింది. తాను చేసింది తప్పు కాదు. తన వంశాన్ని సమూలంగా నాశనం చేసి, మూడు లోకాల్నీ ఏడిపించుకు తింటున్న రావణుడూ వాడి జాతి మొత్తం అంతా నాశనం కావడానికి తాను వేసిన ఎత్తు అత్యద్భుతంగా పనిచేయబోతోంది. సందేహం లేదు. 'పరమ యోగులకు పరిపరి విధముల వరమొసగే పాదాలని అడవుల్లో పద్నాలుగేళ్ళు కటిక నేలమీద నడిపించి కందిపోయేలా చేస్తున్న తనకి అతిహేయమైన అధోగతి పడితే పట్టొచ్చుగాక. కామిని పాపము కడిగిన పాదము సుతలంలో సర్వవేళలా బలిని రక్షించడానికి సిద్ధమవ్వగా లేనిది నాకూ ఏదో ఒక రక్ష కల్పించదా? బ్రహ్మ కడిగిన పాదము పావుకోళ్ళని మోస్తూ ముందుకి నడుస్తూంటే మంధర కంట్లోంచి ధారాపాతంగా కన్నీళ్ళు. ఆ కన్నీళ్ల నడుమ రాముడు సీత లక్ష్మణ సమేతంగా నారబట్టలు ధరించి అడవులకు పయనం కావడం కనిపించి మనసు కలుక్కుమన్నప్పటికీ జరగబోయే రావణసంహార దృశ్యం మనోఫలకం ముందు సాక్షాత్కరించి తనను తానూ సమాధాన పరచుకుంది. ★

నెగళ్లు మండుతున్నాయి. వాటి కేసి చూస్తున్నాడు లింగేటి మూగయ్య. నిశ్శబ్దంగా ఉందంతా. ఓ నెగడుకు కొంచెం దూరంలో కూర్చుని చలి కాచుకుంటున్నాడు ఒక్కడే. నిద్ర ముంచుకొస్తోంది. అయినా కూర్చునే ఉన్నాడు. శనోరం గ్రామం నుంచి వచ్చిన గంగపూజారి సోమినాయుడు, కిముడు కంటందొర వాళ్ల గుడిసెలోకి వచ్చి పడుకోమన్నారు. గట్టిగా చెబితే గడచిన రాత్రి పడుకున్నాడు. వాళ్లు గొంగళ్ల కింద పడుకుంటారు. తను గోనె గుడ్డ కప్పుకుంటాడు. చిన్నతనంగా ఉంది తనకి. అప్పుడే ఓ నెగడులో ఏదో కట్టె చిన్నగా పేలింది. ఒక్కసారిగా వందల నెరుసులు వ్యాపించాయి అక్కడంతా. కొన్ని తళుక్కున మెరిసి వెంటనే మాయమవుతున్నాయి. కొన్ని లిప్తలకాలం తళుక్కుమంటున్నాయి. వాటిలోదే ఓ పెద్ద నెరుసు ఆకాశంలోకి లేచింది. గిరికీలు కొడుతూ లోయ మీదకు వెళుతోంది. దానినే ఆందోళనగా వెంటాడాయి మూగయ్య రెండు కళ్లు.

ఆ నెరుసు పోయి ఎండుటాకుల మీద పడితే అవి మండుతాయి. అడవే అంటుకుంటది. చాలా సేపు ఆ నెరుసు వెళ్లిన వైపే చూశాడు. నెమ్మదిగా లేచి లోయవైపు అడుగులు వేశాడు. చీకటి లోయ.

కానీ ఎంత చిన్న మంటయినా కనిపిస్తుంది. అందుకే కొంతసేపు అలాగే చూశాడు. నెరుసు మాయమైంది కానీ, లింగయ్య గుండెలోని ఒక జ్ఞాపకం మాత్రం కార్చిచ్చులా వెలిగింది. అప్పుడు అతడికి పాతికేళ్లు. వాళ్ల ఊరు వీరముష్టిపాలానికి క్రోసు దూరం (రెండు మైళ్లు) లోనే ఆ ఉదయం అడవిలో కార్చిచ్చు కనిపించింది. సాయంత్రం వీరముష్టిపాలెంలో టముకు మోగింది. మంటలు ఆర్పడానికి అంతా రావాలి, ఆడామగా. అడవి అంటుకుంటే ఆర్పే బాధ్యత అడవి బిడ్డల మీదే పెట్టేవారు పోలీసులు, ఫారెస్ట్ అధికారులు. టముకు వేసినా రాకపోతే చావగొట్టి తీసుకుపోయేవారు. తీసుకెళ్లే బాధ్యత మునసబు మీద పెట్టేవారు. ఆడవాళ్లంతా దగ్గరలోనే ఒక ఏరో, జలపాతమో చూసుకుని కుండలతో నీళ్లు తెచ్చి అందిస్తూ ఉంటే మగవారంతా ప్రాణాలకి తెగించి మంటలు ఆర్పాలి. అడవి అంటుకుంటే ఎలా ఉంటుందో మూగయ్య చూడడం అదే మొదటిసారి, అదే చివరిసారి. మని షెత్తు మంటల దగ్గరకి వెళ్లి పోరాడారంతా. వేడి.. వేడి.. వేడికి కందిపోయిన ముఖాలు ఆ కాంతిలో ఇంకా ఎర్రగా కనిపిస్తున్నాయి. ఎప్పుడో ఎండిపోయింది కాబోలు ఆ మహావృక్షం. దాని చిటారు కొమ్మకి కూడా వెళ్లిపోయింది అగ్ని. ఒక జ్వాల ఆకాశంలో మండుతోంది. కాలుతున్న దాని కొమ్మలు ఒక్కొక్కటి రాలి ఎక్కడెక్కడో పడుతున్నాయి. అక్కడకల్లా పరుగెత్తి విస్తరించకుండా ఆర్పుతున్నారు కొందరు. కనుచూపు మేర జ్వాలే. పచ్చదనం మీద కన్నెర్ర చేసినట్టే. ఎటు గాలి వీస్తే అటు చాచుకుంటూ ఉంటాయి మంటలు. అదేమిటో పచ్చని చెట్లు కూడా కాలిపోతూ ఉంటాయి. ఇక ఎప్పుడో కూలిన చెట్లు, ఎండుటాకులు జ్వాలలని ఆహ్వానిస్తున్నట్టే ఉంటుంది. కుడిదిక్కుకు పోతున్నదనుకుంటే, హఠాత్తుగా దిశ మార్చేసుకుని దక్షిణానికి పాకుతుంది జ్వాల. ఎంత వేగమో అందులో. కొన్ని వందల మందిని పోగు చేశారు. అన్ని దిశలలోను కాపు వేశారు. కుండలతో నీళ్లు కుమ్మరిస్తున్నారు. ఈ మంటలకి భయంతో ఆ చీకట్లోనే ఎగిరే పక్షుల అరుపులు ఒకవైపు. జంతువుల అరుపులు మరొకవైపు. తన తల్లి, తండ్రితో, అన్నయ్యతో పాటు వచ్చాడు మూగయ్య. తల్లికి నీళ్లు తెచ్చే బాధ్యత పడింది. ఎవరెవరో ఆడవాళ్లు నీళ్లు అందిస్తున్నారు. కార్చిచ్చు వెలుగు, కాగడాల వెలుగులో ఆర్పేపని జరుగుతోంది. అటువైపు.. ఇటువైపు.. కాదు ఎగువన.. వెళ్లండి.. ఆర్పండి.. అంటూ పోలీసులు, ఫారెస్టు అధికారులు కొండవాళ్లని కొట్టినంత పని చేస్తూ పురమాయిస్తున్నారు. మండుతున్న అంత పెద్ద చెట్టు హఠాత్తుగా లోయకి అడ్డంగా పడిపోయింది.

అయినా, మరుక్షణంలో తేరుకుని కొండవాళ్లని పరుగులెత్తించే పని మొదలు పెట్టారు. 'ఓలమ్మో జుట్టు కాలిపోయింది' ఎవరో మహిళ ఆర్తనాదం. నిప్పురవ్వలు తల మీద, ముఖం మీద, భుజాల మీద నిరంతరం కురుస్తూనే ఉన్నాయి. వాటి తప్పించుకోవడం సాధ్యం కావడం లేదు. ఏదో మూల నుంచి ఓ ఆర్తనాదం వినిపిస్తూనే ఉంది. తెల్లవారుతున్నట్టు తూర్పు కొండలలో సూర్యుడు బయటకు వచ్చాడు. అదొక కాంతుల వింత సమ్మేళనం. అటు సూర్యోదయం, ఇటు కార్చిచ్చు వెలుగు. ఇప్పుడు దారులు కనిపించి ఆర్పే పని వేగవంతమయింది. మధ్యాహ్నానికి మంటలు ఆరాయి.

గ్రామాల మునసబులు, పెద్దలు ముఖాముఖాలు చూసుకున్నారు. పోలీసుల దగ్గరకీ, ఫారెస్టు అధికారుల దగ్గరకి వెళ్లి నిలబడ్డారు. "బాగా చేశారా, ఎల్లండి! రాత్రి కూడా ఒన్నం లేదు. తొందరగెల్లి వండుకు తిని పడుకోండి !" మెచ్చుకోలుగా అన్నాడు ఓ పోలీసు. అంతా ఉస్సూరంటూ బయలుదేరారు, గాయాలు చూసుకుంటూ. "అమ్మా! అడవితల్లి! నువ్వు మా కోసమైనా పచ్చగానే ఉండు తల్లి!" ఎవరో కొండ మహిళ చేతులెత్తి అడవికి దండం పెడుతోంది. మంటలార్పే పనికి కూలి ఇవ్వరు. ఒళ్లు కాలినా దిక్కుండదు. పసర్లు, ఆకులు వేసి కట్లు కట్టుకోవడమే.






# లంబసింగి రోడ్డు

డా॥ గోపరాజు నారాయణరావు

ఆ దృశ్యం గుర్తు కొచ్చిన తరువాత మూగయ్యకి మంటల మధ్య నిలబడినట్టే అనిపించింది. కానీ, అక్కడంతా దారుణంగా ఉంది చలి.

* * *

చేతిలో ఉన్న కట్టెని దగ్గరగా ఉన్న ఆ నెగడులో పడేలా విసిరి హఠాత్తుగా మొదలుపెట్టాడు రామన్న కథ. తురతురమంటూ ఆకాశంలోకి లేచిన నిప్పు రవ్వలని మురిపెంగా చూస్తూనే. 'బండపల్లిలో పెద్ద తమ్మనదొం, భూపతిపాలెంలో చిన్న తమ్మనదొర, కుట్రవాడలో సర్దార్ పులికంట సాంబయ్య. బోడలూరులో అంబులెడి, లాగరాయిలో ద్వారబంధాల చంద్రయ్య, ఇక్కడ భూపతిపాలెం తమ్మనదొరతో పాటే లాగరాయి దగ్గర ద్వారబంధాల చంద్రయ్య పితూరీ లేవదీశాడు." చంద్రయ్య పేరు వినడమే కానీ అతడి కతేమిటో అక్కడున్న చాలా మందికి తెలియదు. అందుకే ఊపిరి బిగపట్టి మరీ వింటున్నారు. వాళ్లంతా ఒకరి తర్వాత ఒకళ్లు పోలీసోళ్ల మీద యుద్ధాలు చేస్తూనే ఉన్నారు. ఈ గొడవలన్నీ చూశాక మామూలు పోలీసులు కాదు, ఏకంగా సైన్యాన్ని రప్పించడానికి ప్రయత్నాలు మొదలైనాయి. అంతలో కృష్ణా , విశాఖ జిల్లాల నుంచి పోలీసుల బలగాలు తేవాలని నిర్ణయించారు. చాలా దూరం నుంచి పోలీసులొచ్చారు. అడివంతా చూపించడానికి పిఠాపురం సంస్థానం నుంచి ఐదొందల మందిని దింపారు. అష్టకష్టాలు పడి, ప్రజలను హింసించి మొత్తానికి పితూరీదార్ల ఆచూకీ పట్టుకున్నారు. వరసగా దొరికిపోయారు పితూరీదార్లు. ఒకడు దొర కడం, నాలుగు పేర్లు చెప్పడం... ఇలాగై పోయింది.

ముందు చంద్రయ్య అనుచరులు దొరికి పోయారు. ఒక నెలకే సాంబయ్యని పట్టుకున్నారు. ద్వారబంధాల చంద్రయ్య దుచ్చెర్తి ముఠాలో ఒక భూస్వామి. పేరున్నోడు. అప్పుడు దుచ్చెర్తి ముఠాదారు చెక్కా వెంకం దొర. ఆయన చంద్రయ్యకి ఆసరాగా ఉండేవాడు.

కానీ అది రహస్యం. చంద్రయ్య లాగరాయి నుంచి తిరుగుబాటు చేశాడు. రంప దగ్గరే యాళ్లగూరి జగ్గయ్య అనే గొప్ప వేటగాడిని తన తిరుగుబాటులో కలుపుకున్నాడు చంద్రయ్య. ఈ పితూరీ గట్టెక్కితే మూడు గ్రామాలు ఈనాంగా ఇస్తానని జగ్గయ్యకు హామీ ఇచ్చాడు చంద్రయ్య. తర్వాత జంపా పండయ్య అనే బందిపోటుని కూడా తన బలంగంలో చేర్చుకున్నాడాయన. అంతే, తెల్లోళ్లకి సాకు దొరికింది. పండయ్య నీ మనిషి కాబట్టి నువ్వు కూడా బంది పోటువే అన్నారు. చంద్రయ్య లేని సమయం చూసి అతడి ఇంటిని పోలీసులు సోదా చేశారు. చంద్రయ్యకి చాలా కోపం వచ్చింది. రెండు వందల మందిని తీసుకుని వెళ్లి అడ్డతీగల పోలీటేషన్‌కే నిప్పు పెట్టాడు. తరువాత చిన్న తమ్మనదొరతో చంద్రయ్యకి మాట కలిసింది. ఆ ఇద్దరి బలగాలు కలసిపోయాయి.

కొండోళ్ల తిరుగుబాటుకి శాపం కదా! ఒకసారి చంద్రయ్య రేకపల్లి వెళ్లాడు. తిరిగొస్తంటే చని పోయాడు. చచ్చిపోలేదు. చంపేశారు. ఎవరో కాదు, బందిపోటు పండయ్యే. చంద్రయ్య చనిపోయినా వేటగాడు జగ్గయ్య మాత్రం తిరుగుబాటు ఆపలేదు. పైగా చంద్రయ్యకు మరణం లేదనీ, ఆయన త్వరలోనే మన్యానికి తిరిగి వస్తాడని ప్రచారం చేశాడు. ఐదొందల మంది దండుతో వెళ్లి పాడేరు పోలీటేషను కొట్టాడు. ఇంక పోలీసులు తోడేళ్లలా వేటాడడం మొదలుపెట్టారు. జడ్డంగి పారిపోతే, అక్కడ ఓ తెల్లోడు కాల్చి చంపాడు." అంతా చెప్పి దీర్ఘంగా నిట్టూర్చాడు రామన్న.



* * *

నిరుడు వచ్చినప్పుడు బాస్టియన్ బాధితుల గురించి విని, వాళ్ల దుస్థితి గురించి రాసుకున్నారు డాక్టర్ మూర్తి. అప్పుడు చింతపల్లి పరిసరాలలో అవన్నీ జరిగాయి. కొంచెం దూరం. ఇప్పుడు ఆయన బస చేసిన లంబసింగి అతిథి గృహానికి దగ్గరగానే బాధితులు ఉన్నారు. అందుకే రోడ్డు సంగతులు ఒక్కొక్కటీ వింటున్న డాక్టర్ మూర్తికి మనసు నిలవ లేదు. ఒక్కసారి అక్కడికి వెళ్లి అవసరమైతే ఏమైనా

మందులు ఇవ్వాలని అనిపించింది. గెస్ట్‌హౌస్ నుంచి బయలుదేరి ఇద్దరు సహాయకులతో రోడ్డు పని జరుగుతున్న లంబసింగి, చిత్రాళ్ల గొప్పు మధ్య ఉన్న ఆ ప్రదేశం దగ్గరకు వచ్చారు డాక్టర్ మూర్తి. కొద్ది దూరంలో ఉండగానే పాట వినిపించింది –

"ఒద్దు ఒద్దు కొండల కాదు..." ఎవరిదో బలమైన గళం.

''జంబయ్ జో జోదులంగరు...'' అనేక గొంతులు అన్నాయి ముక్తకంఠంతో.

"లోపలి లంకల నట్టనడుము." మొదటి గొంతు.

"జంబయ్ జో జోదులంగరు ..." ఆ గొంతులే– ఒకేసారి లేస్తున్నాయి, ఒకేసారి ఆగిపోతున్నాయి.

దగ్గరకు పోయే కొద్దీ మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. అది 'ఆవూ పులీ' కథ. పాటగా పాడుతున్నారు.

"పాలుపట్టి వత్తునయ్యా.....!" – "జంబయ్ జో జోదులంగరు ...." "ననిలబడి అగ్గిబాసలు...." – "జంబయ్ జో జోదులంగరు ...."

"నీటిని నిలబడి నీటి బాసలు" – "జంబయ్ జో జోదులంగరు ..."

"ఇందే ఉండవో వాయుమొకం" – "జంబయ్ జో జోదులంగరు...."

"తల్లిలేని బాలవు కొడక" – "జంబయ్ జో జోదులంగరు ....."

"గంగ వొడ్డున గడ్డే మేయు తల్లిలేని బాలవు కొడకా.." – "జంబయ్ జో జోదులంగరు ........"

"కొండకింద కొనలే మేయు తల్లిలేని బాలవు కొడకా...." "జంబయ్ జో జోదులంగరు ......."

పల్లంగా ఉంది, ఆ ప్రాంతం. అరఫర్లాంగు దూరం. దాని మీద రోడ్డు నిర్మిస్తున్నారు. తెల్ల బట్టల్లో ఉన్న డాక్టర్ ఎవరో తెలియక వింతగా చూస్తున్నారు గిరిజనులు. వాళ్లకి తెలియకుండానే పాటలో వేగం తగ్గింది. పనిలో కూడా వేగం తగ్గింది.

సంతానం పిళ్లై మొదట గమనించాడు డాక్టర్ మూర్తిని. గబగబా ఎదురు వెళ్లి "వణక్కం!" అంటూ రెండు చేతులూ కట్టుకుని నిలబడ్డాడు. "బాస్టియన్ దొరగారు ఎక్కడ?" అన్నారు డాక్టర్ మూర్తి. "దొరవారు నర్సీపట్నం పూసినారు.. రేపటికల్లా వస్తరు..'' అన్నాడు అతి వినయంతో, తమిళ యాసతో. "నేను వీళ్లకి వైద్య పరీక్షలు చేయాలి. కొద్దిసేపు పంపుతారా? " అన్నారు మూర్తి. "ఇల్లే సారు! బాస్టియన్ దొర లేకుండా ఇక్కడికి ఎవరు వచ్చినా ఆయనకి రొంబ కోపం వచ్చి పూడుస్తుంది!" అన్నాడు పిళ్లై భయం నటిస్తూ. అయినా ఒక అడుగు ముందుకు వేశారు డాక్టర్ మూర్తి. "సారు సారు... మా ఉద్యోగాలు ఊడి పూడుస్తాయి...!" అన్నాడు పిళ్లై దాదాపు అడ్డం పడుతూ. "సరే, బాస్టియతోనే మాట్లాడతాను..." అనేసి విసవిసా వెనక్కి వెళ్లి పోయారు డాక్టర్ మూర్తి. దూరంగా ఉండి ఇదంతా



సంతానం పిళ్లై మొదట గమనించాడు డాక్టర్ మూర్తిని. గబగబా ఎదురు వెళ్లి "వణక్కం!" అంటూ రెండు చేతులూ కట్టుకుని నిలబడ్డాడు. "బాస్టియన్ దొరగారు ఎక్కడ?" అన్నారు డాక్టర్ మూర్తి. "దొరవారు నర్సీపట్నం పూసినారు.. రేపటికల్లా వస్తరు.." అన్నాడు అతి వినయంతో, తమిళ యాసతో. "నేను వీళ్లకి వైద్య పరీక్షలు చేయాలి. కొద్దిసేపు పంపుతారా? " అన్నారు మూర్తి.

చూస్తున్న కిష్టయ్యకి అప్పుడు గాని హైరానా తగ్గలేదు. అప్పుడే అక్కడికి వచ్చాడు మూగయ్య. "బాబూ కిష్టయ్య! నా గొంగడి ఇచ్చివా..! " దాదాపు ఏడుస్తూ అన్నాడు. "అబ్బబ్బ..!" అంటూ సాచి లెంపకాయ కొట్టాడు కిష్టయ్య. "నేను ఇచ్చినప్పుడు తీస్కో. లేకపోతే అన్నీ మూస్కుని పని చేస్కో. పదే పదే ఇసిగించావంటే చంపి పాతరేసేస్తాను ముసిలి నాకొడకా!" అంటూ పెద్ద పెద్ద అంగలతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మూగయ్య బాధను దిగమింగుకుని అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్లిపోయాడు.

* * *

గెస్ట్‌హౌస్‌కి తిరిగి వచ్చేశారు డాక్టర్ మూర్తి. ఆ వనవాసులని ఎవరూ కలుసుకోకుండా బాస్టియన్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటాడని ఆయన ఊహించ లేదు. అందుకే ఇంకొక చోటికి వెళ్లే పని పెట్టు కోకుండా చిత్రాళ్ల గొప్పుకే వెళ్లారు. నూట ముప్పయ్ మంది వరకు ఉన్నారు కాబట్టి, కొంత సమయం కూడా పడుతుంది. మనసంతా చికాకుగా ఉంది. పోనీ బాస్టియన్ పాత బాధితులను కలుసుకున్నా ప్రయోజనం ఉండేదని అనిపిస్తోంది. ఎందుకో పరదేశి ఉదంతం గుర్తుకు వచ్చింది డాక్టర్ మూర్తికి. ఎదురుగా కనిపిస్తోంది డైరీ. అప్రయత్నంగా చేతిలోకి తీసుకున్నారు. పేజీ తరువాత పేజీ చదువుకుంటూ వెళ్లారు.

గూడెం, 23-2-1921

డియర్ మన్యం డైరీ

గూడెం కొత్తవీధి సంతకి వచ్చి కలమని కబురు చేస్తే వచ్చాడతడు. దాదాపు సంవత్సరం తరువాత మళ్లీ నిన్ననే చూశాను.

క్రితంసారి చింతపల్లిలో కలిశాడు. చేతికర్ర ఉన్నా, అతడి ఊరివాడే మరో కుర్రాడు నెమ్మదిగా నడిపించుకుంటూ తీసుకువచ్చాడు. ఊరి పేరు పల్ల. పేరు పరదేశి. ఎడం మోకాలు వాపు కొంచెం తగ్గినట్టే ఉంది. మొదటిసారి వచ్చినప్పుడు ఇంత లావున వాచి ఉంది. ఒళ్లంతా దెబ్బలే. గెడ్డం కింద, ఎడం జబ్బ మీద మానుతున్న గాయాలు. మోకాలు మాత్రం కందగడ్డలా ఉంది. ఆ గాయాలన్నీ బాస్టియన్ కార ణంగా అయినవే. ఏమైందని అడిగాను. ఎలుగుబంటి తరుముకొస్తే పడిపోయానని చెప్పాడు. ఆ గాయాలు అందుకు సంబంధించినవి కావని తెలుస్తూనే ఉంది. నిజం చెప్పవయ్యా ఫర్వాలేదు. నేను డాక్టర్ని కదా అని రెండుసార్లు అనునయంగా మాట్లాడేసరికి బావురుమన్నాడు పాపం.. పరదేశి.– రోడ్డు పనికి వెళ్లకుండా తప్పించుకున్నందుకు బాస్టియన్, ఓవర్సీ యర్ సంతానం, బంట్రోతు కిష్టయ్య కలిసి చేసిన దాడి ఫలితమే ఆ గాయాలు. అడవి జంతువులకు మించిన క్రూరత్వం ఆ గాయాల్లో కనిపిస్తోంది. రోడ్డు పనినుంచి తప్పించుకుంటూ చాలాకాలం గడిపినా, ఒకసారి హఠాత్తుగా కొండసంతలో దొరికిపోయాడట పరదేశి. ఇలాంటి వాళ్ల కోసమే మాటు వేశారట అక్కడ ఆ ముగ్గురు. కొండ సంతలో పరదేశి మీద జరిగిన దాడి గురించి, అతడిని తీసుకొచ్చిన ఆ కుర్రాడే వర్ణించి చెప్పాడు.'ఒరేయ్ పరదేశి ఆగరా! బాస్టియన్ దొర పిలుస్తున్నాడు ఇట్రా' అంటూనే జుట్టు పట్టుకుని లాక్కుపోయాడట ద్వారం కిష్టయ్య. కొండసంత గ్రామంలో సంత రోజు వచ్చిన పోలీ సులు, అధికారులు కూర్చోవడానికి కట్టిన చిన్న పాక దగ్గరకి తీసుకువెళ్లాడు. అప్పుడే గుర్రం ఎక్కికూర్చు న్నాడు బాస్టియన్. ఎక్కడికో బయలుదేరబోతున్నాడు. తీసికెళ్లి అతడి ముందు నిలబెట్టారు పరదేశిని. అక్కడ నుంచి మొదలైంది హింస. గుర్రం మీద నుంచే బూటుకాలితో బలం కొద్దీ తన్నాడు బాస్టియన్. కళ్లు బైర్లు కమ్మాయి పరదేశికి. అంతలోనే మరో బూటు కాలితో పిరుదుల మీద తన్నాడు సంతానం పిళ్లై. ఆ దగ్గరగా ఉన్న దుకాణాల దగ్గరనుంచి కొండ వాళ్లంతా పారిపోతున్నారు ఈ ఉదంతంతో. అవే బూతులు, అటు ఏడు తరాల ఆడవాళ్ల, ఇటు ఏడు తరాల ఆడవాళ్ల మానాలని భంగపరుస్తున్నాడు బాస్టి యన్. 'ఎక్కడికి పారిపోతావ్ రా! నీయమ్మా... రోడ్డు పనికి రాకుండా తప్పించుకుంటావురా! ఇప్పుడు తప్పించుకో... నా కొడకా!' బాస్టియన్ గుర్రాన్ని కొట్టే కమ్చీతో కొడుతూనే ఉన్నాడు. ఈ సంతానం పిళ్లై బూటు చుట్టూ ఉన్న రేకు ఊడిపోయి దాని మేకులు మాత్రం కొద్దికొద్దిగా బయటకి వచ్చి ఉన్నాయి. అతడు తన్నుతుంటే శరీరం చీలుకుపోతోంది.

**(ఇంకా ఉంది)**



నిజాలకు మసిపూసి మారేడు కాయ చేసి దానిని పరమ సత్యంగా సమాజాన్ని నమ్మించే ప్రక్రియకు కమ్యూనిస్టులు పెట్టింది పేరు. అభ్యుదయం, ఉద్యమం పేరిట దారుణాలు చేయడం, వాటిని వక్రీకరించి తమ క్షీణ భావజాలాన్ని నెమ్మదిగా మనపై రుద్దడంలో సంపర పంపర మేధావులు, నిష్ణాతులు ఇటీవలి కాలంలో సినిమా మీడియాను దుర్వినియోగం చేస్తూ యువకులను తప్పుదోవ పట్టించడం, దానికి 'మేతావులు' వంత పాడటం ఎక్కువైంది. నిజామాబాద్ జిల్లాలో అప్పటి పీపుల్స్‌వార్ ప్రస్తుత మావోయిస్టు పార్టీ నాయకుడు శంకర్ చేతిలో అన్యాయంగా బలైపోయిన 'సరళ' కథ ఆధారంగా విరాటపర్వం సినిమా తీసిన విషయం తెలిసిందే. అమాయకురాలైన బాలికను దారుణంగా చంపిన నక్సలైట్లను గ్లోరిఫై చేసిన దర్శక శిఖామణిని వామపక్షీయులు పొగుడుతున్నారు. ఖమ్మం జిల్లా సరళను పీపుల్స్ వార్ ఎలా చంపిందీ అప్పట్లో ఆంధ్రజ్యోతిలో వార్తలు వచ్చాయి.

# తుపాకీ గొట్టంలో 'వేణు'గానమా?

ప్రేమ ఒక దైవీభావన. తెలుగు సినిమాలలో హైస్కూలు విద్యార్థుల మధ్య చూపించే వెర్రిచూపులు, మనవరాళ్ళ వయసు ఆడపిల్లలను 'కుమ్మేసే' చిందులు ప్రేమ కాదు. ప్రజలను హింసించి రక్తపుటేర్లు పారించే విప్లవాన్ని ప్రేమతో ముడిపెట్టి మన చెవిలో పువ్వులు పెట్టిన 'వేణు'ను పొగిడే మేధావుల దివాళా కోరుతనం చూస్తే ఆశ్చర్యమేస్తున్నది.

నక్సలైట్లు ప్రజలను అణచేరా? అని ఆశ్చర్యపోయే నేటితరం యువతకు తెలుగు పల్లెల కన్నీటి కథలు తెలియవు. 1980–1990లో 'జాగృతి' ప్రచురించిన



సరళ

నక్సలైట్లు కథా కమామీషును ఒప్పుకోకున్నా, జీవితాంతం నక్సలైట్ ఉద్యమానికి రక్షణ కవచంలా నిలిచిన పౌరహక్కుల నాయకుడు బాలగోపాల్ 'చీకటి కోణాలు' అనే వ్యాసాన్ని రాశారు. అందులో ఈ విప్లవవీరులు సాగించిన దారుణ మారణకాండను వివరంగా ప్రస్తావించారు.

'ఆయుధాలతో సమాజంపై వ్యక్తిగత ఆధిపత్యం నెలకొల్పడం ఫ్యాక్షనిస్టుల లక్షణం. ఆయుధాలతో సమాజంపై రాజకీయ ఆధిపత్యం నెలకొల్పడం నక్సలైట్లపై పార్టీల విప్లవ వ్యూహం'. సాయుధ పోరాటం పేరిట ఏ గిరిజన పల్లెలో, ఏ పేద గుడిసెలో ఏమి అరాచకాలు చేశారో సోదాహరణంగా రాశారు.

ఆమ్నెస్టి ఇంటర్నేషనల్‌వారి టూన్యకాన్ఫరెన్స్‌లో ఆంధ్ర నక్సలైట్లకు, దక్షిణ అమెరికా షైనింగ్ పాల్‌ను ఖండించవలసి వచ్చింది.

వర్గశత్రువు నెత్తురులో చేతులు ముంచినవాడే విప్లవకారి అనే ప్రాథమిక భావజాలాన్ని రొమాంటిక్ చేసి తిరిగి మన మెయిన్ స్ట్రీమ్‌లోనికి వచ్చేందుకు పన్నిన కుట్రలో భాగమే విరాటపర్వం.

అంతకుముందు జార్జిరెడ్డి సినిమాలు, అబద్ధాలతో అందమైన చిత్రాలను నిర్మించారు. అప్పటి మంత్రి పి.వి.నరసింహారావు, జైపాల్ రెడ్డిల మధ్య జరిగిన ఆధిపత్య పోరులో జైపాల్‌రెడ్డి తరఫు చిన్నపాటి రౌడీ జార్జిరెడ్డి. అతను కనపడిన ప్రతివాడిపై పోట్లాడటం ఒక అలవాటు. రజాకార్లను ఎదురించిన హైదరాబాద్ పాతబస్తీ బి.సి.యువకులపై ఆధిపత్య దురహంకారంతో పదేపదే దాడులు చేసిన జార్జిరెడ్డి ఒక ఘర్షణలో చనిపోయాడు. అతడిని ఒక ఐకాన్ చేయాలన్న తపన ఇటీవల బయలుదేరింది.

అప్పట్లో పి.డి.ఎస్.యు, ఆర్.ఎస్.యు. వంటి విప్లవ సంస్థలు లేవు. అతడు జైపాల్‌రెడ్డి చేతిలో ఒక చురకత్తి. కాంగ్రెస్ వర్గాల ఘర్షణల మధ్య అతడిని వాడుకున్నారు. హింసను, హింసోన్మాదాన్ని గ్లోరిఫై చేసి దానిని గతి తార్కిక భౌతికవాదం (dialictied materialism) ఎరుపు రంగుటద్దాలలో చూపించటం ఒక పద్ధతిగా చేస్తున్నారు.

నక్సలిజం పేరిట సాగిన మారణకాండను మరిపింప చేసి నేటి యువతకు అబద్ధాలు చెప్పిస్తున్నారు. ఏమో!

నేటి తెలంగాణ సర్కార్ రజాకార్లకు దాసోహమన్నట్లుగా రాకాసి రాడికల్స్‌ను నెత్తికెక్కించుకుంటుందా?

**యథార్థవాది**

**(విరాటపర్వం చిత్ర సమీక్ష పే. 50లో)**





# రాష్ట్రపతి అభ్యర్థి

భారత 16వ రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం కావడంతో రాజకీయ పార్టీల్లో సహజంగానే హడావిడి మొదలైంది. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ఏకగ్రీవం కోసం యత్నిస్తున్నప్పటికీ, తమలో తమకే ఐక్యతలేని విపక్షాలు అందుకు సుముఖంగా లేవు. ఈ నేపథ్యంలోనే తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో ఢిల్లీలో విపక్షాల సమావేశం జరిగింది. కానీ అందులో విపక్షాల ఉమ్మడి అభ్యర్థి ఎవరనే విషయంలో స్పష్టత రాలేదు.

**ఎవరి ఎజెండా వారిదే**

దేశంలో విపక్షాల పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. అంపశయ్యపై ఉన్న కాంగ్రెస్‌కు నామావశిష్ట నాయకుడి స్థాయినుంచి రాహుల్ గాంధీ ఎదగడంలేదు. ఇక ప్రాంతీయ పార్టీల విషయానికి వస్తే ఎవరి ఎజెండా వారిది. సమావేశాలు ఏర్పాటు చేసుకుంటే అంతా మాట్లాడతారు, ఎవరి మాట ఎవరూ వినరు. ఏకాభిప్రాయం 'గగనకుసుమం'. ఒక్కమాటలో చెప్పాలంటే వీరి ఐక్యత 'రోకలిని తలకు చుట్టుకున్న' చందం. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జూన్ 15న ఢిల్లీలో నిర్వహించిన విపక్ష నేతల సమావేశం ఇందుకు గొప్ప ఉదాహరణ.

ముందుగా ఆమె కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సహా 22 మంది విపక్ష నేతలకు లేఖలు రాశారు. పురిట్లో సంధికొట్టినట్టు విభేదాలు 'లేఖ' స్థాయిలోనే బయటపడ్డాయి. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ఎన్‌సీపీ, డీఎంకే, ఆర్‌జేడీలతో సహా 17 పార్టీల నేతలు హాజరు కాగా, ఆమ్‌ఆద్మీ, తెలంగాణ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్ పార్టీలు గైర్హాజరయ్యాయి. భాజపాకు వ్యతిరేకంగా కాంగ్రెస్సేతర ఫ్రంట్ ఏర్పాటుపై తమ సొంత ఎజెండాపై ముందుకెళుతున్న తృణమూల్ కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్రసమితి, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య ఏకాభిప్రాయం ఉంటుందని భావించడానికి మించిన అమాయకత్వం మరోటి ఉండదు. ఇక సీపీఎం, సీపీఐలకు చెందిన అగ్రనేతలు ఈ సమావేశానికి హాజరుకాలేదు. సీపీఎం రాజ్యసభ నేత ఎలామరమ్ కరీం మాత్రం హాజరయ్యారు. విచిత్రమేమంటే, అంతకుముందు సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, తృణమూల్ అధినేత్రికి లేఖ రాస్తూ 'ఇటువంటి సమావేశాలు నిర్వహించడానికి ముందు సహచర పార్టీలతో సంప్రదింపులు జరిపి అత్యధిక సంఖ్యలో పార్టీలు పాల్గొనే అవకాశం ఇవ్వాలి. కానీ మీరు ఏకపక్షంగా తేదీని తెలుపుతూ లేఖ రాసారు. అదీకాకుండా సమావేశానికి కేవలం మూడురోజుల ముందే లేఖ అందింది' అని పేర్కొన్నారు.



జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

గెలవడం సాధ్యంకాదని ఖాయంగా తెలిసినప్పుడు, పోటీలో నిలబడి పరువు పోగొట్టుకోవడం ఎందుకు అనుకున్నారో ఏమో శరద్‌పవార్ విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉండటానికి అంగీకరించ లేదు. 2017లో కూడా విపక్షాల నుంచి వచ్చిన ఇదే ప్రతిపాదనను తిరస్కరించడం గమనార్హం. అకాలీదళ్ ఈ సమావేశానికి హాజరుకాబోనని ముందే కుండబద్దలు కొట్టింది. ఇక తనకు ఆహ్వానమే అందలేదని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఏఎన్ఐ వార్తాసంస్థకు చెప్పారు. అంతేకాదు ఒకవేళ ఆహ్వానం అందినా కాంగ్రెస్ ఉన్న నేపథ్యంలో తాను ఆ సమావేశానికి హాజరయ్యే వాడిని కాదని కూడా స్పష్టం చేశారు. ఢిల్లీ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన విపక్షాలు ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న అభిప్రాయానికి మాత్రం వచ్చాయి. శరద్‌పవార్ పోటీకి అంగీకరించని నేపథ్యంలో గోపాలకృష్ణ గాంధీ, ఫరూక్ అబ్దుల్లా పేర్లను మమతా బెనర్జీ తెరమీదకు తెచ్చినట్టు తెలుస్తోంది. ఫరూక్ అబ్దుల్లా కాలంలోనే కశ్మీరులో హిందువులపై విపరీతంగా దాడులు జరిగాయి. ఉగ్రవాదులు కశ్మీరీ పండిట్లపై అత్యాచారాలు, హింసకు పాల్పడటమే కాకుండా, వారు రాష్ట్రం విడిచి పారిపోయేలా చేసింది ఈయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే. మమతా బెనర్జీ ఆయన పేరును ప్రతిపాదించినట్టు వచ్చిన వార్తలు నిజమైతే, ఆమె నైజాన్ని తెలుసుకోవడానికి ఇంతకంటే గొప్ప ఉదాహరణ మరొకటి ఉండదు. అయితే కొన్ని పార్టీలు గోపాలకృష్ణ గాంధీ పట్ల సుముఖత వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆయన మహాత్మాగాంధీ, చక్రవర్తి రాజగోపాలాచారి మనుమడు. ఈ మేరకు ఆయన్ను కొందరు విపక్ష నేతలు కలిసినట్టు సమాచారం. ఇదిలా ఉండగా కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా పేరు కూడా వినిపిస్తోంది. ఈయన గతంలో బీజేపీలో ఉండి తర్వాత తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. ఇక కాంగ్రెస్‌కు చెందిన అత్యంత సీనియర్ నాయకుడు గులాం నబీఆజాద్ పేరు కూడా వినిపిస్తోంది. ఉమ్మడి అభ్యర్థి అవసరమేనని విపక్షాలు చిలుక పలుకులు పలికినా, ఎవరి స్వార్థం వారిదే, ఎవరి ఎజెండా వారిదే. అవకాశవాదమే వీరి పరమావధి. అసలు గెలిచే అవకాశమే లేని అభ్యర్థి ఎంపికలో కూడా తలలు కూడకపోవడం మన విపక్షాల విలక్షణత! ఈ సమావేశంలో సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్, ఆర్‌ఎస్‌పీ, శివసేన, ఎన్‌సీపీ, ఆర్‌జేడీ, ఎస్పీ, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, జేడీ(ఎస్), డీఎంకే, ఆర్‌ఎల్‌డీ, ఐయూఎంఎల్, జేఎంఎం పార్టీలు పాల్గొన్నాయి.

**ఏకగ్రీవం సాధ్యమేనా?**

రాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు విపక్షాలతో చర్చలు జరిపే బాధ్యతను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు భాజపా అప్పగించింది. ప్రస్తుతం ఈ ఇద్దరు సీనియర్ నేతలు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో, కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ భాగస్వామ్య పక్షాలతో చర్చలు కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవమైంది కేవలం రెండు సందర్భాల్లోనే. 1950లో దేశ తొలి రాష్ట్రపతి




# కావలెను!

బాబూ రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, 1977లో రాష్ట్రపతి పదవికి పోటీచేసిన 36 మంది నామినేషన్లు తిరస్కరణకు గురికావడంతో నీలం సంజీవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం విపక్షాలు ఉమ్మడి అభ్యర్థిని బరిలో దించాలన్న కృతనిశ్చయంతో ఉండటంతో ఏకగ్రీవం సాధ్యమవడం దాదాపు అసాధ్యమే. అయితే ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడిని భాజపా రాష్ట్రపతి పదవికి ప్రతిపాదిస్తే ఏకగ్రీవానికి అవకాశాలుండవచ్చు. ఎందుకంటే ఆయనకు సొంత పార్టీతో పాటు ఇతర పార్టీల నేతలతోనూ సత్సంబంధాలున్నాయి. కానీ అభ్యర్థి ఎంపికలో ఎన్నో అంశాలు ప్రాధాన్యం వహిస్తాయి కాబట్టి ఇది ఒక కోణం మాత్రమే కాగలదు.

ప్రస్తుతం లోక్‌సభ, రాజ్యసభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీలను పరిశీలిస్తే భాజపా సంఖ్యాపరంగా బలంగా ఉంది. దీంతో ఆ పార్టీ ప్రతిపాదించే అభ్యర్థికే విజయావకాశాలు ఎక్కువన్నది వేరే చెప్పాల్సిన అవసరం లేదు. ఎన్డీయే కూటమి మెజారిటీకి చేరువలో ఉండటంతో బిజూ జనతాదళ్ (ఒడిశా), వైఎస్ఆర్ కాంగ్రెస్ (ఏపీ)ల వైఖరి ఎలా ఉంటుందన్న దానిపై దృష్టి కేంద్రీకృతమైంది. ఈ రెండు పార్టీల మద్దతుంటే ఎన్డీయే అభ్యర్థి రాష్ట్రపతి కాగలరు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌లు ఇటీవల న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. ఏం చర్చించారన్న వివరాలు బయటకు తెలియనప్పటికీ, వీరు కేంద్రానికి వ్యతిరేకంగా వ్యవహరించడంలేదు. 2017లో రామ్‌నాథ్ కోవింద్ అభ్యర్థిత్వానికీ మద్దతిచ్చారు. ప్రస్తుతం భాజపా నేతృత్వంలోని ఎన్డీయేకు మెజార్టీ కోసం 13 వేల ఓట్లు అవసరం. వైఎస్ఆర్‌సీపీకి ఉన్న ఓట్ల విలువ 43 వేలు. ఆ పార్టీ మద్దతిస్తే ఎన్డీయే అభ్యర్థి గెలుపు ఖాయం.

**ఎవరిని వరిస్తుంది?**

రాబోయే ఎన్నికల దృష్ట్యా గుజరాత్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో గిరిజనుల ఓట్లు కీలకమన్న సంగతిని భాజపా గుర్తించింది. ఇప్పటివరకు రాష్ట్రపతి పదవికి ఆ సామాజిక వర్గం నుంచి ఎవరూ ఎన్నిక కాలేదు. ఈ నేపథ్యంలో జార్ఖండ్ మాజీ గవర్నర్ ద్రౌపది ముర్ము పేరు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈమెను అభ్యర్థిగా నిలబెడితే, ఇటు గిరిజనులను ఆకట్టుకోవడంతోపాటు ఒక మహిళను అత్యున్నత రాజ్యాంగ పదవికి ఎంపిక చేసినట్టూ కాగలదన్న అభిప్రాయలు బీజేపీలో ఉన్నాయి. ఇదే సమయంలో కేరళ గవర్నర్ ఆరీఫ్ మహమ్మద్ ఖాన్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు చెబుతున్నారు. ఈయన గొప్ప విద్యావంతుడు మాత్రమే కాదు, ఇస్లామిక్ ప్రపంచంలో ఎంతోమందికి బాగా తెలిసినవాడు. రాజీవ్‌గాంధీ మంత్రివర్గంలో స్థానం సంపాదించినప్పటికీ షాబానో కేసు నేపథ్యంలో పదవికి రాజీనామా చేశారు. తర్వాత వీపీ సింగ్ మంత్రివర్గంలో కూడా పనిచేశారు. వచ్చేవారం పార్లమెంటరీ బోర్డు సమావేశంలో పార్టీ అభ్యర్థి ఖరారయ్యే అవకాశముంది. నరేంద్ర మోదీ, అమిత్ షా చివరివరకూ ఏ విషయాన్ని బయటపెట్టరు కాబట్టి ఈ విషయంలో చివరిదాకా సస్పెన్స్ తప్పేలా లేదు.

**ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు**

పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన సభ్యులు, నేషనల్ కేపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరితో సహా దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు చెందిన ఎమ్మెల్యేలు రాష్ట్రపతిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజీలో సభ్యులు. లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీల్లో నామినేటెడ్ సభ్యులకు ఓటుహక్కు ఉండదు. పార్లమెంట్‌లోని ఒక గదిలో రాష్ట్ర అసెంబ్లీలకు చెందిన సెక్రటేరియట్ భవనంలో ఎన్నిక జరుగుతుంది. బ్యాలెట్ పేపర్లను రెండు రంగుల్లో ముద్రిస్తారు. ఆకుపచ్చనివి ఎంపీల కోసం. గులాబీ రంగులోవి ఎమ్మెల్యేల కోసం. తొలి ప్రాధాన్య ఓటు తప్పనిసరి. రెండో ప్రాధాన్య ఓటు ఐచ్ఛికం. ఓటింగ్‌లో పాల్గొనే ఎలక్టోరల్ సభ్యులకు పార్టీ విప్‌లు వర్తించవు. వారి అభీష్టం మేరకు నచ్చిన అభ్యర్థికి ఓటు చేయవచ్చు. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా లోక్‌సభ సెక్రటరీ జనరల్ లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్ వ్యవహరిస్తారు. అయితే ఇది రొటేషన్ ప్రాతిపదికన జరుగుతున్న నేపథ్యంలో, 2022 ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు. రాష్ట్రపతి పదవికి పోటీచేసే అభ్యర్థిని 50 మంది ఎంపీలు ప్రతిపాదించగా, మరో 50 మంది అందుకు మద్దతు తెలపాలన్న నిబంధనను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో 1997 నుంచి అధికార పక్షం నుంచి ఒకరు, విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా మరొకరు మాత్రమే పోటీలో నిలుస్తున్నారు.

ఈ ఎన్నికలో దేశవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు కలిసి మొత్తం 4,809 మంది ఎలక్టోరల్ సభ్యులు నూతన రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. 2017లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలో రామ్‌నాథ్ కోవింద్ ప్రతిపక్షాల ఉమ్మడి ప్రత్యర్థి మీరాకుమార్‌పై విజయం సాధించారు. అప్పట్లో ఆయనకు 7,02,000 ఓట్లు పోల్ కాగా, మీరాకుమార్‌కు 3,67,000 ఓట్లు వచ్చాయి. జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ లేకపోవడంతో ఈసారి ఎన్నికల్లో ఒక్కొక్క ఎంపీ ఓటు విలువ 708 నుంచి 700కు పడిపోయిందని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఈ ఓటు విలువ 1974లో అత్యధికంగా, అంటే 723గా నమోదైంది. అంటే 1971 జనగణన ప్రాతిపదికన ఈ ఓట్ల సంఖ్యను లెక్క కట్టారు. కాగా 1977లో ఈ ఓటు విలువ 702కు పడిపోగా 1997 ఎన్నికల నుంచి 708గా కొనసాగుతోంది. ప్రస్తుతం మొత్తం ఎంపీల సంఖ్య 776 కాగా వీరి మొత్తం ఓట్ల విలువ 5,43,200. అన్ని రాష్ట్రాలకు చెందిన ఎమ్మెల్యేల సంఖ్య 4,033 కాగా, వీరి మొత్తం ఓట్ల విలువ 5,43,231. మొత్తం ఎంపీలు, ఎమ్మెల్యేల సంఖ్య 4809 కాగా మొత్తం ఓట్ల విలువ 10,86,431. ఎంపీల ఓటు విలువ సమానంగా ఉండగా, ఎమ్మెల్యే ఓటు విలువ రాష్ట్రాన్ని బట్టి మారుతుంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే ఓటు విలువ 208 కాగా, 176తో జార్ఖండ్, తమిళనాడు రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. మహారాష్ట్ర ఎమ్మెల్యే ఓటువిలువ 175. ఆంధ్రప్రదేశ్, ఒడిశాల్లో వైఎస్ఆర్‌సీపీ, బీజేడీలకు అత్యధిక మెజారిటీలు ఉండటంతో ఈ పార్టీలకు చెందిన ఒక్కొక్క ఎమ్మెల్యే ఓటు విలువ 159, 149 చొప్పున ఉన్నాయి. ప్రస్తుత ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీయేకు ఉన్న ఓట్లు సుమారు 5.6 లక్షలు. కాబట్టి ఎన్డీయే గెలుపు నల్లేరు మీద నడక చందమే! ★

**ప్రస్తుతం లోక్‌సభ, రాజ్యసభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీలను పరిశీలిస్తే భాజపా సంఖ్యాపరంగా బలంగా ఉంది. దీంతో ఆ పార్టీ ప్రతిపాదించే అభ్యర్థికే విజయావకాశాలు ఎక్కువన్నది వేరే చెప్పాల్సిన అవసరం లేదు. ఎన్డీయే కూటమి మెజారిటీకి చేరువలో ఉండటంతో బిజూ జనతాదళ్ (ఒడిశా), వైఎస్ఆర్ కాంగ్రెస్ (ఏపీ)ల వైఖరి ఎలా ఉంటుందన్న దానిపై దృష్టి కేంద్రీకృతమైంది. ఈ రెండు పార్టీల మద్దతుంటే ఎన్డీయే అభ్యర్థి రాష్ట్రపతి కాగలరు.**



# విశ్వదేవుని

'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే'.. (దివ్య రథంపై ఊరేగుతున్న విష్ణువును దర్శించుకున్న వారికి పునర్జన్మ ఉండదు) అని ఆర్యోక్తి. ప్రపంచ వైష్ణవ క్షేత్రాలలో ఒకటైన పూరీ రథయాత్రకు గల వైభవం మరెక్కడ కనిపించదు. ఈ దృశ్యాన్ని వీక్షించడాన్ని భక్తులు పూర్వజన్మ సుకృతంగా, నేత్రోత్సవంగా భావిస్తారు. 'ఎంత మాత్రమున ఎవ్వరు దలచిన అంత మాత్రమే నీవు...' అన్నారు తాళ్లపాక అన్నమాచార్యులు తిరుమలేశుని కీర్తిస్తూ. అది పూరీనాథుడికీ అన్వయిస్తుంది. శైవులు శివుడిగా, శాక్తేయులు భైరవుడిగా, బౌద్ధులు బుద్ధునిగా, జైనులు 'అర్హ్వర్త'గా అర్చిస్తారు. శంకర భగవత్పాదులు, భగవద్రామానుజులు తదితర మహనీయులు స్వామిని సేవించి, మఠాలు స్థాపించారు. సిక్కు గురువు గురునానక్ ఈ క్షేత్రాన్ని సందర్శించారు. 'గీత గోవిందం' ప్రభవించిన పుణ్యస్థలి..

పురుషోత్తమపురిగా పేరొందిన పూరీ క్షేత్రానికి శ్రీక్షేత్రం, నీలాచలం, నీలాద్రి, శంఖక్షేత్రం అనే పేర్లూ ఉన్నాయి. 'పూరీ' అనే పదానికి 'పూరించేది' అర్థం అని చెబుతారు. సోదరి సుభద్ర సమేతంగా బలభద్ర జగన్నాథ మూర్తులు అధిష్ఠించే పీఠాన్ని 'రత్నపీఠం/ శ్రీపీఠం' అంటారు. జగన్నాథుడిని దారుబ్రహ్మ అంటారు. పెద్దకళ్లు కలిగి, చెవులు,పెదవులు, చేతులు, కాళ్లు లేకుండా చెట్టు కాండానికి పసుపు, కుంకుమ అలంకరించినట్లుండే రూపం. కలపతో రూపొందే మూర్తి కనుక 'ప్రకృతి దేవుడు' అనీ వ్యవహరిస్తారు.

పూరీ రథయాత్రకు సంబంధించి రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. బలరామకృష్ణులు తమ మేనమామ కంసవధకు బయలుదేరిన ఘట్టాన్ని స్మరించుకుంటూ ఈ రథయాత్ర నిర్వహిస్తారని ఒక కథనం కాగా, ద్వారకకు వెళ్లాలన్న సోదరి సుభద్ర కోరికను తీర్చేందుకు అన్నదమ్ములు ఇలా పయన మయ్యారని మరో కథ ప్రచారంలో ఉంది. పైగా ఆమె వారికి అపురూప సోదరి. అందుకే కాబోలు, ముందు పెద్దన్న రథం 'తాళధ్వజం' నదుస్తుంటే దాని వెనుక సోదరి రథం పద్మధ్వజం', దానిని చిన్నన్న జగన్నాథ తేరు సు'భద్రం'గా అనుసరిస్తుంది. మరో కథనం ప్రకారం, జగన్నాథ ఆలయం నిర్మాత, ఇంద్ర ద్యుమ్న మహారాజు భార్య గుడించాదేవి ప్రధానా లయానికి కొంతదూరంలో మందిరం నిర్మించారు. బలభద్ర, సుభద్ర, జగన్నాథులు వార్షిక రథయాత్ర సందర్భంగా ఆ మందిరంలో ఆతిథ్యం తీసుకోవా లన్నది ఆమె అభిమతంగా చెబుతారు. నాటి నుంచి ఆ సంప్రదాయం కొనసాగుతోంది. మొత్తం మీద లోకపాలకుడే పాలితలు సముఖానికి వస్తున్నాడు.

ఇతర క్షేత్రాలలో ఊరేగింపు సేవలో ఏటా ఒకే రథాన్ని ఉపయోగించడం, దేవదేవేరులను అందు లోనే ఆశీనులను చేయడం సాధారణం. కానీ పూరీలో అందుకు భిన్నంగా ఏటికేడాది విడివిడిగా కొత్త రథాలు చేయిస్తారు. పూరీ సంస్థానాధీశుడి ఆనతి ప్రకారం బలరామ,సుభద్ర, జగన్నాథ రథాల తయారీ ప్రక్రియ వైశాఖ బహుళ విదియ నాడు మొదలై ఆషాఢ శుక్ల పాడ్యమి నాటికి పూర్తవుతుంది. తయారీకి ఎంపిక చేసిన వృక్షాలను 1072 ముక్కలుగా చేసి వాటిని రథాల తయారీకి అనువుగా వాటిని తిరిగి 2188 ఖండాలుగా చేసి బలరామ రథం తయారీకి 763 భాగాలు, సుభద్ర రథానికి 593, జగన్నాథరథం నిర్మాణానికి 832 వృక్ష కాండలను వినియోగిస్తారు.

మూడు విగ్రహాలను రథాలపై ఆశీనులను చేసే వేడుకను 'పహాండీ' అంటారు. ఈ విగ్రహాలను సవరతెగ రాజు విశ్వావసు వారసులు మాత్రమే రథాలపైకి చేరుస్తారు. విశ్వావసు రాజు ఇంద్ర్యుమ్న మహారాజుకు ముందే జగన్నాథుడిని నీలమాధవ స్వామి రూపంలో అర్చించాడని ఐతిహ్యం.

రథయాత్ర ఆరంభానికి ముందు పూరీ సంస్థానా ధీశులు బంగారు చీపురుతో స్వామి ముంగిట శుభ్ర పరచడం (చెరా పహారా) 'కోటికి పడగెత్తిన ధనవం తుడు నీ గుడి ముంగిట సామాన్యుడు' అన్న కవివాక్కు నిజమనిపిస్తుంది. ఈ ప్రక్రియ అనంతరం జగన్నాథ రథం మీద ఉండే ప్రధాన పండాల అనుమతి మేరకు కస్తూరి హారతి ఇచ్చి 'జై జగన్నాథా...' అంటూ పెద్ద పెట్టున నినదిస్తూ రథం తాళ్లు లాగుతారు. రథం కదిలే సమయంలో శంఖారావం, ఘంటారావం చేస్తారు. తేరు పురోగమించడమే తప్ప తిరోగమనం ఉండదు. ఆ విశిష్టతనే మహాకవి శ్రీశ్రీ 'వస్తున్నాయ్ వస్తున్నాయ్ జగన్నాథ చక్రాలొస్తున్నాయ్' అని ఉపమానంగా కవిత అల్లి ఉంటారని విశ్లేషకులు అంటారు. ప్రధాన ఆలయం వద్ద ప్రారంభమయ్యే రథయాత్ర మూడు మైళ్ల దూరంలోని 'గుడించా' ఆలయానికి చేరు కుంటుంది. వారం రోజుల పాటు అక్కడే విడిది చేసిన తరువాత రథయాత్ర దశమి నాడు ప్రధాన ఆలయానికి తిరుగు ప్రయాణమవుతుంది. ఆ మరునాడు స్వామి వారిని బంగారు ఆభరణాలతో



## జూలై 1 జగన్నాథ రథయాత్ర



# విశేష రథయాత్ర

అలంకరించి దర్శనానికి అనుమతిస్తారు.

**శ్రీక్షేత్రం విశిష్టతలు.**

మానవళి వరప్రసాదంగా ఆధ్యాత్మికవేత్తలు అభివర్ణించే ఈ క్షేత్రం మహిమలకు, రహస్యాలకు నిలయంగా చెబుతారు. ఆలయ శిఖరంపై 'పతిత పావన' పతాకాన్ని ప్రతి నిత్యం మారుస్తారు. ఎర్రని గుర్తుతో గల ఈ పతాకం గాలికి వ్యతిరేక దిశలో కదులుతుంటుంది. గోపురంపై నీలచక్రాన్ని (సుదర్శనం) ఎటునుంచి చూచినా అది మనవైపే చూస్తున్నట్లు అనిపిస్తుంది. గోపురంపై పక్షి సంచారం కనిపించదు. సూర్యోదయాస్తమాల సమయంలో ఆలయం గోపురం నీడ కనిపించకపోవడం మరో విశేషం. పగటివేళ సముద్రంపై నుంచి భూమికి, సాయంత్రాలు భూమి నుంచి సముద్రానికి గాలి వీచడం సహజం కాగా, జగన్నాథ క్షేత్రంలో వాతావరణం అందుకు భిన్నంగా ఉంటుంది. ఆలయానికి అత్యంత సమీపంలోనే సముద్రం ఉన్నా ఆలయం లోపలికి సాగరఘోష వినిపించదు.

మూలవిరాట్ ఆలయంలో ఉంటే ఉత్సవ మూర్తులు తిరువీధులకు వెళ్లడం ఇతర క్షేత్రాల సంప్రదాయం కాగా, మూలమూర్తులనే ఊరేగించడం ఈ క్షేత్రంలో అసాధారణాంశం. ఇతర క్షేత్రాలలో తిరువీధులకు వెళ్లిన దేవదేవేరులు వెంటనే ఆలయానికి చేరుకుంటే, సోదరి, సోదరద్వయం రోజుల తరబడి ఆలయం వెలుపల 'గుడించా' అతిథి గృహం'లో సేదదీరడం మరో ప్రత్యేకత.

స్వామికి వివిధ రకాల ఆభరణాలతో నిత్యోత్సవం నిర్వహించినా, ఏటా నాలుగు సందర్భాలలో మాత్రమే నిండుగా ఆభరణాలు అలంకరిస్తారు. రథయాత్ర (ఆషాఢ శుక్ల విదియ), విజయదశమి, కార్తిక పౌర్ణమి, ఫాల్గుణ పౌర్ణమి నాడు పెద్ద ఎత్తున నగలు అలంకరిస్తారు. దానిని 'సునావేష' అంటారు.

**ప్రసాదం విశిష్టత**

శ్రీమహావిష్ణువు రామేశ్వరంలో స్నానసంధ్యాదులు ముగించుకుని, బదరీనాథ్‌లో అల్పాహారం, పూరీలో భోజనం చేసి ద్వారకలో విశ్రమిస్తారని ప్రతీతి. పూరీనాథుడు అలంకారాల కంటే భోజన ప్రియుడు. ఆయనకు వివిధ భోగాల పేరుతో రోజుకు 64 రకాల పిండి ప్రసాదాలు తయారుచేస్తారు. అందుకు మట్టి కుండలు (మృణ్మయపాత్ర) వాడతారు. ఒకసారి ఉపయోగించిన మృణ్మయ పాత్రను మరోసారి వాడరు. ఒకదానిపై ఒకటిగా ఏడింటిని అమర్చి కట్టెల పొయ్యిపైనే ప్రసాదాలు తయారు చేస్తారు. స్వామి వారికి నివేదనకు ముందు సీదాసాదాగా ఉంటే ప్రసాదం, ఆరగింపు తరువాత సువాసన భరితంగా ఉండడం విశేషం. లక్ష్మీదేవి స్వయంగా వంటకాలను పర్యవేక్షిస్తారని భక్తుల విశ్వాసం. ఒకేసారి లక్షమందికి వంట సిద్ధం చేయగల వంటశాల ఇది. ఆంగ్లేయులు దీనిని 'వరల్డ్స్ బిగ్గెస్ట్ హోటల్'గా అభివర్ణించారు.


స్వామికి నివేదించే అన్న ప్రసాదాన్ని 'ఒబడా' అంటారు. దీనితో పాటు'శుష్క' ప్రసాదాన్ని చేస్తారు. దైవదర్శనానికి వచ్చే వారు అక్కడ స్వీకరించేది 'అన్న ప్రసాదం'కాగా, ఇళ్ల వద్ద ఉన్న వారికి తీసుకువెళ్లేది శుష్క ప్రసాదం. దీనిని వితరణ చేసే ప్రదేశాన్ని 'ఆనంద్ బజార్' అంటారు. పండాలు (అర్చకులు) స్వామి వారికి నివేదించిన ప్రసాద పాత్రలను అక్కడ ఉంచగానే భక్తులు తమకు కావలసిన దానిని స్వయంగా స్వీకరిస్తారు. అన్నం, పప్పు పదార్థాల పక్కనే విశాలమైన మూతిగల పాత్రలో మజ్జిగ ఉంటుంది. మహా ప్రసాద స్వీకరణలో అంటూ సొంటూ, 'ఎంగిలి' ప్రసక్తే ఉండదు. 'సర్వం జగన్నాథం' మాట అలానే పుట్టిందంటారు. కాగా, ఇదే పదబంధానికి, జగన్నాథుడు సర్వవ్యాపి నారాయణుడని, సృష్టి సర్వం ఆయనే అని, అందుకే సర్వం జగన్నాథం అనీ వ్యాఖ్యానం చెబుతారు.

**ఆశ్రిత పక్షపాతి**

ఈ క్షేత్రంలో మడి, శుచి లాంటి నియమ రహితంగా అర్చనాదులు సాగుతుండగా, శ్రీరంగాది దివ్యక్షేత్రాల మాదిరిగానే ఆళ్వార్ల సహితంగా, దివ్యప్రబంధ అనుసంధానంతో అర్చనోత్సవాలు నిర్వహించాలని భగవద్రామానుజులు భావించారట. అయితే, ఆ ప్రతిపాదన నచ్చని స్థానిక అర్చకులు (పండాలు) స్వామి వారికి తమ అసమ్మతిని నివేదిస్తూ, 'అనాదిగా వస్తున్న పూజా విధానాన్నే కొనసాగించాలి. లేని పక్షంలో ప్రాణత్యాగమే శరణ్యం' అని మొరపెట్టుకున్నారట. జగన్నాథుని సేవించి, ఆత్మానుసంధానం తరువాత విశ్రమించిన రామానుజులకు స్వామి స్వప్న సాక్షాత్కారం చేసి, అర్చకుల మనోగతాన్ని వివరించారట.

'పతితులైన వారిని, ఆచార భ్రష్టులను సయితం ఉద్ధరించబూని అవతరించిన పుణ్యక్షేత్రం పూరీ. ఇక్కడి పండాలు (పూజారులు) తమ సంప్రదాయ బద్ధమైన పూజాది కాలు నిర్వర్తిస్తు న్నారు. శ్రీరంగాది దివ్యక్షేత్రాలలో అర్చనాది సేవా విధానం ఎలా ఉన్నా ఇక్కడ మాత్రం ప్రస్తుత విధా నాన్నే కొనసాగనివ్వు' అని ఆదేశించారట. అంతేకాదు. రామానుజులను ఇంకా పూరీలోనే ఉండనిస్తే తన సంకల్పాన్ని నెరవేర్చక మానుకోడన్న భావనతో స్వామి యోగ మాయతో ఆయనను శ్రీకూర్మ క్షేత్రానికి తరలించాడని కథనం.

*'జగన్నాథస్వామీ నయనపథగామీ భవతు మే'*




**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**

సీనియర్ జర్నలిస్ట్




**అహంకారం దరిచేరనీయకుండా దేశాన్ని పరమవైభవ స్థితికి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆర్‌ఎస్‌ఎస్ పరమపూజనీయ సర్ సంఘచాలక్ శ్రీ మోహన్‌జీ భాగవత్ అన్నారు. భాగ్యనగరంలో ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) నూతనంగా నిర్మించిన 'స్ఫూర్తి ఛాత్ర శక్తి భవన్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.**

# 'ఈ ఉత్సాహంతో మరింత వేగంగా పనిచేయాలి'

**మోహన్‌జీ ప్రసంగం వారి మాటల్లోనే..**

'అనేక కష్టనష్టాలను ఓర్చుకొని, ఎంతోకాలం శ్రమించి ఈ కార్యాలయం నిర్మించిన వారందరికీ అభినందనలు. మన ఆలోచన న్యాయబద్ధమైనదైతే, ఆత్మవిశ్వాసం ఉంటే ఏదో ఒకరోజు తప్పక విజయం లభిస్తుంది అనడానికి ఈ కార్యాలయ నిర్మాణమే ఒక ఉదాహరణ. ఏబీవీపీ అంటే ఏమిటో తెలంగాణలో విద్యార్థి పరిషత్ పనితీరు చూసి తెలుసుకోవచ్చు. ప్రతికూల వాతావరణంలో మన పని వేగం పెంచడానికి చెమటోడ్చడంతో పాటు రక్తాన్ని కూడా చిందించాల్సి వచ్చింది. నేటి అనుకూల సమయంలో ఎంతో సంయమనంతో పనిచేయవలసి ఉంటుంది.



నూతన భవనం

సత్యాన్ని, న్యాయాన్ని నమ్ముకుని నడుస్తున్నపుడు.. తమదే సత్యం ఇతరులదంతా అసత్యం అనుకునే తర్కవాదులు వారి సర్వశక్తులను ఒడ్డి సత్యాన్ని, న్యాయాన్ని అణిచివేయాలని చూశారు. కాని సత్యం ఎప్పటికీ దాగదు. అన్యాయాలను ఎదురించి తమ ప్రాణాల్ని పణంగా పెట్టిన కార్యకర్తల తపస్సు ఫలమే ఈ కార్యాలయం.

ఇక్కడి ఏబీవీపీ కార్యానికి ఘనచరిత్ర ఉన్నది. ఇదంతా చూసి మన మనసులో ఒక స్ఫూర్తి ఉద్భవిస్తుంది. మొదటినుండి తెలంగాణ ప్రాంతంలో ఏబీవీపీ కార్యం అగ్రస్థానంలో ఉంది. అంతేకాదు, ఇక్కడి ఏబీవీపీ కార్యం దేశవ్యాప్తంగా ట్రెండ్ సెట్టర్‌గా కూడా మారిందని చెప్పవచ్చు. ఒకవైపు విరోధులను ఎదుర్కొని నిలబడటం, మరోవైపు ఆ విరోధులతో కలిగిన నష్టాన్ని నివారించి, కార్యాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్లడం.. ఈ రెండూ తెలంగాణ ఏబీవీపీకే చెల్లాయి. వీటి ప్రతిరూపమే నేటి కార్యాలయం.

సంఘ ప్రార్థనలో చెప్పినట్లు ఇది ముళ్లబాట. 30 ఏళ్ల క్రితమే ఇది మనకు అనుభవమయింది. ఇప్పటి కార్యకర్తలు మన దారిలో ముళ్లు ఎక్కడ ఉన్నాయి? అని అడుగుతున్నారు. అంటే, మనం ఆ సమయంలో సహనం, ఓపిక చూపాం. వ్యతిరేక వాతావరణంలో సంఘర్షణ చేశాం. కష్టనష్టాలు ఎదురైనా కార్యకర్తల కోసం, కార్యం కోసం ముందుకే వెళ్లాం. మనలో శత్రుభావన రాకుండా నిగ్రహం, విశ్వాసం పెంచుకున్నాం. ఇప్పుడు కార్యాలయం ఏర్పాటైంది. ఎన్నో సౌకర్యాలు ఉన్నాయి. సమాజంలో విశ్వాసం, ప్రేమ పెంచడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఒక సమయంలో ఏబీవీపీ కార్యకర్తలను చూసి అందరూ నవ్వేవారు. వాళ్లు సరస్వతీ ప్రార్థన చేయడం, ఫస్ట్ ర్యాంకులో నిలిచిన వారికి అభి

నందనలు తెలపడం మినహా వారికి ఏమీ తెలియదని హేళన చేసేవారు. కాని మనల్ని హేళన చేసినవారే ఇప్పుడు మన దారిలో నడుస్తున్నారు. మనల్నే అను సరిస్తున్నారు. అప్పుడు మనల్ని పట్టించుకోని వారు ఇప్పుడు మనల్ని అగ్రగణ్యులుగా గుర్తిస్తున్నారు. ఈ సమయంలో ముళ్లబాట, అంటే మనకున్న సౌకర్యాలే కంటకంగా మారుతాయి. ఆనందం, ఉత్సాహం సెలబ్రేట్ చేసుకునేటప్పుడు కొంత జాగరూకత కూడా అవసరమే. లేదంటే అనుకూలత కూడా కంటకమే అవుతుంది. సమాజంలో ఒక స్థాయికి రాగానే ఎవరి కైనా అహంకారం వస్తుంది. కానీ అందరి లాగా మనం కేవలం విజయం కోసమే పరితపించరాదు. విజయమే మన లక్ష్యం కాదు, అది మార్గం మాత్రమే కావాలి. ఎందరో రాజులు, ఎన్నో యుద్ధాల్లో విజ యాలు సాధించారు. కానీ వాళ్లు కొన్నేళ్లే గుర్తున్నారు. ఎన్ని యుగాలకైనా గుర్తుంచుకోదగినది శ్రీరాముడు ఒక్కరే. ఆయననే మనందరం ఆదర్శంగా తీసు కోవాలి. యుగాల నాడే పితృవాక్య పరిపాలన కోసం అడవి మార్గం పట్టిన రాముడిని కేవలం స్మరించడమే కాదు, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. జూలియస్ సీజర్ ఎన్ని విజయాలు సాధించినా అహంకారంతో అడుగంటిపోయాడు. ధర్మాన్ని ఆచరణలో చూపి మన రాముడు అందరి నోళ్లలో నానుతున్నాడు.



ఉత్తరప్రదేశ్‌లో కొన్ని గ్రామాల్లో కొన్ని చదరపు కిలోమీటర్ల వరకు శనగ పంట పండించరు. ఎందు కంటే సీతమ్మ వివాహం తరువాత జనకపురి నుండి అయోధ్యకు వస్తున్నప్పుడు కొంతదూరం పల్లకీలో, కొంతదూరం నడిచి వచ్చారు. ఆ సమయంలో అక్కడ క్కడ ఉన్నటువంటి ఎండిపోయిన శనగగింజలపై నడవడం వల్ల రక్తం వచ్చింది. కాబట్టి నేటికీ అక్కడ రైతులు శనగలు పండించడం లేదు. సీతమ్మ ఇప్పటికీ మన మనసుల్లో నిలిచిపోయింది.

ధీరులను అనుకూల, ప్రతికూలతలు ప్రభావితం చేయలేవు. వారిని పొగిడినా, తెగడినా, ఇప్పుడే మరణం ముంచుకొచ్చినా, యుగాంతం వరకు మరణం కోసం ఎదురుచూడాల్సి వచ్చినా వారు చలించరు. సత్యం, న్యాయమార్గాలనే ఎల్లప్పుడూ ఆచరిస్తారు. వారు ఏ స్థితి నుండి వచ్చారో, అనగా ఏ స్థితి నుండి కార్యం ప్రారంభించారో ఆ స్థితిని మరచిపోరు. ఇందుకు ఉదాహరణగా ఒక కథ చెబుతాను. ఒక రాజ్యంలో మంత్రి పదవి పొంది రాజు చేత అమితంగా గౌరవం పొందుతున్న ఒక సాధారణవ్యక్తి ప్రతిరోజు రాత్రి 12 గంటలకు అడవికి వెళ్లి మంత్రిపదవి పొందకముందు తాను నివసించిన పాడుబడిన ఇంట్లోకి వెళ్లి చెక్కపెట్టెలో భద్రంగా దాచిన చిరిగిన కోటును దర్శించేవారు. కాబట్టి మనం ఎక్కడి నుంచి వచ్చాం అనే స్పృహ మనకు కచ్చితంగా ఉండాలి.

ధనవంతుల ఇళ్లలో పూలచెట్లకు కావలసినంత ఎరువువేసి పూలు విరగబూసేటట్లు చేస్తారు. కానీ అడవిలోని చెట్లకు పూసే పూలు స్వయంగానే పూయాలి. ఎవరూ ఆ చెట్లకు ఎరువు, నీరు పెట్టరు. *'క్రియాసిద్ధిః సత్వేభవతి మహతాం నోపకరణే'* (సత్పురుషులు ఉపకరణాలపై ఆధారపడకుండా క్రియాసిద్ధితోనే విజయం పొందుతారు.) మన గూర్చి ప్రపంచంలో మంచి చెప్పిన వాళ్లు లేరు. తిట్లు, నిందలే చవిచూశాము. అటువంటి స్థితి నుంచి మనకు ప్రచారం, ప్రభుత్వం లేనిచోట, అనుభవం లేనిచోట స్వశక్తితో పైకి ఎదిగాం. పెద్దపెద్ద కార్యాలను సౌకర్యాలతో కాకుండా కార్యకర్తల శక్తితో సాధించడమే ఆవశ్యకం. ఆత్మీయత, ధ్యేయనిష్ట, అనుశాసనంతో కార్యకర్తల గుణాలను వికసింపజేసి వారిని శక్తిమంతులుగా చేశాం.



ఏబీవీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న శ్రీ మోహన్‌జీ

జ్ఞానం, శీలం, ఏకతలే మన బలం కావాలి. నూతన భవనంతో లభించిన ఉత్సాహం కార్యవేగం పెంచడానికి పూర్తిగా వినియోగించాలి. శీలం ఉన్న చోటే అన్ని సద్గుణాలు ఉంటాయి. ప్రహ్లాదుడు శీలాన్ని దానంచేసి రాజ్యపదవినే కోల్పోయాడు. కాబట్టి మనం ఎప్పుడూ మోసాల వెంట, కీర్తి వెంట, అబద్ధాల వెంట పడరాదు. మనమెప్పుడూ ప్రసిద్ధి వెనుక పరుగెత్తలేదు. మనం మన శీలం, బలంపైనే ఆధారపడ్డాం. ఆ శీలాన్ని కోట్లాది హృదయాల్లో రగిలించటంలో సఫలమైనాం. ఏబీవీపీలో జ్ఞానం, శీలం, ఏకత ఆధారంగా పని నిలబెట్టాం. ఈ బలంపైనే ఆధారపడి ఇంతవరకు వచ్చాం. భవన నిర్మాణం చేశాం. ఒక విధమైన సౌకర్యం లభించింది. దీనిద్వారా మన సామర్థ్యాన్ని ఇంకా పెంచుకోవాలి. సామర్థ్యం ఎలా పెరుగుతూ వస్తుందో అలా వైభవం సాధించాల్సిందే. అది అవసరమే.

*'యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః*
*తత్ర శ్రీర్విజయో భూతి ధ్రువా నీతిర్మతిర్మమ'*
*(భగవద్గీత 18-78)*

ధ్రువా నీతి (ధృడమగు నీతి) సత్త్వానికి సంబం ధించింది. వీటితో పాటుగా శ్రీ (సంపద), విజయం, భూతి (ఐశ్వర్యం) కూడా కావాల్సిందే. ఈ ఆనంద సమ యంలో దీనిని దృష్టిలో ఉంచుకొని కార్య సాధనలో ముందుకు సాగు తున్నప్పుడు మనం ఈ వైభవానికి యజమాని అని సావధానంతో మెలగాలి. వైభవం ఆధారంగా మన సత్త్వాన్ని అధికాధిక తేజస్సుతో ప్రకటించుకోవాలి. ఈ వైభవం అందుకే ఉపయోగపడాలి.'

ఈ కార్యక్రమంలో అతిథులుగా ఏబీవీపీ అఖిల భారత సంఘటనా కార్యదర్శి ఆశిష్‌చౌహాన్, అఖిల భారత ప్రధాన కార్యదర్శి కుమారి నిధిత్రిపాఠి, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఏబీవీపీ కార్యకర్తలు, పూర్వ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ★

# పునరాగమనం కాదది



**నేను క్రితంసారి మా కుటుంబంతో భారత్‌కి వెళ్ళినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, గుంటూరు జిల్లాలలోని కొన్ని మారుమూల గ్రామాలలో సమరసత సేవా ఫౌండేషన్ (ఎస్.ఎస్.ఎఫ్) చేస్తున్న కార్యకలాపాలను సందర్శించే భాగ్యం లభించింది. ఆ పర్యటనలో ఎస్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తాళ్లూరి విష్ణువు, సామాజిక విషయాలపై దార్శనికత కలిగిన డాక్టర్ సారంగపాణి మాకు ఆద్యంతం సహకరించారు. మా రెండు రోజుల పర్యటనలో మా ప్రియతమ మిత్రురాలు ఎస్తేరు ధనరాజ్ కూడా పాల్గొన్నారు.**

**మా** ఈ సుడిగాలి పర్యటన గురించి వివరించే ముందు ఎస్.ఎస్.ఎఫ్. కార్యకర్తల ఘనతను గూర్చి కొంత వివరించాలనుకుంటున్నా. వారి వ్యక్తిత్వాలు, నిజాయితీ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఒక ఉద్యోగంగానో, ఒక హాబీగానో కాక ధర్మ పరిరక్షణ కార్యమే ఊపిరిగా జీవిస్తున్నవారు. కేవలం మాటలకే పరిమితం కాక చేతల వారు. తమ కార్యకలాపాలలో ఎల్లవేళలా సేవాభావం వెల్లివిరుస్తూ ఉంటుంది. కొన్ని మతసంస్థలు సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరుతో జరిపే తంతు నాకు కొత్తేమీ కాదు. 'మేము ప్రజల్ని రక్షిస్తాము' అని కల్లబొల్లి కబుర్లు చెప్పుకు తిరిగే వారి మధ్యనే నా బాల్యం గడచింది. ప్రజలను పాపాలు, శాపాల నుంచి విముక్తం చేసి, నరక లోకంలోని భయంకరమైన అగ్నికీలల నుంచి రక్షిస్తామని చెప్పుకుంటూ ఉంటారు. అలా 'రక్షించే' కార్యంలో ఉన్నట్లు చెప్పుకునే వ్యక్తులు ప్రేమ, కరుణల ప్రతిరూపాలని సహజంగా ఎవరైనా భావిస్తారు. కానీ నిజానికి అక్కడ అవేమీ లభించవు. 'ప్రజలను నరకం నుంచి రక్షిస్తాం' వంటి పెద్దపెద్ద మాటలు ఎస్.ఎస్.ఎఫ్ సభ్యులు ఎప్పుడూ చెప్పరు. సహజమైన ప్రేమ ఆప్యాయతలతో సామాన్యుల అవసరాలను తీరుస్తూ ఉంటారు.

మా పర్యటనలో భాగంగా రెండు గ్రామాలలో జరిగిన 'ప్రత్యేక పూజ' కార్యక్రమాలలో పాల్గొన్నాం. ఎస్.ఎస్.ఎఫ్. స్థాపించి, నిర్వహిస్తున్న రెండు దేవాలయాలను సందర్శించాం. సంస్థ ఆధర్యంలో నడుస్తున్న రెండు బాలవికాస కేంద్రాలను సందర్శించి అక్కడి పిల్లలతో కొంతసేపు గడిపాము. కృష్ణాజిల్లా జగ్గయ్యపేట సమీపంలోని మా స్వగ్రామం మల్కాపురంలో ఎస్.ఎస్.ఎఫ్. ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొన్నాం. గ్రామాల్లో 'సామూహిక హారతి' కార్యక్రమాలతో పాటు ఎస్.ఎస్.ఎఫ్. ధర్మ ప్రచారకులతో కలసి 'ఇంటింటికీ ధర్మ ప్రచారం'లో పాల్గొనే మహదవకాశం లభించింది. ఆ కార్యక్రమాల గురించి...

**ప్రత్యేక పూజలు**

'ప్రత్యేకపూజ'లలో పాల్గొనడం ద్వారా నాకు ఎస్.ఎస్.ఎఫ్. చేస్తున్న కార్యక్రమాల ప్రాధాన్యం అవగతమయింది. మతమార్పిడి కార్యక్రమాలు, బాప్టిజం స్వీకరించే కార్యక్రమాల లాంటివి ఎన్నో చూశాను. జనాన్ని నీళ్ల తొట్టెలలో ముంచి బాప్టిజంలోకి తీసుకునే దృశ్యాలను ఎన్నింటినో నేను నా బాల్యంలో చూశాను. మూడు దశాబ్దాల క్రితం నేను క్రైస్తవంలో ఉన్నప్పుడు, అలా మనుషుల్ని నీళ్ల తొట్టెలలో ముంచి లేపడం అనేది చాలా భయంకరంగా అనిపించేది. అందుకే ఆ కార్యక్రమాలు జరుగుతున్న ఛాయలకు కూడా వెళ్లేదాన్ని కాదు. మతం మారిన వారిని ఆహ్లాదకర వాతావరణంలో తిరిగి స్వధర్మంలోనికి తీసుకువచ్చే ఈ 'ప్రత్యేక పూజ' కార్యక్రమాలను చూసిన తర్వాతే నాకు నిజంగా స్వధర్మంలోకి రావడం అంటే ఏంటో అర్థమైంది.

క్రైస్తవ మతంలోకి మారడాన్నే స్వధర్మ స్వీకరణగా ఒకప్పుడు భావించేదాన్ని. నిజానికి క్రైస్తవ మతం స్వీకరించడమంటే సొంత ఇంటికి దూరం కావడమే. ఒక వ్యక్తిని స్వధర్మం నుంచి, సొంతగూటి నుంచి వేరు చేసే అనేక మార్గాలలో అది కూడా ఒకటి. అంటే ఆ వ్యక్తి తన గుర్తింపును, ప్రత్యేకతను, తన పూర్వీకుల వారసత్వాన్ని, తమ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని కోల్పోవటం. భూతలస్వర్గాన్ని పరిచయం చేస్తామంటూ తమ సొంతమైన, సహజమైన పరిసరాల నుంచి, సంస్కృతి నుంచి ప్రజలను వేరు చేయడమే. రోగాలు నయం చేస్తామనో, బంగారు భవిష్యత్‌ను కల్పిస్తామనో కొందరు క్రైస్తవ మత ప్రచారకులు చేసిన వాగ్దానాలను నమ్మి స్వధర్మానికి దూరమైన వ్యక్తులను తిరిగి తమ మాతృధర్మంలోనికి తీసుకువచ్చే ఈ 'ప్రత్యేక పూజ' కార్యక్రమమే నిజమైన పునరాగమనం, స్వంత ఇంటికి రావడం

ఈ ప్రత్యేక పూజ కోసం చేసిన ఏర్పాట్లే అద్భుతమైనవి. పుష్పాల, అగరొత్తుల పరిమళం, వెలిగే హోమగుండం.. ఇవన్నీ ఆ పరిసరాలలో ఒక సకారాత్మక, దైవీశక్తిని నింపాయి. వేదమంత్రోచ్చాటనలో కలిసిపోయిన గుడిగంటల సవ్వడి కొద్దిరోజుల పాటు తమ మాతృధర్మానికి దూరమైన వారిని ఎవరినైనా తిరిగి ఆహ్వానించడానికి తగిన, చక్కటి వాతావరణం. ప్రత్యేకపూజలో పాల్గొన్న మహిళలు ధరించిన రంగు రంగుల చీరలు, తలలో పువ్వులు, చేతికి గాజులు, ముఖాన సిందూరం, చందనం చూసి ఇన్నాళ్లూ తాము కోల్పోయిన దానిని తిరిగి పొందుతున్న వారి సౌభాగ్యాన్ని తలచుకుని నా కళ్లలో ఆనందబాష్పాలు చిప్పిల్లాయి. ఈ మహిళలు ఇప్పటివరకూ ఏం కోల్పోయారో, ఇప్పుడు తిరిగి ఏం పొందుతున్నారో నాకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదేమో? నిజానికి వారికి ఇప్పుడు పునర్జన్మ లభించింది. బాప్టిజం స్వీకరించినవారు సహజంగా తెల్లటి దుస్తులు ధరిస్తుంటారు. క్రైస్తవాన్ని స్వీకరించిన మహిళలు తమ నుదుటిపై సిందూరాన్ని తొలగించుకోవాల్సి రావడం వారికి అత్యంత బాధాకరమైన విషయం. క్రైస్తవులుగా మారడానికి హిందూ స్త్రీలు అత్యంత పవిత్రమైనవిగా, మాంగల్య చిహ్నాలుగా భావించే బొట్టు, గాజులు వంటి వాటిని ఏ విధంగా త్యాగం చేసిందీ చెబుతూ వారు కన్నీటి పర్యంతమయ్యారు.

మొదటి ప్రత్యేకపూజ అమరావతి సమీపంలోని తాడికొండ గ్రామంలోని మూలస్థానేశ్వర స్వామి దేవాలయంలో, రెండవది మా స్వగ్రామం మల్కాపురంలోని గ్రామదేవత ఆలయంలో జరిగింది. తాడికొండ గుడిలోని ప్రధాన శివలింగం

స్వయంభువుగా వెలసిందని, మొదటగా అగస్త్య మహామునికి ఆ లింగం దర్శనం ఇచ్చిందని చారిత్రక కథనం. అలాంటి పవిత్రమైన, చారిత్రక ప్రాధాన్యం కలిగిన తాడికొండ మూలస్థానేశ్వర దేవాలయంలో ఏడుగురుకి వేద మంత్రోచ్చాటన మధ్య హిందూ ధర్మంలోనికి సాదర స్వాగతం లభించింది. 50 మందికిపైగా ఎస్.ఎస్.ఎఫ్. సభ్యులు ఈ ప్రత్యేక పూజలో భాగస్వాయులయ్యారు. స్వధర్మంలోనికి తిరిగి వచ్చిన ఆ వ్యక్తులపై ఎస్.ఎస్.ఎఫ్. సభ్యులు కురిపించిన ప్రేమాప్యాయతలు అత్యంత అభినందనీయం.

మా స్వగ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆరుగురు వ్యక్తులు తిరిగి హిందూ ధర్మాన్ని స్వీకరించారు. మా పూర్వీకులు ఆరాధిస్తూ వచ్చిన

# 'పునర్జన్మ'

గ్రామదేవత దేవాలయాన్ని పునరుద్ధరించే భాగ్యం నాకు రెండేళ్ల క్రితం కలిగింది. ఇప్పుడు ఆ దేవాలయంలోనే ఈ ప్రత్యేకపూజ నిర్వహించారు. క్రైస్తవ మతమార్పిడి ముఠాలకు మా గ్రామం ఎప్పటి నుంచో లక్ష్యంగా మారింది. 40 ఏళ్ల క్రితం మా నాన్నతో మొదలైన మతమార్పిడి ఉధృతంగా కొనసాగింది. అప్పుడు కేవలం 5 వేల మంది జనాభా గల గ్రామంలో మొట్టమొదటిసారిగా ఓ చర్చి అని పిలిచే వ్యాపార కేంద్రం వెలసింది. ఇప్పుడు పదికి పైగా చర్చిలు ఉన్నాయి. వాటి కారణంగా గ్రామం ఇప్పుడు అనేక ముఠాలుగా, వర్గాలుగా చీలి పోయింది. ఒకే కుటుంబంలోని వారికి కూడా ఒకరంటే ఒకరికి పడని పరిస్థితి ఏర్పడింది. గ్రామంలోని మొత్తం 500 కుటుంబాలలో గత రెండు మూడు దశాబ్దాలుగా మతం మారకుండా మిగిలి ఉన్న 10,15 కుటుంబాలు అండగా నిలబడిన కారణంగానే ఆ గ్రామం మధ్యలో ఈ దేవాలయం ఏర్పాటు కాగలిగింది.

ప్రత్యేకపూజా కార్యక్రమాలు పూర్తయ్యాక ఎన్.ఎస్.ఎఫ్. కార్యకర్తలు ఏర్పాటుచేసిన కార్యక్రమం ఇంకా మహాద్భుతమైనది. ఇప్పుడు స్వధర్మాన్ని




స్వీకరించిన వారు గతంలో మత మార్పిడి పాస్టర్ల మాయమాటలు నమ్మి తాము ఏ విధంగా మోస పోయిందీ, ఆ ఆశబోతు పాస్టర్లు తమను అడ్డగోలుగా ఎలా దోచుకున్నదీ, తమతమ కుటుంబాలలో ఏ విధంగా చిచ్చుపెట్టిందీ వివరించారు. విష్ణువు గారు, సారంగపాణి గారు ఆ వ్యక్తులను ప్రేమగా ఆలింగనం చేసుకోవడం చూసి క్రైస్తవమతంలో ఉండగా తాము ఎలా మోసపోయామో, ఎలా దోపిడీకి గురయ్యామో విలపిస్తూ వివరించినప్పుడు, స్వధర్మం లోనికి తిరిగి వస్తున్న ఈ వ్యక్తులు సురక్షిత స్థానానికే చేరుకున్నారనే విషయం నాకు స్పష్టమైంది.

ఎస్ఎస్ఎఫ్ నాయకుల కరుణాపూరితమైన మాటలు ఇప్పుడు చేతలుగా మారిన వైనాన్ని నేను చూస్తూ ఉన్నాను. స్వధర్మములోనికి తిరిగివచ్చిన వారు హిందూ సమాజంలో గౌరవప్రదమైన సభ్యులుగా కొనసాగుతారని ఎన్.ఎస్.ఎఫ్. నాయకులు స్పష్టమైన హామీ ఇస్తున్నారు. ఈ విషయంలో ఎన్.ఎస్.ఎఫ్. సభ్యులు తీసుకునే శ్రద్ధే స్వధర్మాన్ని స్వీకరించే వారి విషయంలో వారి పట్ల ప్రత్యేకతను చేకూర్చి పెట్టింది. ఎస్ఎస్ఎఫ్ కార్యకర్తలు నిర్మించి ఆరేళ్లుగా నిర్వహిస్తూ వస్తున్న దేవాలయాలను దర్శించిన తర్వాత వారిని నేను అభినందించకుండా ఉండలేకపోయాను. కేవలం రెండు సంవత్సరాల కాల వ్యవధిలో ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లోనూ 502 దేవాలయాలను నిర్మించింది. వాటిలోని రెండు దేవాలయాలను దర్శించుకునే మహద్భాగ్యం మాకు లభించింది. రెండు దేవాలయాలకూ అనుబంధంగా దేవాలయాల ప్రాంగణంలోనే బాల వికాస కేంద్రాలు కూడా నడుస్తున్నాయి.

మొదటగా మేము అమరావతి సమీపంలోని మునుగోడు అనే ఒక గిరిజన గ్రామంలోని దేవాలయాన్ని సందర్శించాం. అప్పటికే ఆ దేవాలయంలో హారతి కార్యక్రమం కోసం వచ్చి, మా కోసం ఎదురు చూస్తున్న పెద్ద సంఖ్యలోని భక్తుల నుంచి మాకు అద్భుతమైన స్వాగతం లభించింది. 4-12 సంవత్సరాల మధ్య వయసున్న 40 మందికిపైగా పిల్లలు కూడా మాతో గడపడానికి ఎదురు చూస్తూ ఉన్నారు. ఇద్దరు గిరిజన పూజారులు ఆ ఆలయంలో అర్చకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆ అతి చిన్న గ్రామంలో తమకు ఒక దేవాలయం ఉన్నందుకు ఆ గ్రామస్థులు ఎంతగానో గర్విస్తున్నారు. వారు ఎంతో భక్తిశ్రద్ధలతో అక్కడ పూజా కార్యక్రమాలు, భజనలు, హారతి నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఎక్కువగా పూరి గుడిసెలే కనిపిస్తున్నాయి. కానీ వారు తమ దేవాలయంలో ఆనందంగా భజనలు, పూజలు చేయడం చూస్తుంటే ధనవంతుల కంటే ఎన్నో రెట్లు ఉన్నతమైన భక్తి గుణ సంపన్నులని అనిపించింది. ఆ కుటుంబాలలోని పిల్లలు కూడా ఎంతో సంస్కారవంతంగా, గౌరవప్రదంగా వ్యవహరిస్తున్నారు. మా మాటలను వారెంతో శ్రద్ధగా ఆలకించారు. పెద్దయ్యాక ఏమవ్వాలని అనుకుంటున్నారని ప్రశ్నించినప్పుడు, వారిలో ఎక్కువమంది దేశం కోసం పోరాడే వీర సైనికులం కావాలనుకుంటున్నట్లుగా చెప్పారు. ఎంత గొప్ప విషయమిది? నేను నా చిన్నతనంలో క్రైస్తవుల మధ్యే పెరిగాను. క్రైస్తవ సంస్థలు నిర్వహించే ఆదివారం పాఠశాల నా జీవితంలో ముఖ్యమైన పాత్రను పోషించింది. మేము ఆ వయసులో ఎలాంటి పాటలు పాడామో తెలుసా? ఎట్టి పరిస్థితుల్లోనూ సైన్యంలో కవాతు చెయ్యమని, ఎయిర్ ఫోర్స్ వంటి వాటిలో చేరబోమని, మేము క్రీస్తు సైన్యంలో చేరి కల్వరి సందేశాన్ని మాత్రమే వ్యాప్తి చేస్తామని ప్రపంచానికి ప్రకటిస్తూ పాటలు పాడేవారం. ఆ విధంగా పసిహృదయాలను మలినం చేసే పరిస్థితుల మధ్య పెరిగాను. నేను చూసిన ఆ పరిస్థితులకు, ఇప్పుడు ఎస్ఎస్ఎఫ్ ద్వారా ఏర్పడిన ఈ ఆహ్లాదకరమైన, పవిత్రమైన వాతావరణానికి మధ్య హస్తిమశకాంతరం ఉన్నదన్న సంగతి నాకు కూడా ఇప్పుడిప్పుడే అవగతమై కళ్ళు ఆనంద బాష్పాలతో నిండిపోయాయి. శుభం భూయాత్. ★

**కేవలం రెండు సంవత్సరాల కాల వ్యవధిలో ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లోనూ 502 దేవాలయాలను నిర్మించింది. వాటిలోని రెండు దేవాలయాలను దర్శించుకునే మహద్భాగ్యం మాకు లభించింది. రెండు దేవాలయా లకూ అనుబంధంగా దేవాలయాల ప్రాంగణంలోనే బాల వికాస కేంద్రాలు కూడా నడుస్తున్నాయి.**



మేరీ సురేష్ అయ్యర్, హ్యూస్టన్

కథ

# చెరువు చెమర్చింది

## పోతుబరి వెంకట రమణ

"అయ్యో! బంగారూ! జీవితంలో ఏం అనుభవించావని? నిండా ముప్పై ఏళ్ళు కూడా నిండని నీకు ఇన్ని కష్టాలా? ఆడి చేతులు పడిపోనూ! పువ్వులాంటి నిన్ను కొట్టడానికి ఆడికి చేతులు ఎలా వచ్చాయి?

– 'పువ్వుల్లో పెట్టి చూసుకుంటానని 'చేతిలో చెయ్యేసి నీ చేతిని అందుకున్నాడే! మరి ఇదేనా పువ్వుల్లో పెట్టి చూసుకోవటం అంటే?

వాడు మనిషా? పిశాచా? నిలువెల్లా విషం. మనసెల్లా అనుమానం. అలాంటివాళ్ళు 'వాళ్లు సుఖపడరు, ఎదుటి వాళ్ళను సుఖపడనివ్వరు.' పువ్వును పుట్టించిన చోటే ముళ్లనూ పుట్టించాడు వాటికి రక్షణగా ఆ భగవంతుడు.

కానీ ఇదేటి? పువ్వుని కాపాడాల్సిన ముళ్లే ఇపుడు పువ్వుని గుచ్చిగుచ్చి చంపుతుంటే.... ఇంక దానికి రక్షణ ఎవరు?

సృష్టికర్త ముచ్చట పడి– మల్లెలు మందారాలు, సంపెంగలు, సన్నజాజులు, గులాబీలు, కనకాంబరాలు, బంతులు, చేమంతులనుఒకచోట రాశిగా పోసి ముద్దచేసి నిన్ను సృష్టించాడేమో మరి! ఎలా ఉండేదానివి? అందానికి ప్రతిరూపంలా మెరిసిపోయేదానివి కదూ! నీ చెంపలపై తారాడుతున్న ఆ నీలిముంగురులు నీ చుబుకంలోని మృదుత్వాన్ని గ్రోలి ఆనందంతో ఎలా ఎగిరిపడుతున్నాయో చూడు!

ఆ అలవిమాలిన అందమే నీతో ఆడుకొందేమో?

అదిసరే గానీ 'సంపెంగ రేకుకు మసిపూసినట్లు నీ కళ్లక్రింద ఆ నల్లని చారలేంటి? నీ మనసులోని చీకటి కళ్లక్రింద దాక్కుందా?

జీవితం గురించి ఎన్ని కలలు కన్నావు?అన్నీ కళ్లముందే 'ఇసుక లోని పాదముద్రల్లా' మాయమైపోయాయి.

ఒక చిన్న పొరపాటు.. ఒక చిన్న తొందరపాటు..నీ కలలన్నిటినీ ఛిద్రం చేసేసి నిన్నో 'శిథిల స్వప్నం'లా ఇలా నిలబెట్టింది. నువ్వే కాదు... నీలాగ ఎందరో... వధ్యశిలపై.... ఏ విద్యాలయం కూడా.. 'ఇలా చేస్తే ఇలా జరుగుతుంది' అని పాఠాలు చెప్పలేదు కదా! అవును! జీవితపాఠాలు నేర్పేది జీవితమే!

అందరూ అంటుంటారు 'కాలం మారింది'అని. కానీ కాదు..మారింది కాలం కాదు... మనుషులే.. ఒకప్పుడు ఇళ్లు ఇరుకుగా ఉన్నా మనసులు విశాలంగా ఉండేవి. ఇప్పుడు ఇళ్లు విశాలమై మనసులు ఇరుకు అయిపోయాయి.

సాటి మనిషికి సాయం చేయడం నాటి లక్షణం. తోటి మనిషిని కూల దోయటం నేటి లక్షణం. ఒకప్పుడు ధనవంతుల, అధికారుల ఇళ్లలోను, కార్యాలయాల లోగిళ్లలోనూ మోగే ఫోన్ గణగణలు నేడు కూలివాని చెమట జేబులోనూ వినిపిస్తున్నాయి.

ఇళ్లల్లో, కార్యాలయాల్లో, బస్సుల్లో, రైళ్లలో, పార్కుల్లో .. 'ఇందుగలదందు లేదని సందేహం' లేక అన్నిచోట్లా ముంచెత్తుతున్నాయి సెల్‌ఫోన్లు. సెల్లులో ఊసులే తప్ప పక్కవాడి ఊసే అక్కరలేదు. తెరచాటు వ్యవహారాలు తెరమీద కొచ్చేసాయి. ఇవి 'టచ్‌ఫోన్'లా 'కాదు కాదు 'టచ్ మీ నాట్ ఫోన్‌లు'. భౌతికంగా దూరాల్ని దగ్గర చేస్తున్నా... మానసికంగా దగ్గరలను దూరం చేస్తున్నాయి.

లేకపోతే ఉదయం అంత జరుగుతున్నా ఒక్కరంటే ఒక్కరన్నా స్పందించారా? అందరి చేతుల్లోనూ ఫోన్‌లు ఉన్నాయి కానీ ద్రవించే మనసులే లేవు.

విరిసీ విరియని పువ్వువి. అనాఘ్రాత పుష్పానివి... ఏ దుష్ట ఘడియలో మనోహర్ చేతిలో నలిగిపోయావో గానీ... అప్పటినుండే నీకు దుర్దినాలు ప్రారంభమయ్యాయి.

అతడు.. ఆ మనోహర్. నీ మనస్సును దోచాడనీ, అతనితో జీవితం ఆనందానికి సంకేతం అని అనుకున్నావు. పెద్దల్ని ఎదిరించి పెళ్ళి చేసుకున్నావు. అలా ప్రేమవాహినిలో పూలతేరులా సాగిపోతున్న నీ సంసార నౌకని ఓ సుడిగుండం మింగేసింది.


ఆ సుడిగుండం పేరు సాగర్. ఈ సాగర్ ఎవరో ముందు నీకు తెలీదు .

కానీ అతడు నీ క్లాస్‌మేటే. నిన్ను అమితంగా ఆరాధించే ఓ మౌన ప్రేమికుడు. మీరిద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కాబట్టి ఫైనల్ పరీక్షలు అయిన తరువాత నేరుగా మీ ఇంటికి వచ్చి మీ తల్లి దండ్రులతో మాట్లాడి నిన్ను సంప్రదాయకంగా చేపట్టాలనుకొన్నాడు.

కానీ, తానొకటి తలిస్తే దైవం ఇంకోకటి తలిచింది. ఫైనల్ ఇయర్‌లో ఉండగానే కేంపస్ సెలక్షన్ వచ్చి నువ్వు బెంగుళూరు వెళ్ళిపోయావు. సాగర్ ఇంకో కంపెనీకి సెలక్ట్ అయి హైదరాబాద్ చేరుకున్నాడు. ఉద్యోగంలో కుదురుకున్నాక తన మనసు బయట పెట్టాలనుకున్నాడు.కానీ 'ఆలస్యం అమృతం విషం' అన్నట్లుగా అయింది.

విధిరాత వేరుగా ఉంది మరి. నువ్వేమో నీ తోటి ఉద్యోగి మనోహర్ వలపు సంకెళ్లలో చిక్కిపోయావు. అక్కడే నీ ప్రమేయం లేకుండానే నీ జీవితం మలుపు తిరిగిపోయింది. పిచ్చితల్లీ! నీకు తెలీకుండానే నీ చుట్టూ చాలా కథ నడిచింది .

హైదరాబాదులో కాన్ఫరెన్స్‌లో మనోహర్ సాగర్‌లు ఒరికొకరు పరిచయమయ్యారు. పర్సనల్ విషయాలు తడుముకున్నారు. మనోహరే నీ భర్త అని



సాగర్‌కి తెలీదు. కాలేజీ విషయాలు చెపుతూ సాగర్ తనో అమ్మాయిని ఎంత ఆరాధించేవాడో పూస గుచ్చినట్లు చెప్పాడు. తను ఆ అమ్మాయిని ఎలా పెళ్లి చేసుకోవాలనుకున్నాడో? ఆ అమ్మాయికి పెళ్లి అయిపోయిందని తెలిసి ఎంత హతాశుడయ్యాడో కూడా వివరించాడు. ఆ అమ్మాయిని పెళ్లి చేసుకున్న వాడెంత అదృష్టవంతుడో అని అసూయ పడ్డాడు కూడా. ఆ అమ్మాయి ఎవరో కాదు నువ్వే..

అప్పటి నుండి నీ మనోహరుడు రూపం

మార్చుకొని 'మనోగరళుడు' అయ్యాడు. 'భార్యా రూపవతీ శత్రుః'..అరిటాకు ముళ్లమీద పడిందో? ముళ్లే అరిటాకు మీద పడ్డాయో గానీ నీ బ్రతుకుపై బీటలు మొదలయ్యాయి. అభిమానాన్ని అనుమానం కమ్మే(ప్పే)సింది. ప్రేమ స్థానంలో ద్వేషం చోటు చేసుకుంది. విధి నాటకంలో ఇంకో అధ్యాయానికి తెరలేచింది. సాగర్ కంపెనీ మారి బెంగళూరు వచ్చాడు. ఏదో షాపింగ్ మాల్ లో తలవని తలం పుగా నిన్ను కలిసాడు. ఐస్క్రీమ్ కోసం వెళ్ళివస్తున్న మనోహర్ దృష్టిలో పడ్డారు మీరిద్దరూ. అంతే. ఆ దృశ్యం మనోహర్ మనసులో విషబీజానికి నీరు పోసింది.

ఆ తరువాత మరోసారి ఐనాక్స్ థియేటర్‌కు మీరు సినిమాకు వెళ్లడం, అదే సినిమాకు సాగర్ రావటం యాదృచ్ఛికమే కావచ్చు గానీ అది అనుమానం మొలకెత్తడానికి దోహదపడింది. అటుపై నీ పుట్టిరోజు పార్టీకి సాగర్ రావటంతో అనుమాన వృక్షం 'ఇంతింతై వటుడింతై...' అన్నట్లుగా పెరిగి రెండడుగులతో మనోహర్ మనసంతా ఆక్ర మించుకొని 'మూడో అడుగు నీ నెత్తిపై పెట్టి నిన్ను అధఃపాతాళానికి తొక్కేయడానికి కాచుకొని ఉంది.

అయ్యో తల్లీ! నువ్వెంత ఒంటరివైపోయావు పాపం? ఆ దురదృష్ట ఘడియ ఇంకా నిన్ను వెంటాడుతూనే ఉందా? వయసువేడిలో వలపు ఊబిలో పడి మనోహర్ చేతిలో నలిగిపోయావు. తరువాత ఎలాగో నీ మనోహర్‌తో పెళ్ళి పేరుతో గట్టెక్కావు.

కానీ ఇపుడు ఆ గట్టు కూడా నీకు 'నిలకడ' ఇవ్వలేకపోయిందా?

నీ పుట్టింటి వారికి 'పరువు', మెట్టింటి వారికి 'ప్రతిష్ఠ' ముఖ్యం. వారికి మీకన్నా అవే ప్రధానం. 'నువ్వే నా ప్రాణం' అన్నట్లున్న నీ మనోహరుడు కాస్త ఇప్పుడు అనుమాన గరళకంఠుడయ్యాడు. ఇక నీకు దిక్కెవరు? ఎవరితో చెప్పుకుంటావు నీ బాధలు? ఎవరున్నారు నిన్ను ఓదార్చి అక్కున చేర్చుకోడానికి? అన్ని సమస్యలకూ పరిష్కారాలు మన చేతిలో ఉండవు.

చాలా సమస్యలను కాలమే పరిష్కరిస్తుంది 'తనదైన శైలి'లో. 'ధర్మేచ ,అర్థేచ కామేచ.. నాతి చరామి' అని నీ చేయందుకున్న మనోహర్ సాహ చర్యంలో మూడు సంవత్సరాలు మూడు క్షణాలుగా గడిచిపోయాయి. అంతేకాదు మూడో మనిషిగా ఓ బుజ్జిపాపాయిని కానుకగా అందుకున్నారు కూడా.

కానీ మీ సంసారాన్ని చూసి ఆ విధికే కన్ను కుట్టిందేమో! సాగర్ రూపంలో వచ్చిపడిందో ఉపద్రవం.

నాడు నీ మనోహరుని మాటలు నమ్మి బంగారం లాంటి నీ ఉద్యోగాన్ని వదులుకున్నావు. అపుడు ఎంత మంచి మాటలాడాడని!!

'మన బాబుని చూసుకోడానికి మనకి ఎవరున్నారు? ఈ చిన్నారి పుట్టిన తరువాత అయినా మన తల్లిదండ్రులు మనకి దగ్గర అవుతారను కున్నాము. కానీ వారికి వాళ్లకు పరువు ప్రతిష్ఠలే ముఖ్యమైపోయాయి.

ఏం చేస్తాము? నువ్వు ఉద్యోగం చేసినన్నాళ్ళు నీ జీతాన్ని నేను ముట్టుకోలేదు కదా! ఆ మొత్తం మన బాబు భవిష్యత్తుకి భరోసాగా ఉంటుంది. ఇంక నా జీతమే మన కుటుంబానికి ఎక్కువ. అందుచేత నువ్వు మన 'బాబు'ని చూసుకో. నేను మీ ఇద్దరినీ చూసుకుంటాను.' అని అన్నపుడు నీకు కూడా కాదని చెప్పడానికి కారణం కనిపించలేదు.




ఆ ఉద్యోగమే ఉంటే ఇపుడు నీ పరిస్థితి ఇంకోలా ఉండేది. అయినా అన్నీ మన చేతుల్లో ఉంటే ఇంక దైవం ఎందుకు? అందుకే కొందరికి పరీక్ష పెట్టి అందరికీ పరోక్షంగా హెచ్చరిస్తూ ఉంటాడేమో?

ఆరోజు నీ ముద్దులపట్టి పుట్టినరోజు వేడుక.

'ఫంక్షన్ హాలు రంగురంగుల విద్యుద్దీపాలతో ముచ్చటగొలుపుతూ ఉంది.

నీలం,తెలుపు, గులాబీ రంగుల బెలూన్లు గుత్తులు గుత్తులుగా వేలాడు తున్నాయి.అన్నట్లు జీవితం, బెలూను రెండూ ఒకటే కదా! ఎప్పుడు పుటుక్కు మంటాయో ఎవరికి తెలుసు? ఆహూతులు ఒక్కొక్కరుగా వస్తున్నారు. అందులో సాగర్ కూడా ఉన్నాడు.

అందరినీ పలకరిస్తూ, పరిచయం చేసుకొంటూ, మధ్యమధ్య కూల్ డ్రింకులతో పాటు జోక్స్ 'పంచ్'లు పంచుతూ..ఎంత ఆహ్లాదం నింపాడని?

ఇంతలో ఏమైందో గానీ ఒక్కసారిగా నీ ముద్దులబాబు ఏడవటం మొదలు పెట్టాడు. మనోహర్ గానీ, నువ్వుగానీ ఎంత లాలించినా ఏడుపు ఆపలేదు. అదేం చిత్రమోగానీ సాగర్ చేతిలోకి తీసుకోగానే ఏడుపు ఆపేసి కిలకిలా నవ్వడం మొదలు పెట్టాడు. ఆ దృశ్యం అందరికీ ఆనందాన్ని పంచినా మనోహర్‌లో మాత్రం విషాన్ని పెంచింది. 'బ్లాస్ట్ ఫర్నేష్'లా అతడి మనసు కుతకుత రగిలిపోయింది.

ఈరోజు ఉదయం,మనోహర్‌కి ఆఫీస్‌కి బాక్స్ సర్దుతున్న సమయంలో బాబు ఏడుపు లంకించు కున్నాడు. 'మనో! కాస్త బాబుని చూడు. ఈ బాక్స్ సర్దేసి వస్తాను' అన్నావు. అంతే... నువ్వు కలలో కూడా ఊహించని సమాధానం. 'ఉన్నాడుగా నీ ముద్దుల ప్రియుడు సాగర్! పిలు వచ్చి ఎత్తుకుం టాడు'. 'ఆ మాటతో కాళ్ళక్రింద భూమి ఒక్కసారి కంపించినట్లయ్యింది నీకు. 'మనో! ఏం మాట్లాడు తున్నావో తెలిసే మాట్లాడుతున్నావా?' కోపంతో పెదాలు వణుకుతుండగా త్రాచుపాములా బుసలు కొడుతూ మీదకు వెళ్ళావు. 'అబ్బో! ఉన్న మాటంటే రోషం పొడుచుకొచ్చిందే!' వెటకారంగా అన్నాడు. 'ఇంకొక్క తప్పుడు మాట మాటాడావంటే నేనేం చేస్తానో నాకే తెలియదు.' ఒకవైపు కోపం, ఇంకోవైపు దుఃఖం ముప్పిరిగొంటున్నాయి నీకు. 'తప్పుడుపని చేసినపుడు లేనిది ఆ మాటంటే తప్పా? పెద్ద పత్తిత్తు కబుర్లు చెప్పకు' రెట్టించాడు మనోహర్. 'మనో ప్లీజ్! దయచేసి అలా మాట్లాడకు. అసలు ఆ సాగర్ ఎవరో నాకు తెలినే తెలీదు. మా కాలేజీమేట్ అని నువ్వే నాకు పరిచయం చేశావు. కాలేజీకి తల వంచు కొని వెళ్లి తలవంచుకొని రావడమే తప్ప తలదించు కునే పని నేనేం చేయలేదు' కోపం కాస్త ఏడుపులోకి మారగా మనో గుండెలమీద వాలిపోయావు. 'చాల్లే! నీ కల్లబొల్లి కబుర్లకు, నంగనాచి ఏడుపులకు లొంగి పోతానను కొంటున్నావేమో? నో! నెవ్వర్! మర్యాదగా నా జీవితం నుండి తప్పుకో' రెండుచేతులతోనూ విదిలించుకొని నిన్ను దూరంగా నెట్టేశాడు. 'రేయ్! నేను చేసిన తప్పేంట్రా? మాటిమాటికి తప్పు.. తప్పు... అని తప్పుడు కూతలు కూస్తు న్నావు?' అంటూ ఆడపులిలా లంఘించి కాలర్ పట్టుకున్నావు. అంతే! అన్నెం పున్నెం ఎరుగని నిన్ను నిస్సహాయురా లుని చేసి వీధిలోకి గెంటి.. అయ్యో.. నా నోటితో ఎలా చెప్పను? పురుషాహంకారంతో బెల్ట్ తీసి గొడ్డుని బాదినట్టు విచక్షణారహితంగా కొడుతూ 'చదువు నేర్చిన వింత పశువు'లా ప్రవర్తిస్తుంటే..

అయినా ఇదేం విచిత్రం?

ఒక అబలపై అభాండాలు మోపి నడిరోడ్డు మీద నిర్దాక్షిణ్యంగా హింసిస్తుంటే చుట్టూ చేరిన జనం అదేదో సినిమాలా చూస్తూ కొందరు. సెల్‌ఫోన్స్‌లో వీడియో తీస్తూ కొందరు.. ఛ.. ఛ... వీళ్లేం మనుషులు? వీరికన్నా కాకులు నయం. ఒక కాకికి ఏమన్నా జరిగితే గుంపులు గుంపులుగా వచ్చి వాలతాయి....

ఒకప్పుడు ఇలాటి తగాదాలేమున్నా వీధిలో పడితే నలుగురు పెద్దలూ కలగ జేసుకొని ఇరుపక్షాలవారినీ శాంతింపజేసి రాజీ కూర్చేవారు

ఇప్పుడిదేమిటి? వీడియోలు తీసి గ్రూపుల్లో పెట్టే శ్రద్ధలో కనీసం ఒక శాతమైనా నివారణలో చూపరు.

సమాజానికి దిక్సూచిగా నాడు గాంధీ ఇచ్చిన మూడు కోతులు... సత్యం చెప్పలేక 'నోరుమూసుకొని' మొదటిది, అసత్యం వినలేక 'చెవులు మూసుకొని 'రెండోది, హింస చూడలేక 'కళ్లుమూసుకొని' మూడోది విలపిస్తున్నాయి.

అదృష్టమో? దురదృష్టమో? గానీ సరిగ్గా అదే సమయానికి అటుగా సబ్ ఇనస్పెక్టర్ రావటంతో అక్కడ ఏమీ జరగనట్లు ఎవరికివారు చల్లగా జారుకున్నారు.

ఇంత జరిగినా ఏమీ పట్టనట్లు మనోహర్ ఆఫీస్‌కి వెళ్లిపోయాడు. నడిసంద్రంలో తుఫానుకి చిక్కుకున్న నావలా ఒంటరిగా మిగిలిపోయావు.

కొద్దిపాటి పాలను తీసుకొని, బాబుని ఎత్తుకొని బయటపడ్డావు. మనసు విరిగిపోయాక ఇంక ఆ ఇంటితో పని ఏముంది?

ఏవి తల్లీ నిరుడు విరిసిన సుమసమూహాలు? చేయిసాచీ చేసుకున్న బాసలన్నీ ఏవి? ఏవీ? ఏవితల్లీ! మనసు మురిసిన జ్ఞాపకాల తడులు ఏవీ? బ్రతుకుబాటలో కలసి నడిచిన ఏడు అడుగుల జాడలేవీ? మనసు నిండిన అనుమానభూతం బుసలుకొట్టి దొర్లుతుంటే కాలమొక్కటి ముందు ముందున బదులు తీర్చక ఊరుకోనునా? కలలు కరిగి, మనసు విరిగి బ్రతుకే ఒక మోయలేని భారమై శిథిలనీడల జాడయై...

అయ్యో! నీచరిత్ర తలచుకొంటుంటే కన్నీళ్లు కాలువలు కట్టాలి. కానీ నాకు నీళ్లకూ కన్నీళ్లకూ తేడా తెలీదు. నిన్ను చూస్తుంటే గుండె చెరువు అయిపోతుంది.

'అయ్యో తల్లీ! ఏం చేస్తున్నావు? వద్దు... వద్దు... నాదగ్గరకు రావద్దు. అసలే మొన్న వర్షాలతో నిండుగా ఉన్నాను.కర్పూరం ఆరబోసినట్లున్న ఈ వెన్నెలలో నా గట్టు మీద కూచొని చల్లని సమీరాలతో సేద తీరుతున్నావనుకున్నాను. నీ మనసులో ఇంత కఠిన నిర్ణయం ఉందని ఊహించలేకపోయాను. వద్దు వద్దు.అదిగో పాదాలు తడిసిపోతున్నాయి. చీర కుచ్చిళ్ళు కాళ్ళకు అడ్డం పడుతున్నాయి. ఆగు.. ఒక్క క్షణం ఆలోచించు. అయినా నీకేం తక్కువ? చదువుంది. తెలివితేటలున్నాయి. మళ్ళీ ఉద్యోగంలో చేరు. నీ బాబుని వాడి బాబుకన్నా ఎత్తున నిలబెట్టు. అదుగో...

నడుంలోతుకి వచ్చేశావు. జీవితాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలి గానీ అర్ధాంతరంగా ముగించకూడదు. అదుగో గుండెల వరకు వచ్చేశావు... చేతిలోని బాబు...

ఒక్క క్షణం... ఒకే ఒక్క క్షణం ఆగింది. చాలు ఆ ఒక్క క్షణం చాలు. నిర్ణయాలు మారిపోడానికి.


వెళ్లు.. వెనక్కి వెళ్లు. నువ్వు ఇప్పుడు ఆత్మహత్య చేసుకుంటే మనోహర్ నీ మీద వేసిన నింద నిజంగా మారి విహరిస్తుంది. అది ఒట్టి అపవాదే అని నిరూపించు. నువ్వు తలెత్తుకొని అతను తలదించు కోనేలా నీ బాబుని పెంచు. ఆత్మ గౌరవానికి ఎత్తిన జెండాలా నిలబడు. ఆశే శ్వాసగా సాగిపో.....

వెనుదిరిగిన ఆకృతిని చూస్తూ... చెరువు చెమర్చింది ఆనందబాష్పాలతో. ★



సమాజానికి దిక్సూచిగా నాడు గాంధీ ఇచ్చిన మూడు కోతులు... సత్యం చెప్పలేక 'నోరుమూసుకొని' మొదటిది, అసత్యం వినలేక 'చెవులు మూసుకొని 'రెండోది, హింస చూడలేక 'కళ్లుమూసుకొని' మూడోది విలపిస్తున్నాయి. అదృష్టమో? దురదృష్టమో? గానీ సరిగ్గా అదే సమయానికి అటుగా సబ్ ఇనస్పెక్టర్ రావటంతో అక్కడ ఏమీ జరగనట్లు ఎవరికివారు చల్లగా జారుకున్నారు.

# జగము నేలిన తెలుగు కోసం అన్వేషణ




**'జగము నేలిన తెలుగు' చారిత్రక విజయ పతాక**
**రచన :** డి.పి. అనురాధ
**ప్రతులకు :** తెలుగుజాతి ట్రస్టు, 8–386, జీవన భవనం, అంగలకుదురు (పోస్టు) తెనాలి– 522211, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
**పే. :**182; **వెల :** రూ.200/–
**ఫోన్ :** 9440448244

వేలాది సంవత్సరాల కాలగర్భంలో తెలుగు జాతీయులు విదేశీగడ్డపై వలస రాజ్యాధీశులుగా సాధించిన అజరామర విజయాల చారిత్రక ఆనవాళ్లను ప్రత్యక్షంగా చూసిన తాదాత్మ్యంతో రచయిత్రి డి.పి. అనురాధ 'జగము నేలిన తెలుగు గోదావరి నుంచి జావా దాక...' నవల రచించారు. తెలుగు జాతి ఘన కీర్తి చరిత్రపై పరిశోధకురాలైన ఆమె ఆరు దేశాలు, అక్కడి రాజ్యాలు, వాటి నేపథ్యాలు,పరిస్థితుల విభిన్నత ఆధారంగా పాత్రలు, సన్నివేశాలు సృష్టించి కథ నడిపించారు. విదేశాలలోని ప్రాచీన తెలుగు రాజ్యాలు మయన్మార్, థాయిలాండ్, కాంబోడియా, వియత్నాం ప్రభావంతో మయన్మార్ ష్విడగాన్ పగోడా, థాయిలాండ్ వాట్ చామదేవి, వియత్నాం మిసన్ సిటీ, ఇండోనేషియా బొరొ బుదూర్; శ్రీలంక క్యాండి కోటలలో తెలుగు రాజ్య ప్రాచీన వైభవాన్ని సూర్యవర్మ సందర్శిస్తాడు. నౌకా వాణిజ్యంలో వలసలు, బౌద్ధమత, హిందూ మత ప్రచార సంచారాలు తెలుగు జాతికి చెందిన తలైంగుల జేజమ్మ, తాతల పూర్వీకుల గాథలు, దండయాత్రలు, స్థూప నిర్మాణాలు తెలుసుకుంటాడు. థాయిలాండ్ యువతి చిన్మయి పరిచయం అవుతుంది. బర్మాలో మర్తబన్ రాజధానిగా 'మగాడు', 'రాజాదరిత్' వంటి రాజులు తెలంగాణ నుంచి వెళ్లిన వారేనని నిర్ధారణ అవుతుంది. మయన్మార్‌లో మౌల్ని మినీ ఆంధ్రగానే ఉంది. 1500 ఏళ్ల నాటి 'తెలంగాణ తల్లి పాడిన జోల పాట' విని ఆశ్చర్య పోతాడు. తెలుగు జాతి ప్రాచీన మూలాలను స్పృశించే ప్రాచీన థాయిలాండ్‌లో 8వ శతాబ్దపు రాణి చామదేవి కథనం, తెలుగునేలతో వున్న అనుబంధం తెలుస్తుంది. వామభుజంపై హంస గుర్తు ఉన్న పచ్చబొట్టు పొడిపించుకొన్న సూర్యవర్మ, శతాబ్దాల వెనక్కి కాలగతిలో క్రీస్తుపూర్వం నాటి ఆగ్నేయాసియా తెలుగు వైభవాన్ని, ఆయా దేశాలలో ప్రస్తుతం వున్న ఆడవాళ్లను ఆసక్తికరంగా వివరించటం, తెలుగు జాతి ఘనకీర్తి చరిత్రను ఒక థీమ్ పార్క్‌గా శ్రీపర్వతం రూపొందించడంతో నవల ముగుస్తుంది. విస్తరణ, నిర్లక్ష్యం కారణంగా కనుమరుగవుతున్న అజరామరమైన తెలుగు ప్రాచీన ఖ్యాతి వెన్నెల వెలుగులను చరిత్రలో అన్వేషించి స్వయంగా సందర్శించి, ఛాయా చిత్రాల సహా ప్రచురింప చేయడంలో శ్రీమతి డి.పి. అనురాధ సత్కృషి సఫలీకృతమై అభినందనీయ మైందనడంలో సందేహం లేదు.

**జయసూర్య**

# విద్యార్థులకు ఎంతో ప్రేరణ




**సాధన పథం**
**ప్రవచనం :** స్వామి చిద్రూపానంద
**సంకలనం :** బి.ఎస్.శర్మ
**ప్రతులకు :** వారసిగూడ, సికింద్రాబాద్–500061
**పే.:** 200 **వెల :**220/–
**సెల్ :** 9246101884

నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి విద్యార్థులు నిరంతరం కృషిచేయాలి. కానీ కృషి చేయడానికి సరైనా మార్గదర్శకుల వద్ద శిష్యరికం చేయాలి. ఇది అంత సులభ సాధ్యం కాదు. విద్యాలయాలలో లభించని ప్రేరణ సమాజం నుంచి లభిస్తుంది. ఇందుకు ఉదాహరణగా 'సాధనపథం' పుస్తకాన్ని చెప్పుకోవచ్చు. స్వామి చిద్రూపానంద వారి ప్రవచనాలను రచయిత బి.ఎస్. శర్మ పుస్తక రూపంలో వెలువరించారు. ఈ పుస్తకం విద్యార్థులకు చక్కని వరం.

ఈ పుస్తకంలో సామవేదం షణ్ముఖశర్మ, స్వామి శితికంఠానంద (రామకృష్ణమఠం), డాక్టర్ కె.ఐ.వర ప్రసాద్‌రెడ్డి (శాంతా బయోటిక్స్ అధినేత), సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ వంటి ప్రముఖుల వ్యాసాలు చోటుచేసుకున్నాయి. ఈ పుస్తకాన్ని తొమ్మిది భాగాలుగా విభజించారు. ప్రస్తావనలో 'జీవితం' అంటే ఏమిటి? అన్న ప్రశ్నకు సమాధానం లభిస్తుంది. నిరంతర జ్ఞానార్జన, వేదాన్ని రోజూ అధ్యయనం చేయడంలోని మెలకువలను వివరించారు. కర్మను నేర్పుగా ఆచరించడం ఎలా? కర్మలని భగవంతునికి అంకితం చేయడం ఎలా అన్న అంశాలు చోటుచేసుకున్నాయి. ఇతరులపై ఆధారపడే అలవాటును ఎలా దూరం చేసుకోవాలి? తనపై తాను ఆధారపడి ఎలా జీవించాలి? వంటి విషయాల్లో విద్యార్థులకు స్పష్టమైన అవగాహన వస్తుంది. మంచి స్వీయచరిత్రలు చదవడం వల్ల విద్యార్థులకు ప్రేరణ లభిస్తుంది. ఇందులోని సూచనలు పాఠ్యాంశాలలో చోటుచేసుకుంటే ఉత్తమ విద్య లభిస్తుంది. ★

**పాలంకి సత్యనారాయణ, 9848088775**

# నవ్వించే కథలు



**"దుశ్శాలువా కప్పంగ"**
**రచన :** ఆర్.సి. కృష్ణస్వామిరాజు
**ప్రతులకు :** అన్ని పుస్తక కేంద్రాలలో..
**పే.:** 140; **వెల :** 140/–
**సెల్ :** 9393662821

పాఠకుల నాడి గ్రహించిన రచయిత ఆర్.సి. కృష్ణస్వామిరాజు రచించిన 'దుశ్శాలువా కప్పంగ' పుస్తకంలోని కథలు పాఠకులకు చక్కటి హాస్యాన్ని అందిస్తాయి. నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం నాయుడు పదవీ విరమణ సందర్భంగా ఒక సభ నిర్వహించాలన్న నిర్ణయం తీసుకుంటారు, సహోద్యోగులు. ఏర్పాట్లన్నీ ఘనంగా చేస్తారు. వచ్చిన వారంతా సుబ్రహ్మణ్యానికి శాలువాలు కప్పుతారు. శాలువాల బరువు భరించడం కష్టమై, వాటికి బదులుగా పుస్తకాలు కానీ, ఉంగరం కానీ ఇవ్వచ్చు కదా అని మనసులో అనుకుంటారు నాయుడు. శాలువాలు కప్పే కార్యక్రమం పూర్తయిన తర్వాత చూస్తే మొత్తం నూటయాభై.. వాటిని వదిలించుకోవడానికి నాయుడు చేసిన విఫల యత్నాలు హాస్యరసం పండించాయి. శ్రీమంతుడైనా కారు లేకపోతే పడే ఇబ్బందులు పాఠకులని నవ్విస్తాయి. తెలియని ఊళ్లకు వెళ్లినప్పుడు అక్కడ కొత్తవాళ్లకు జరిగే అన్యాయాలని పూసగుచ్చినట్టుగా వివరించిన కథ 'స్టేషన్ టు హోటల్.'

ఇలాంటివి ఇంకా 20 కథలు.. అన్నీ హాయిగా నవ్వించేవే. ★

బుద్ధుని జీవిత విశేషాలతో 'బుద్ధ ప్రదర్శన' ప్రారంభం కావటం బర్మా సంఘ చరిత్రలో ఒక మైలురాయి. భగవాన్ బుద్ధుని 2500వ జన్మదిన ఉత్సవాల (1956) సందర్భంగా బర్మాలో జరిగిన 6వ 'బౌద్ధ మహాసంగాయన్'లో ఏర్పాటైన ప్రదర్శన ఆహూతులతో పాటు దేశ నాయకులందరినీ ఆకర్షించింది.




# బౌద్ధ ప్రదర్శనల్లో స్వయంసే

దేశ ప్రధానమంత్రి 'ఊనూ'తోపాటు అనేక ప్రముఖులు ఆ ప్రదర్శన తిలకించి సంతోషాన్ని వ్యక్తపరిచి సంఘ ప్రయత్నాన్ని కొనియాడారు. ఈ ప్రదర్శనను తమతమ ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిందిగా అనేకచోట్ల నుండి ఆహ్వానాలు వచ్చేవి. తదనుగుణంగా దేశంలోని వివిధ ప్రదేశాలలో అవి ఏర్పాటవుతూ ఉన్నాయి. పది రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో బుద్ధుని జన్మస్థలం, తపోస్థలం, మొదటి దీక్షాస్థలం, మహాపరినిర్వాణ స్థలంతో పాటు ప్రముఖ చారిత్రక స్థలాల గురించి తెలుపుతూ బౌద్ధం భారత్ నుండి వివిధ దేశాలకు ఎలా విస్తరించిన తీరును వివరిస్తుంది. ఇందుకోసం ఆసియా ఖండం 'మాన చిత్రం' నేలపై వేసేవారు. చక్కగా కనబడేందుకు ఇటుకలతో వివిధ దేశాల భౌగోళిక చిత్రాలను రూపొందించి వాటిలో మట్టిని నింపి, రంగులతో వివిధ దేశాలను గుర్తించేవారు. పర్వతాలు ఉన్నచోట్ల పర్వతాలు, సముద్రం ఉన్న చోట నీటిని నింపేవారు. మాన చిత్రంపై వివిధ ప్రదేశాలను గుర్తించడానికి విద్యుత్తు దీపాలను ఏర్పాటుచేసి ఆ ప్రదేశం పేరు చెప్పినపుడు ఆ దీపం వెలిగేలా ఏర్పాటు చేయడం ఆహూతులకు అత్యంత ఆకర్షణీయంగా ఉండేది.

బర్మా దేశంలోని శ్వేడగాన్ పగోడా అత్యంత ప్రాచీనతతో పాటు, ప్రముఖమైనది. 1975 సంవత్సరంలో బౌద్ధ ప్రదర్శన అక్కడే జరిగింది. దానినిన చూడడానికి మిలిటరీ అధికారులు వచ్చారు. తదనంతరం శ్రీరాం ప్రకాశ్ ధీర్‌జీను ఇంటలిజెన్స్ అధికారులు తమ కార్యాల యానికి పిలిపించుకుని ఒక దినమంతా ప్రదర్శన గురించి వాకబు చేశారు. తమకు, అధికారులకు ఆ ప్రదర్శన నచ్చిందని, తాము నిర్ణయించిన స్థలాల్లో దీనిని ఏర్పాటు చేయాలని కోరగా ధీర్‌జీ సమ్మతిం చారు. ఇలా సనాతన ధర్మ స్వయంసేవక్ సంఘ్ గడచిన 72 సంవత్సరాలుగా హిందూ సమాజ ఐక్యతకు, ఉన్నతికి పాటుపడుతూ బౌద్ధ సమాజంతో సమన్వయాన్ని సాధిస్తూ తన 75వ వసంతాలవైపు అడుగులు వేస్తోంది.

**ఇతిశం...**

బర్మాలోని వేర్పాటువాద కేంద్రాల గురించి చెప్పి అక్కడ ప్రదర్శన ఏర్పాటు చేయాలని కోరగా, ధీర్‌జీ అత్యంత ధైర్య సాహసాలతో నిర్వహించారు. అక్కడి వేర్పాటువాదులు అనేకసార్లు ఉదయం సాధారణ ప్రజల రూపంలో వచ్చి, రాత్రి తమ కోసం ప్రత్యేకంగా నిర్వహించాలని కోరుతూ తుపాకులతో వచ్చి కూర్చునేవారు. ధీర్‌జీ అంతే ధైర్యంతో వారికి బుద్ధుని గురించి, ఆయన బోధనల గురించి వివరించేవారు. ఈ బౌద్ధ ప్రదర్శ నలో పెద్ద మొత్తంలో విరాళాల రూపంలో ధనం వచ్చేది. ప్రదర్శన నిర్వహణ ఖర్చు పోనూ మిగతా ధనాన్ని స్థానిక బౌద్ధ మందిరానికో, ఆరామానికో విరాళంగా ఇచ్చేవారు. సంఘం ధనాభావంతో ఉన్న రోజులలో కూడా దాన రూపంలో వచ్చిన డబ్బును సంఘం కొరకు ఉపయో గించకపోవటం గమనార్హం. ఇప్పటికీ నిర్వహిస్తున్న ఈ బౌద్ధ ప్రదర్శనల పట్ల ప్రజల ఆకర్షణ తగ్గకపోగా హిందూ సమాజం పట్ల గౌరవ భావనలు ఏర్పడ్డాయి.


ధీర్‌జీ

**సేవా రంగంలో సంఘం**

సంఘ స్వయంసేవకులు ఎక్కడ ఉన్నా సేవా కార్యక్రమాలలో పాల్గొంటుండం కద్దు. అవి ప్రకృతి వైపరీత్యాలైనా లేదా సాధారణ పరిస్థితులలో సమాజోన్నతి కోసమైనా సరే స్వయంసేవకులు సహజంగా పాల్గొంటూ తమవంతు సహకారం అందిస్తుంటారు. స్వయంసేవకులలో సహజంగా ఉండే ఈ సేవాభావం వల్లే సమాజానికి ఇంకా దగ్గరవుతుంటారు. మయన్మార్‌లో కూడా స్వయం సేవకులు ప్రారంభం నుండి దేశానికి ఎటువంటి ఆపద కలిగినా అది తమ కష్టం అన్నట్లుగా స్పందించి పనిచేశారు. 1957, 58లో శ్వేనో, మనెనా పట్టణంలో జరిగిన అగ్నికాండ, 1981, 1984లలో మాండలే నగరంలో సంభవించిన భీషణ అగ్ని కాండలో సగం మాండలే నగరం భస్మం అయిన సందర్భంలో కానీ, 2008లో మయన్మార్ దక్షిణతీర ప్రాంతాలను అతలాకుతలం చేసిన నర్గీస్ పెను తుఫాను సందర్భంలో గానీ స్వయంసేవకులు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నర్గీస్ తుఫాన్‌లో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన బాలలకు రంగూన్‌లో ఒక ఆవాసం ఏర్పాటు చేశారు. 2016లో 'బగో' నదికి వరదలు వచ్చిన సమయంలో స్వయంసేవకులు బాధితులను కాపాడడంతో పాటు వారికి కావలసిన నిత్యావసర వస్తువులను, రోగాల బారిన పడకుండా మందులను పంపిణీ చేశారు. 2017లో రఖైన్ రాష్ట్రంలో జరిగిన అల్లర్లలో రోహింగ్యా ముస్లింలు స్థానిక బెంగాలీ హిందువులను ఊచకోత

బండి జగన్మోహన్

కోశారు. 200 మందిని చంపి గుంతల్లో పూడ్చి పెట్టారు. స్త్రీలను అపహరించి బంగ్లాదేశ్‌కు తీసుకుపోయారు. ముస్లింల దాడికి భయపడి ప్రాణాలు చేతిలో పెట్టుకుని సుమారు 15వేల మంది హిందువులు తమ స్థలాల నుండి రాజధాని సిట్వే నగరానికి చేరుకున్నారు. వారందరని ఓదారుస్తూ, తమ కాళ్లపై తాము నిలబడేవరకు వారికి కావలసిన ఏర్పాట్లను స్వయంసేవకులు చేశారు, ఇంకా చేస్తూనే ఉన్నారు. సంఘ ప్రయత్నంతో బంగ్లాదేశ్‌కు తరలించిన హిందూ స్త్రీలను తిరిగి మయన్మార్‌కు రప్పించడంతో ఆనాడు రోహింగ్యాలనే ముస్లింలు చేసిన ఆకృత్యాలు ప్రపంచానికి అర్థమయ్యాయి.

చైనా నుండి ప్రారంభమై, ప్రపంచం అతలా కుతలం చేసిన కరోనా మహమ్మారి భూతం మయన్మార్‌నూ వణికించింది. అనేక మంది ప్రాణాలు కోల్పోతున్న సమయంలో స్వయంసేవకులు ఆక్సిజన్ సిలెండర్ల ఏర్పాటుతో పాటు, ఆస్పత్రులకు కావలసిన మందులను ఇవ్వటం, క్వారంటైన్ సెంటర్లలోని వారికి 50 వేల భోజనాల ఏర్పాటు, 2500 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. కరోనా రెండవ విడత సమయంలో దేశ అంతర్గత కారణంగా వైద్యులు పనిచేయక, ఆస్పత్రులు

వక్ చౌరవ



ఎత్తివేసినపుడు యోగా తరగతులు నిర్వహిస్తూ, భారత్ నుండి తెప్పించిన ఆయుర్వేద మందులతో వందలాది రోగులను బ్రతికించుకోవటంలో ముందుండి పనిచేశారు.

ప్రాకృతిక విపత్తుల సమయంలోనే కాకుండా సాధారణ పరిస్థితులలో కూడా సమాజ వికాసం కోసం స్వయంసేవకులు పనిచేస్తూ ఉండటం కద్దు. ప్రముఖంగా విద్యా రంగంలో, అనాథ, పేద విద్యార్థులకు ఆవాసాలు నిర్మించటంలో, వ్యక్తులలో సేవాభావం పెంచేందుకు సంఘం నిరంతరం పనిచేస్తూ ఉంది. 1963లో స్థానిక నాగాజాతి బాలల కోసం ప్రారంభమైన ఒక ఆవాసాన్ని ఆ మరుసటి సంవత్సరం (1964)లో సైనిక పాలకులు జాతీయం చేయడంతో ప్రభుత్వ అధీనంలోకి వెళ్లిపోయింది. 1972లో హిందూ బాలల కోసం ఒక పాఠశాలతో పాటు ఆవాసం ప్రారంభమై సేవలు అందిస్తున్నాయి. ప్రపంచంలోని ఈనాటి మానవ సమాజం ఎదుర్కొం టున్న అనేక సమస్యలకు పరిష్కారంగా యోగా ఒక మాధ్యమంగా వచ్చింది. మయన్మార్‌లో కూడా ప్రజలు యోగా పట్ల ఆకర్షితులవుతున్నారు. ఈ సందర్భంలో చక్కని యోగా శిక్షకులు తయారవ్వటం అవసరమని గుర్తించి 2017లో భాగయ్య ద్వారా పంచవటి యోగా కేంద్రానికి శంకుస్థాపన జరిగి 2019 నాటికి భవనం సిద్ధమైంది. అనేక సేవా కార్యక్రమాలలో స్వయంసేవకులు పాల్గొంటున్నారు. ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు ఏర్పాటవు తున్నాయి. ఏటా శాఖలలో జరిగే సేవాదిన్ కార్యక్రమాలలో.. దేవాలయాలు, ప్రభుత్వ వైద్యశాలల, శ్మశానవాటికల శుభ్రత, మొక్కల పెంపకం లాంటివి వాటిలో స్వయంసేవకులు పాలుపంచుకుంటున్నారు.

**మాతృభాషా వికాసంలో సంఘము**

భాషతోనే భావన, భాష వల్లనే సంస్కృతి విలసిల్లుతుంది. ఇతర దేశాలలోని బాలబాలికలు చదువు ఆయా దేశ భాషలలో ఉంటుంది. ముఖ్యంగా మయన్మార్‌లోనైతే పూర్తిగా బర్మీస్ భాషలలోనే విద్యాబోధన జరుగుతోంది. సమాజ వ్యవహారాలు కూడా బర్మీస్ భాషనే ఉండటంతో హిందూ బాలబాలికలు, చిన్న వయస్సులోనే మాతృభాషకు దూరమవుతూ, నెమ్మదిగా విదేశీ సంస్కృతికి దగ్గరై మన హైందవ మూలాలను మరచిపోతుంటారు. ఈ పరిస్థితిని నివారించడానికి, మాతృభాషా వికాసానికి సంఘం 1972 నుంచి కృషిని ప్రారంభించింది. ముఖ్యంగా వేసవి సెలవులలో బాలబాలికలకు మాతృభాషా పాఠశాలలు నిర్వహిస్తుంటారు. హిందీ భాష మాట్లాడే వారుండే సుమారు 100 గ్రామాలలో ఈ పాఠశాలలు నడుస్తున్నాయి. అలాగే తమిళ గ్రామాలలో కూడా ఇటువంటి పాఠశాలలు ప్రారంభమయ్యాయి.

**రక్షాబంధన్ ద్వారా ప్రబోధం**

సంఘంలో ప్రముఖంగా ఆరు జరుపుకుంటున్నా, రక్షాబంధన్ ఒక సామాజిక, ఓ సౌభ్రాతృత్వ ఉత్సవంలా వికసించింది. రక్షాబంధన్ సందర్భంగా జరిగే ఉత్సవంలో ప్రభుత్వంలోని ప్రముఖులు పాల్గొంటుంటారు. రిలీజియస్ మినిస్టర్, భారత్‌లోని ఎంబాసిడర్‌లు దాదాపు ప్రతి సంవత్సరం పాల్గొంటుంటారు. 2020లో 2014 మాధ్యమంగా జరిగిన కార్యక్రమంలో వారు తమ సందేశాలను అందజేశారు. ఆ ఏడాది రక్షాబంధన్ సందర్భంగా రక్ష కడుతూ స్వయంసేవకులు సుమారు 25వేల ఇళ్లకు రక్షాబంధన్ సందేశాన్ని అందజేశారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యంగా పోలీస్ స్టేషన్‌లు, ఫైర్ స్టేషన్‌లలో కూడా రక్షాబంధన్ కార్యక్రమాలు జరుగుతుంటాయి.

**హిందూ బౌద్ధ సమన్వయ సాధనలో సంఘము**

సంఘ కార్యక్రమాలు ప్రముఖంగా హిందువులకే పరిమితమైనా హిందూ, బౌద్ధ సమన్వయ సాధనలో ప్రారంభం నుండే పనిచేస్తుంది. బౌద్ధ ప్రదర్శన కార్యక్రమాల ద్వారా బౌద్ధ సమాజానికి అత్యంత దగ్గరయ్యే ప్రయత్నం సంఘం చేస్తూనే ఉంది. అంతేకాకుండా వాజో (వాసో) మాసంలో (ఇది మన ఆషాఢ, శ్రావణంలో వస్తుంటుంది) బౌద్ధ భిక్షువులకు జరిపే అన్న, వస్త్రదాన కార్యక్రమాలు హిందువుల, బౌద్ధుల మైత్రికి సోపానాలు.

వ్యాసకర్త : ఆర్ఎస్ఎస్ ప్రచారక్, విశ్వవిభాగ్


సంఘంలో ప్రముఖంగా ఐదు జరుపుకుంటున్నా, రక్షాబంధన్ ఒక సామాజిక, ఓ సౌభ్రాతృత్వ ఉత్సవంలా వికసించింది. రక్షాబంధన్ సందర్భంగా జరిగే ఉత్సవంలో ప్రభుత్వంలోని ప్రముఖులు పాల్గొంటుంటారు. రిలీజియస్ మినిస్టర్, భారత్‌లోని ఎంబాసిడర్‌లు దాదాపు ప్రతి సంవత్సరం పాల్గొంటుంటారు. 2020లో 2014 మాధ్యమంగా జరిగిన కార్యక్రమంలో వారు తమ సందేశాలను అందజేశారు. ఆ ఏడాది రక్షాబంధన్ సందర్భంగా రక్ష కడుతూ స్వయంసేవకులు సుమారు 25వేల ఇళ్లకు రక్షాబంధన్ సందేశాన్ని అందజేశారు.

కథ

సాయంసంధ్యవేళ రోడ్లన్నీ వీధి దీపాలతో కళకళ లాడుతున్నాయి.

అడపా దడపా పక్షుల కూతలు ఉల్లాసాన్ని స్తున్నాయి. మెల్లగా ముసురుకుంటున్న చీకట్లు పనులు ముగించుకుని ఇంటిదారి పట్టమంటున్నాయి. అతి నెమ్మదిగా ఒక్కో అడుగు వేస్తూ వస్తున్న నిశికన్యలో, నిదుర పైటను నగరం తలపై ఎపుడెపుడు కప్పుదామా? అన్న ఆత్రం కనబడుతోంది. అప్పుడే అటుగా మెల్లిగా నడుచుకుంటూ వచ్చి అలవాటుగా సుప్రియ భోజనశాలలోకి ప్రవేశించాడు మధుకర్.

అవడానికి భోజనశాలే అయినా, అన్ని రకాల తినుబండారాలు, పండ్ల రసాలు, శీతల పానీయాలు ఏ సమయంలోనైనా దొరుకుతాయక్కడ. మరీ ఉన్నతవర్గపు ప్రజలు దీనిలోకి తొంగిచూడకున్నా, మధ్యతరగతి వారికి అనుకూలమైన భోజనశాల. ఉన్నంతలో పరిశుభ్రంగా వండి వడ్డిస్తారు. వ్యాపార కూడలికి దగ్గరగా ఉండటం వలన ఏ సమయంలోనైనా జనాలు తినడానికి వస్తూ, పోతూనే వుంటారు. కూలీనాలీ చేసుకు బతికే కార్మికులు కూడా చాయ్ కొరకు వస్తారు. ఏదో ఒకటి తిని పోతూ వుంటారు.



తన ఇంటికి దగ్గరగా ఉంది కాబట్టి రోజు చీకటి కమ్మేవేళ ఇక్కడికి వచ్చి టీ తాగి, సమోసానో, పావ్ బాజీనో తిని వెళ్లడం మధుకర్‌కు ఇష్టమైన దినచర్య. పనిలో పనిగా ఎన్నో రకాల మనస్తత్వాల మనుషులను గమనించడం కూడా భలేగా అనిపిస్తుంది అతడికి. వృత్తిరీత్యా కుటుంబాన్ని వదిలి ఒక్కడే ఈ ఊరిలో ఉండటంతో ఇలా రాక తప్పడం లేదు. భోజనశాల మేనేజర్ కూడా అందరితో కలుపుగోలుగా ఉంటాడు. తనకంటే వయసులో పెద్ద అనిపిస్తే అన్నా అని, చిన్న వారిని తమ్మీ అని పిలుస్తాడు. ఆడవారితో మర్యాదగా అక్కా చెల్లీ అంటూ ఆప్యాయంగా మాట్లాడటంతో ఆ హోటల్‌కు మంచి పేరు వచ్చింది.

తాను ఎప్పుడూ కూచునే మూల వైపు టేబుల్ దగ్గర నింపాదిగా కూచొని టీ, సమోసా ఆర్డర్ ఇచ్చి, వచ్చి పోయేవారిని కనుకొసల నుండి గమనిస్తున్నాడు మధుకర్. రెండు టేబుళ్ల ఆవల కూర్చున్న ఇద్దర బ్బాయిలు కాస్త గట్టిగానే మాట్లాడుకుంటూ, జబ్బలు చరుచుకుంటూ నవ్వుతుంటే అప్రయత్నంగా తన పెదాలు కూడా నవ్వుతో విచ్చుకుంటున్నాయి. అంతలోనే ఎవరైనా గమనిస్తున్నారేమో తనలాగే అన్న ఆలోచన రావడంతో మూతి బిగించి వేరేవైపు దృష్టి మరలుస్తున్నాడు.

ఇంకో టేబుల్ దగ్గర భార్యాభర్తలు ఇద్దరు పిల్లలతో వచ్చి కూచున్నారు. పిల్లవాడు ఐస్ క్రీమ్ కావాలంటే, చిన్నది జ్యూస్ కావాలంటోంది. వెయిటర్ తెచ్చేలోపు ఆగకుండా గోల చేస్తూ, అటూ ఇటూ కుర్చీల మధ్యలో పరుగులు తీస్తున్నారు. ఆ తల్లి దండ్రులు ముద్దుగా విసుక్కుంటుంటే, మధుకర్‌కు మాత్రం చూడముచ్చటగా అనిపిస్తోంది. తన భార్యా పిల్లలు గుర్తొచ్చారు. హోటల్‌కు వెళ్తే తన కూతురు ఎంత చెప్పినా వినకుండా తన ఒళ్ళోనే కూచొని మాంగో జ్యూస్ తాగుతుంది. అది గుర్తొచ్చి మధుకర్ మనసు మూలలో బాధ కలుక్కుమంది. అంతలోనే సర్దుకున్నాడు. త్వరలోనే తన కుటుంబం అంతా ఒక్క చోట ఉండేలా ప్రణాళిక చేస్తున్నాడు.

మరో టేబుల్ దగ్గర నలభై, నలభై ఐదు ఏళ్ల మధ్య వయసున్న ఇద్దరు, యాభై పైబడి వయసున్న అతను..ముగ్గురు కలిసి పిచ్చాపాటి రాజకీయాలు మాట్లాడుకున్నారు కాసేపు. బహుశా ఒకే ఊరి వారనుకుంటా. ఏదో పని కోసం వచ్చి అయిపోయాక తినడానికి వచ్చినట్టున్నారు. తర్వాత వ్యవసాయం పనులు, పంట రాబడి, తోట నష్టాలు, వాన కష్టాలు, ఇంటి బాధ్యతలు ఏకరవు పెట్టుకుంటూ బాధతో కాసేపు, నవ్వుతూ కాసేపు, పగలబడి నవ్వుతూ మరి కాసేపు చాలా మందికి కొంచెం వినోదాన్ని ఇస్తున్నారు. రైతుల కష్టాలు ఏ ప్రభుత్వం తీర్చలేదేమో అనిపించింది.

కాసేపయ్యాక ఒకతను కూతురితో వచ్చి తన పక్క బల్ల దగ్గరే కూచున్నారు. అతన్ని చూస్తే రోడ్డు పనులు చేసే కార్మికునిలా వున్నాడు. చొక్కా మాసి పోయి ఉంది. చొక్కా మధ్యలో ఒక గుండీ, చివరి గుండీ ఊడిపోయి ఉన్నాయి. పాంట్ కూడా కుడి మోకాలు దగ్గర చిరిగిపోయి ఉంది. అతని కూతురికి బహుశా ఆరు లేదా ఏడు ఏళ్లు ఉండొచ్చు. వేసుకున్న గౌను క్రొత్తగానే వున్నా, బహుశా ఆడుకుని అలాగే వచ్చిందేమో, కాస్త దుమ్ము అంటుకుంది. పోనీ టైల్‌కి వేసిన రబ్బర్ బ్యాండ్ కూడా ఎంతో కొత్తగా ఉంది. ఆసక్తిగా హోటల్ అంతా పరికించి చూస్తోంది. సన్నపాటి కుషన్‌తో ఉన్న కుర్చీ కాబట్టి చిన్నగా ఎగిరి కూచుంటూ సంతోషిస్తోంది. మేనేజర్ దగ్గరున్న కంప్యూటర్‌ను ఆసక్తిగా చూస్తోంది. ఆ పాప చూపులు చురుగ్గా ఉన్నాయి. మొత్తానికి హోటల్‌కు రావడం ఆ పాపకు ఇదే మొదటిసారి అనుకుంటా.

అతను వెయిటర్‌ను పిలిచి, 'ఒక దోశ' అని ఆర్డర్ ఇచ్చాడు. మీకేమి కావాలి? అడిగాడు వెయిటర్. తనకేమీ వద్దు అన్నాడతను. కొన్ని నిమిషాల్లోనే వేడివేడి దోశ, అల్లం చట్నీ, పల్లీ చట్నీ, సాంబార్‌తో తెచ్చి ఆ పాప ముందు ఉంచాడు. ఎంతో ఆనందంగా తినడం మొదలుపెట్టింది.

అప్పుడే అతని సెల్ ఫోన్ మ్రోగింది. ఆ ఫోన్ కూడా ఎప్పటిదో పాతకాలపు మోడల్‌లో ఉంది. అటువైపు ఎవరోగానీ, అతనితో సంబరంగా చెప్తున్నాడు ఇప్పుడు తన కూతురిని తీసుకోని హోటల్‌కు వచ్చానని, ఈరోజు అమ్మాయి పుట్టినరోజు అని. తాను చదివే తరగతిలో మొదటి ర్యాంక్ వస్తే దోశ తినిపిస్తానని చేసిన వాగ్దానం మేరకు అక్కడికొచ్చారని అతని మాటల్లో మధుకర్‌కు అర్థమైంది. కూతురి సంతోషం, ఆ తండ్రి కళ్ళల్లో స్పష్టంగా కనబడుతోంది. ఏ తల్లిదండ్రులైనా పిల్లల సంతోషాన్ని తమదిగా భావిస్తారు అనడానికి ఇదే ఉదాహరణ.

ఇంతలో ఫోన్‌లో అటువైపు వ్యక్తి ఏమన్నాడో, ఇతని గొంతులో చిన్న బాధా వీచిక వినబడింది.

# ఆత్మతృప్తి

## సుధా మైత్రేయి



నా దగ్గర ప్రస్తుతం అంత డబ్బు లేదు. 'ఇంటికెళ్లే సరికి నా భార్య ఉప్మా చేసి పెడుతుంది. ఇద్దరం ఇంట్లోనే తింటాం. కూతుర్ని మాత్రమే హోటల్‌కు తీసుకువచ్చా'అని చెప్పాడు.

ఇదంతా వింటూ చాయ్ తాగడం ముగించిన మధుకర్ ఆలోచిస్తూ సమోసా తింటున్నాడు. డబ్బున్నవాళ్లయినా, పేదవాళ్లయినా కన్నవారి ఆనందం కోసం ఏదైనా చేస్తారు కదా అనుకున్నాడు. పేద ఇంట్లో పుట్టినా ఆ పాపను చదువుల తల్లి అనుగ్రహించిందని మధుకర్‌కు చాలా సంతోషం అనిపించింది. వాళ్లకు ఏ విధంగా సాయపడగలను అని ఆలోచిస్తూ లేచాడు.

కౌంటర్ దగ్గరకు వెళ్లి బిల్లు చెల్లించి, ఇంకో రెండు దోశలకు కూడా డబ్బిచ్చాడు. ఆ రెండు అతనికి ఇవ్వమని మేనేజర్‌కు చెప్పి వారిని చూపించాడు. మేనేజర్ ఆశ్చర్యపోయి వారి బిల్లు మీరెందుకిస్తున్నారని అడిగాడు. మధుకర్... తాను విన్నదంతా చెప్పాడు.

'డబ్బులు ఎవరిచ్చారని అతను అడిగితే, మీరు తన ఫోన్ సంభాషణ మొత్తం విన్నానని చెప్పండి. ఈరోజు నీ కూతురి పుట్టినరోజు, తను తరగతిలో మొదటి ర్యాంక్ వచ్చిందని తెలిసి సంతోషించి ఈ రెండు దోశలు పాపకు బహుమతిగా ఇస్తున్నానని చెప్పండి. అలాగే పాపను బాగా చదువుకొమ్మని కూడా చెప్పండి. మరీ ముఖ్యంగా పుట్టినరోజు 'కానుక' అని నొక్కి వక్కాణించండి. ఎందుకంటే, నేను అతన్ని గమనించిన మేరకు 'స్వాభిమానం' గల మనిషి. ఊరికే ఇస్తే తీసుకునే రకం కాదు. అతని ఆత్మాభిమానం దెబ్బతిని బాధపడతాడు. కూతురి సంతోషాన్ని ఆస్వాదిస్తున్న అతడిని చిన్న బుచ్చటం మనిద్దరికీ భావ్యం కాదు' అని చెప్పి బయటకు వెళ్ళాడు. మధుకర్ మాటలకు మేనేజర్ ఎంతో సంబరంగా, తప్పకుండా మీ మాటలు మన్నిస్తానని, మనిషితనం అంటే ఏంటో రుచి చూపారని కరచాలనం చేశాడు. వెయిటర్‌ను పిలిచి అతనికి ఒక

**వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది**

దోశ ఇచ్చి ఇంకోటి ఇంటికి తీసుకెళ్లడానికి ప్యాక్ చేయమన్నాడు.

దోశతో వచ్చిన వెయిటర్‌తో, నేను ఒక్క దోశనే ఆర్డర్ ఇచ్చాను కదా మరోటి ఎందుకు తెచ్చారు అడిగాడు అతను. ఇంతలో మేనేజర్ వచ్చి నవ్వుతూ, 'నువ్వు ఫోన్‌లో మాట్లాడినదంతా విన్నాను. ఈరోజు నీ కూతురి పుట్టినరోజే కాకుండా మొదటి ర్యాంక్ కూడా వచ్చిందని తెలిసింది. అందుకే హోటల్ తరపున మీ ఇద్దరికీ మా కానుక ఇది. డబ్బులు చెల్లించాల్సిన పని లేదు' అన్నాడు.

ఆనందం నిండిన మనసుతో అతను కూతురితో, 'చూడు బిడ్డా! మంచిగా చదువుకుంటే ఇలాంటి కానుకలెన్నో వస్తాయి అన్నాడు. ఆ పాప మొహం వెన్నెల కురిసినట్టు వెలిగిపోతోంది. ఒక దోశను ఇంటికి తీసుకెళ్ళొచ్చా? అడిగాడతను. అలాగే.. కేక్, చాకలేట్స్ కూడా ప్యాక్ చేసి ఇస్తున్నాను. మీ ఇంట్లో అందరూ సంతోషంగా పుట్టినరోజు జరుపుకోండి' అన్నాడు మేనేజర్.

బయటినుండి ఇదంతా చూస్తున్న మధుకర్ గుండెల్లో ఏదో తెలియని తృప్తి. ఒకరి కళ్లల్లో మనవల్ల ఆనందం నిండితే, అది మన మనసును ఇంత తృప్తి పరుస్తుందని ఇపుడే తెలుసుకున్నాడు. 'ముహూర్తాలు పెట్టుకొని ఎక్కడికో వెళ్లి మంచిపనులు చేద్దాం అనుకునే బదులు మన చుట్టూ వున్న మనుషులకు కొద్దో గొప్పో సాయం చేస్తే కలిగే ఆనందం వేరు కదా' అనుకుంటూ ఇంటిదారి పట్టాడు.

చేసిన సాయం ఎన్నటికీ వృథా పోదు. ఆవగింజంత చేసినా, పది రెట్లయి తిరిగి మనల్ని చేరుతుందని పెద్దలు చెబుతారు కదా! ఎన్ని కోట్ల డబ్బులు గుమ్మరించినా దక్కని ఆనందం, అవసరంలో ఉన్న వాళ్ళని ఆదుకున్నప్పుడు మాత్రం కలుగుతుంది. ఆత్మతృప్తి ముందు ఏదైనా చిన్నదే అవుతుంది. కొత్త ఉత్సాహమేదో నరనరాల్లో పాకుతున్న భావన. హుషారుగా ఇంటికి చేరి తన భార్యాపిల్లలతో సరదాగా కాసేపు ఫోన్ లో మాట్లాడి ప్రశాంతంగా నిద్రపోయాడు మధుకర్. ★




వందేమాతరం | సుజలాం | సుఫలాం | మలయజ శీతలామ్ సస్యశ్యామలాం మాతరం | శుభ్రజ్యోత్స్న పులకిత యామినీమ్ | పుల్ల కుసుమిత ద్రుమదళ శోభినీమ్ | సుహాసినీం

## వందేమాతరం

*సుజలాం సుఫలాం మలయజ శీతలామ్*
*సస్యశ్యామలాం మాతరం వందేమాతరం*
*శుభ్రజ్యోత్స్న పులకిత యామినీమ్*
*ఫుల్ల కుసుమిత ద్రుమదళ శోభినీమ్*
*సుహాసినీం సుమధుర భాషిణీమ్*
*సుఖదాం వరదాం మాతరం వందేమాతరం*

*కోటి కోటి కంఠ కలకల నివాద కరాలే*
*కోటి కోటి భుజై ధృత ఖర కరవాలే*
*అబలాకేనో మాం ఎతో బలే*
*బహుబల ధారిణీం నమామి తారిణీం*
*రిపుదల వారిణీం మాతరం వందేమాతరం*

# భారతీయాత్మపై చెరగ



నెలవంకలో ఆ వంపు ఎందుకు వచ్చింది? రామకృష్ణ పరమహంస ఒకసారి సినీవాలీ లేదా నెలవంక అనే అర్థం వచ్చే పేరు ఉన్న కవిగారిని అడిగారట. అది బ్రిటిష్‌వాడు బూటుకాలితో తన్నడం వల్ల వచ్చిన వంపు అన్నాడట, నవ్వుతూ ఆ కవి. ఆ కవి బంకించంద్ర చటర్జీ. 'ఆనందమఠం' అనే మహోన్నత చారిత్రక నవలను అందించిన గొప్ప రచయిత. వందేమాతర గీతం జాతికి అందించినది ఆ నవలే. ఈ నవల జాతిలో 'స్వ' స్పృహను రగిలించ డానికి ఉద్దేశించినది. ఆంగ్లేయుల కారణంగా మనం కోల్పోయినదేమిటో ఆనాడే గొప్పగా గుర్తించిన రచయిత బంకించంద్ర. ఆయన నవలాకారుడు, కవి, పత్రికా రచయిత. పరమహంస, బంకింబాబు గొప్ప మిత్రులు. సరదాగానే చెప్పినా, ఆ మాట బంకింబాబు గుండెలో తుపానులా వీస్తున్న స్వేచ్ఛా పవనాలు ఎంత బలమైనవో చెప్పేదే. భారత స్వాతంత్ర్యోద్యమానికి వందేమాతరం గేయం కరదీపికగా ఉపకరించిం దంటే అతిశయోక్తి కాదు. బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమంలో వందేమాతరం నినాదం సమర శంఖంలా మోగింది. తరువాత బిపిన్‌చంద్రపాల్ ఒక పత్రిక నెలకొల్పాలని భావించినప్పుడు ఆ పత్రికకు వారు ఎంపిక చేసుకున్న పేరు– వందేమాతరం. వందేమాతరం గీతాన్ని బంకించంద్ర చటర్జీ సంస్కృతంలో రాశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సమయంలో వచ్చిన బంకింబాబు జయంతి సందర్భంగా ఆ గేయం, ఆ నవల, ఆ మహావ్యక్తి గురించి కొంచెం గుర్తు చేసుకుందాం.

వందేమాతరం గేయానికి విశేష ప్రాచుర్యం తెచ్చిన ఘనత భారత జాతీయ కాంగ్రెస్‌కు దక్కుతుంది. 1896లో కలకత్తాలోని బేడెన్ మైదానంలో జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాలు జరిగాయి. అందులోనే ఈ గేయాన్ని మొదట మరో మహా రచయిత, కవి రవీంద్రనాథ్ టాగూర్ గానం చేశారు. 1901లో మళ్లీ కలకత్తాలోనే కాంగ్రెస్ సమావేశాలు జరిగినప్పుడు దఖినా చరణ్ సేన్ ఈ గేయాన్ని ఆలపించారు. బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమం నేపథ్యంలో 1905లో కాశీలో జరిగిన కాంగ్రెస్ సమావేశాలలో కవయిత్రి సరళాదేవి

1923లో వందేమాతర గీతానికి వేసిన ఊహాచిత్రాలు



సుమధుర భాషిణీమ్
సుఖదాం వరదాం మాతరం

కోటి కోటి కంఠ కలకల
నినాద కరాలే
కోటి కోటి భుజై ధృత
ఖర కరవాలే

అబలాకేనో మాం
ఎతో బలే బహుబల
ధారిణీం

నమామి తారిణీం

రిపుదల వారిణీం
మాతరం

శ్యామలాం, సరలాం,
సుస్మితాం, భూషితాం
ధరణీం, భరణీం, మాతరం

*తుమి విద్యా తుమి ధర్మ*
*తుమి హృది తుమి మర్మ*
*త్వంహి ప్రాణః శరీరే*
*బహుతే తుమి మా శక్తి*
*హృదయే తుమి మా భక్తి*
*తో మారయి ప్రతిమాగడి మందిరే మందిరే వందేమాతరం*

*త్వంహి దుర్గా దశ ప్రహరణధారిణీ*
*కమలా కమలదళ విహారిణీ*
*వాణి విద్యాదాయినీ, నమామిత్వాం, నమామి కమలాం*
*అమలాం, అతులాం, సుజలాం, సుఫలాం,మాతరం వందేమాతరం*
*శ్యామలాం, సరలాం, సుస్మితాం, భూషితాం*
*ధరణీం, భరణీం, మాతరం వందేమాతరం – వందేమాతరం*

# ని సంతకం

చౌధురాణి ఆలపించారు. అక్టోబర్‌, 1937న జాతీయ గీతంగా కాంగ్రెస్‌ స్వీకరించింది.

భారత జాతీయ కాంగ్రెస్‌ స్థాపనకు ముందు, ఇంకా చెప్పాలంటే ప్రథమ స్వాతంత్య్ర సమరం–1857 కంటే ముందే భారతదేశంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా, అంటే ఈస్టిండియా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయి. అలాంటిదే 1770–1820 మధ్యకాలంలో బెంగాల్‌ ప్రాంతంలో జరిగిన సన్యాసుల తిరుగుబాటు. ఆ ఇతివృత్తంతో రాసినదే 'ఆనందమఠం' నవల. 1757 ప్లాసీ యుద్ధంలో బెంగాల్‌ నవాబు సిరాజుద్దౌలా మీద ఈస్టిండియా కంపెనీ విజయం సాధించిన తరువాత భారతీయ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పునాదులు కదలిపోవడం మొదలయింది. అంతగా చెలరేగి పోయింది కంపెనీ సిబ్బంది. కరవు కాటకాలు, దుర్భిక్షం నేపథ్యంలోను పన్నులు వసూలు చేయడం మానని కంపెనీ అధికారుల మీద సన్యాసుల ఆధ్వర్యంలో జరిగిన సాయుధ తిరుగుబాటును ఈ నవలలో చిత్రించారు.

ఆ తిరుగుబాటును చిత్రించడంలో బంకింబాబు ఉద్దేశం కేవలం కంపెనీ మీద వ్యతిరేకతను పెంచడమే కాదు, బెంగాలీలలో, భారతీయులలో సాంస్కృతిక పునరుజ్జీవనం తేవడానికి కూడా. సన్యాసుల తిరుగుబాటు మొదలైన తరువాత ఈస్టిండియా కంపెనీ సన్యాసులూ, ఫకీర్లు ఆలయాలు, ప్రార్థనా స్థలాలకు యాత్ర చేయడం మీద నిషేధం విధించింది. ఈ అంశాన్నే బంకింబాబు ప్రధానంగా చర్చించారు. బీర్‌భూం అనే ప్రాంతమే ఈ నవలకు నేపథ్యం. ఎక్కువ సన్నివేశాలు అడవిలో ఉండే ఆలయం, పాత భవంతులలో, రహస్యంగా నిర్వహించే ఆశ్రమాలలో జరిగినట్టుగా రాశారు.

బెంగాల్‌ మేధోవర్గాన్ని తట్టి లేపడానికి బంకించంద్ర సాహిత్యాన్ని ఆయుధం చేసుకున్నారు. తన ఆశయాన్ని వెల్లడించడానికి 'బంగదర్శన్‌' అనే పత్రికను (1872) స్థాపించారు. బెంగాలీలలో అస్తిత్వంతో పాటు, జాతీయవాదాన్ని కూడా ఈ పత్రిక తట్టి లేపింది. తన పత్రిక అక్షరాస్యులు, మేధావులకీ– నిరక్షరాస్యులకీ మధ్య వారధిలా ఉండాలని ఆశించారు. బంకింబాబుకు సంస్కృతమంటే అమితమైన ప్రీతి. కానీ బెంగాలీ భాషను ప్రజల భాషగా మలచడానికి ఆయన ఆ భాషలోనే రచనలు ఆరంభించారు. కానీ ఆయన మొదటి నవలను మాత్రం ఆంగ్లంలోనే రాశారు. కపాలకుండలి (1866), దేవీ చౌధురాణి, బిషబృక్ష, చంద్రశేఖర్‌ (1877)తో పాటు రాజమోహానుని భార్య, కృష్ణకంటేర్‌ ఆకాంక్ష అనే రచనలు కూడా వెలువరించారు. దుర్గేశనందిని ఆయన తొలి బెంగాలీ నవల. ఇది బెంగాలీ హృదయాన్ని ఒక తుపానులా చుట్టుముట్టిందని దేవేంద్రనాథ్‌ టాగూర్‌ అన్నారు. ఆయన రాసిన మృణాళిని నవల కూడా ఎంతో ప్రాధాన్యం కలిగినది. బెంగాల్‌ మీద జరిగిన తొలి ముస్లిం దాడి (1869) దీనికి నేపథ్యం. మొత్తం 13 నవలలు రాశారాయన.

బంకించంద్ర చటర్జీ (జూన్‌ 27,1838– ఏప్రిల్‌ 8, 1894) ప్రస్తుత పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లాలో కాంతాపుర అనేచోట పుట్టారు. ప్రథమ స్వాతంత్య్ర సంగ్రామానికి ఆయన ప్రత్యక్ష సాక్షి. అప్పటికి ఆయన బీఏ చదువుతున్నారు. 1859లో డిగ్రీ తెచ్చుకున్న తరువాత కలకత్తా లెఫ్టినెంట్‌ గవర్నర్‌ ఆయనను డిప్యూటీ కలెక్టర్‌గా నియమించారు. 31 ఏళ్ల ప్రభుత్వ సేవల తరువాత 1891లో ఆయన పదవీ విరమణ చేశారు.

బంకింబాబు తన ఆలోచనకు అక్షరరూపం ఇవ్వడానికి చారిత్రకత అనే సూత్రాన్ని స్వీకరిస్తారు. గతాన్ని గుర్తు చేయడం ద్వారా, దానిని వర్తమాన తరం దృష్టిపథంలోకి తీసుకురావడం ద్వారా జాతీయతా స్పృహను మేల్కొల్పవచ్చునని ఆయన విశ్వసించారు. ఇంకా చెప్పాలంటే, ఆ కవి కాలం నాటికి నెలకొన్న దుర్భర పరిస్థితులను గతంలోని స్వర్ణయుగంతో పోల్చి చూపడానికీ, తద్వారా

## ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

**కొన్ని శతాబ్దాల తరువాత జాతీయ భావానికి ప్రాణప్రతిష్ట చేసే సందర్భం 18వ శతాబ్దంలో వచ్చింది. అందుకు దోహదం చేసినవారిలో బంకించంద్ర ప్రప్రథములు. ప్రపంచ చరిత్రలోనే కీర్తిగాంచిన మన స్వాతంత్ర్య పోరాటానికి తాత్విక నేపథ్యాన్ని కూర్చిన జాతీయ భావనను బంకించంద్ర తన పాటలో ఎలా పొందుపరిచారు? దేశమాతను దుర్గగా ఆయన దర్శించారు. రాక్షస సంహారానికి పురాణాలలో ప్రసిద్ధిగాంచిన దుర్గామాత తన శక్తిని మళ్లీ తనలో ఆవాహన చేయవలసిందని తన పుత్రులను అడుగుతుంది.**


ప్రజలలో ఆత్మగౌరవాన్ని పెంచడానికీ ఆయన ప్రయత్నించారు. గత స్మృతులు జాతీయతా భావాలను రగుల్కొల్పడంలో దోహదపడతాయని భావించారు.

మరీ పెద్దదీ, మరీ చిన్నదీ కాని ఆనందమఠం నవల ఇతివృత్తం ఏమిటి? మహేంద్ర, కల్యాణి అనే దంపతులను పరిచయం చేయడంతో ఈ నవల ఆరంభమవుతుంది. పదచిన్హ అనే వారి గ్రామం అప్పటికే కరవు కాటకాలతో అలమటిస్తున్నది. వారికి కూడా ఆహారం, నీరు లేవు. అందుకే ఆ గ్రామం వీడి సమీపంలోని నగరానికి తరలిపోయి, ఏదో పని చేసుకుని బతకాలని అనుకుంటారు. నిజానికి వీరు జమిందారులు. నగరానికి వెళుతున్నప్పుడే ఆ ఇద్దరు వేరైపోతారు. కల్యాణి అడవిలో తప్పిపోతుంది. పైగా దారి దోపిడీ దొంగల పాలపడుతుంది. వారిని తప్పించుకోవడానికి చాలా దూరం పరుగు తీసి ఒక నదీతీరంలో స్పృహ కోల్పోతుంది. ఆమెను జీవన్ అనే ఒక 'సనాతన్' తన ఆశ్రమంలో చేరుస్తాడు. జీవన్ సన్యాసి రూపంలో ఉంటాడు. కానీ ఇతడు ఈస్టిండియా కంపెనీ మీద తిరుగుబాటు చేస్తున్న బృందంలో ఒకడు. అదే సమయంలో కల్యాణి భర్త మహేంద్ర ఉద్యమంలో చేరిపోవాలని, మాతృ భూమిని సేవించుకోవాలని అనుకుంటాడు. తాను కూడా భర్తకు ఈ విషయంలో సాయపడాలని కల్యాణి నిశ్చయించుకుంటుంది. ఆ సమయంలోనే మహాత్మా సత్య అనే సన్యాసి వారితో కలుస్తాడు. తరువాత ఇతడిని కంపెనీ పోలీసులు అరెస్టు చేస్తారు. మహేంద్రకు ఉద్యమ నాయకుడు బంగోమాత మూడు అవతారాల గురించి వివరిస్తాడు. నిన్న మన అమ్మ జగద్ధాత్రి. ఇవాళ్టి అమ్మ కాళి, రేపు అమ్మగా మనం కొలిచేది దుర్గ అని వివరిస్తాడు. చివరికి కంపెనీ సేనలు సన్యాసుల ఆశ్రమం మీద దాడికి దిగుతాయి. సన్యాసుల సైన్యం ఓడిపోతుంది. ఒక వెన్నెల రాత్రి ఉద్యమకారులు అడవిలో గుర్రాల మీద వెళుతూ వందేమాతర గీతం ఆలపించే సన్నివేశం గమనిస్తే సౌందర్యారాధకుడైన భావునిగా బంకింబాబు దర్శనమిస్తారు.

ఆత్మగౌరవం కలిగిన జాతిగా తిరిగి ఆవిర్భవించడానికి భారతదేశం కన్న కలను ఆనందమఠం నవలలో బీజప్రాయంగా దర్శిస్తాం. ఆ నవలను బంకిం బాబు ఐదు పర్యాయాలు తిరగరాశారు. ఐదో ప్రతి ప్రమాణికమైనదిగా ప్రసిద్ధి గాంచింది. దీనిని తన సంపాదకత్వంలో వెలువడిన బంగదర్శన్‌లోనే 1881 నుంచి 1882 మధ్య ధారావాహిక నవలగా వెలువరించారు. భారతదేశంలో వెలువడిన తొలి రాజకీయ నవల ఆనంద మఠమని చాలామంది విమర్శకుల అభిప్రాయం. హిందూ విశ్వాసాలను భావవాదంతో ఆదర్శనీయంగా చిత్రించి వాటిని పునరుత్తేజింప చేయడమే ఆయన ఆశయం. ఇంకా చెప్పాలంటే బెంగాలీలు కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి తేవడానికి రచనల ద్వారా ఆయన ప్రయత్నం చేయ దలిచాడని కూడా కొందరు విమర్శకులు చెబుతారు. కానీ భావాత్మకమైన తన ఆశయానికి తగ్గట్టు బలీయమైన పాత్రలను, సన్నివేశాలను ఆయన కల్పించారు. వర్తమాన తరాన్ని తట్టి లేపి, ఒక గొప్ప ఆశావహమైన భవిష్యత్తు వైపు అడుగులు వేసేటట్టు చేయడానికి గతాన్నీ, అందులోని వైభవాన్నీ బంకింబాబు ఆశ్రయించారు. వర్తమాన తరాలను జాతీయవాదం వైపు మళ్లించడంలో ఆయన ఆశయం ఒకటే. జాతీయవాదంలోనే ఆశావాదమూ అంతర్లీనంగా ఉంటుంది. ఆయన తొలితరం ఆధునిక జాతీయవాది. జాతీయవాదం అనే అంశాన్ని నిర్వచించిన వారిలో ప్రథముడు కూడా. అందుకే దేశం ఆయన కల్పనలో మాతృమూర్తి కాగలిగింది. ఆయన ఆనందమఠంలో ఆవిష్కరించిన భావన ఇదే కావచ్చు. జాతీయతావాదం, హిందూ ఆధ్యాత్మిక తలను మేళవిస్తూ ఆయన ఆనందమఠంలో శిల్పించిన భావనే తల్లి భారతిగా రూపుదిద్దుకుంది. ఆమె ఒకప్పుడు రత్నరాసులతో తులతూగింది. ఇప్పుడు గర్భదారిద్ర్యం అనుభవిస్తున్నది. అందుకే తాను కోల్పోయిన గత వైభవాన్ని సాధించిపెట్టమని ఈ తల్లి తన సంతానాన్ని అర్థిస్తున్నది కూడా. అదే సమయంలో ఆ మాతృమూర్తిని శక్తి స్వరూపిణిగా చిత్రించారు బంకించంద్ర. వందేమాతర గీతంలో కనిపించే తల్లి ఆమెయే.

కొన్ని శతాబ్దాల తరువాత జాతీయ భావానికి ప్రాణప్రతిష్ట చేసే సందర్భం 18వ శతాబ్దంలో వచ్చింది. అందుకు దోహదం చేసినవారిలో బంకించంద్ర ప్రప్రథములు. ప్రపంచ చరిత్రలోనే కీర్తిగాంచిన మన స్వాతంత్ర్య పోరాటానికి తాత్విక నేపథ్యాన్ని కూర్చిన జాతీయ భావనను బంకించంద్ర తన పాటలో ఎలా పొందుపరిచారు? దేశమాతను దుర్గగా ఆయన దర్శించారు. రాక్షస సంహారానికి పురాణాలలో ప్రసిద్ధిగాంచిన దుర్గామాత తన శక్తిని మళ్లీ తనలో ఆవాహన చేయవలసిందని తన పుత్రులను అడుగుతుంది. ఈ పాట తొలితరం స్వరాజ్య సమరయోధులను ఎంతగా ప్రభావితం చేసిందంటే, వారి ఒక చేతిలో భగవద్గీత, మరొక చేతిలో రివాల్వర్....నాలుక మీద 'వందేమాతరం' నినాదం.

**జాగృతి డెస్క్**





# భారతగడ్డపై తొలి చెస్ ఒలింపియాడ్

మేథో క్రీడ చదరంగం (చెస్) ఇతిహాస కాలంలోనే భారత్‌లో ఉద్భవించి ప్రపంచ దేశాలకు విస్తరించింది. అంతర్జాతీయ క్రీడగా ఎదిగిన చదరంగంలో గత వంద సంవత్సరాలుగా చెస్ ఒలింపియాడ్‌ను నిర్వహిస్తున్నారు. 44వ ఒలింపియాడ్‌కు భారత్‌లోని చెన్నై నగరం ఆతిథ్యమిస్తోంది. మహాబలిపురం వేదికగా జులై 28 నుంచి 14 రోజులపాటు జరిగే ఈ పోటీల టార్చ్ రిలే కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.

భారతగడ్డపై రూపుదిద్దుకొన్న చెస్ 'ఇంతింతై..' అన్నట్లుగా ప్రపంచవ్యాప్తంగా 180కి పైగా దేశాలకు విస్తరించింది. అంతర్జాతీయ క్రీడాంశాలలో ఓ ప్రధాన క్రీడగా ఉన్న చదరంగంలో పురుషుల, మహిళల వ్యక్తిగత పోటీలతో పాటు టీమ్ విభాగంలో సైతం అంతర్జాతీయ చదరంగ సమాఖ్య పోటీలు నిర్వహిస్తూ వస్తోంది. వివిధ దేశాలకు చెందిన జాతీయ జట్ల మధ్య రెండేళ్లకోసారి చెస్ ఒలింపియాడ్ పోటీలు నిర్వహిస్తూ వస్తున్నారు. మొదటి ఒలింపియాడ్‌ను 1927లో నిర్వహించారు. ప్రపంచ చెస్‌లో ఓ బలీయమైన శక్తిగా రూపుదిద్దుకున్న భారత్ మొదటిసారిగా 44వ చెస్ ఒలింపియాడ్‌కు భారత్ ఆతిథ్యమిస్తోంది. ఈ ప్రపంచ చదరంగ సంగ్రామంలో పాల్గొనడానికి 188 దేశాలకు చెందిన వందలాది మంది క్రీడాకారులు తరలివస్తున్నారు.

వాస్తవానికి 2022 చెస్ ఒలింపియాడ్‌ను రష్యా నిర్వహించాల్సి ఉంది. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఆ అవకాశం భారత్‌కు దక్కింది. అనుకోకుండా దొరికిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోడానికి భారత చదరంగ సమాఖ్య నడుం బిగించింది. ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయి. మూడు దశాబ్దాల విరామం తర్వాత ఆసియా గడ్డపై చెస్ ఒలింపియాడ్‌కు ఆతిథ్యమిస్తున్న తొలి దేశంగా భారత్ రికార్డుల్లో చేరనుంది. పురుషుల, మహిళల టీమ్ విభాగాలలో జరిగే చెస్ ఒలింపియాడ్‌లో మొత్తం 188 దేశాలకు చెందిన 343 జట్లు తలపడటానికి రంగం సిద్ధమయింది.



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

## 75 నగరాలకు క్రీడాజ్యోతి...

ఒలింపిక్స్ తరహాలో చెస్ ఒలింపియాడ్‌లో సైతం క్రీడాజ్యోతి కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్వాహక సంఘం నిర్ణయించింది. న్యూఢిల్లీ ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో భారత చదరంగ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌కు ప్రధాన మంత్రి మోదీ క్రీడాజ్యోతిని అందచేయటంతో టార్చ్ రిలే కార్యక్రమానికి తెరలేచింది. దేశం ఉత్తర భాగంలోని లే, శ్రీనగర్; పశ్చిమభారత్‌లోని జైపూర్, సూరత్, ముంబై; మధ్యభారత్‌లోని భోపాల్, పట్నా, తూర్పుభారత్‌లోని కోల్‌కతా, గాంగ్టక్ నగరాల మీదుగా.. హైదరాబాద్, బెంగళూరు, త్రిసూర్, పోర్ట్ బ్లేయర్, కన్యాకుమారి మీదుగా జులై 27 నాటికి మహాబలిపురం నగరానికి క్రీడాజ్యోతి చేరనుంది. పది దశాబ్దాల చదరంగ ఒలింపియాడ్ చరిత్రలో క్రీడాజ్యోతి కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటిసారి. చదరంగ క్రీడ గొప్పతనాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పడానికి ఈ క్రీడాజ్యోతి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఐదుసార్లు ప్రపంచ చెస్ విజేత, సూపర్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ ప్రకటించాడు.

## భారత్‌కు ఘనమైన రికార్డు

చదరంగంలో భారత్‌కు ఘనచరిత్రే ఉంది. చెస్ ఒలింపియాడ్‌లో సైతం భారత్ 2014లో కాంస్యం, 2020లో స్వర్ణం, 2021లో కాంస్య పతకాలు సాధించింది. రష్యా, బ్రిటన్, నార్వే, చైనా లాంటి దేశాలకు గట్టిపోటీ ఇస్తూ ప్రపంచ మేటి జట్లలో ఒకటిగా గుర్తింపు సంపాదించింది. గత చెస్ ఒలింపియాడ్‌లో కాంస్య పతకంతో సరిపెట్టుకున్న భారత్ ప్రస్తుత టోర్నీలో మాత్రం ఆతిథ్య హోదాలో మరింత మెరుగ్గా రాణించే అవకాశం ఉంది. పురుషుల, మహిళల విభాగాలలో మొత్తం 20 మంది సభ్యులతో కూడిన భారత జట్లకు విశ్వనాథన్ ఆనంద్ మెంటార్‌గా వ్యవహరించనున్నారు. ఒలింపియాడ్‌లో పాల్గొనే భారత జట్లను అఖిల భారత చెస్ సమాఖ్య ఖరారు చేసింది. ఇండియా-ఏ, ఇండియా-బీ జట్లలో మొత్తం 20 మంది క్రీడాకారులకు ర్యాంకింగ్స్ ఆధారంగా చోటు కల్పించింది. భారత పురుషుల, మహిళల- ఏ జట్లలోనే తెలుగు రాష్ట్రాల గ్రాండ్ మాస్టర్లు పెంటేల హరికృష్ణ, ఇరిగేసి అర్జున్, కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక చోటు దక్కించుకున్నారు.

వరంగల్ యువ సంచలనం, తెలంగాణ తొలి గ్రాండ్‌మాస్టర్ ఇరిగేసి అర్జున్ తన కెరియర్‌లో తొలిసారిగా చెస్ ఒలింపియాడ్‌కు ఎంపికయ్యాడు. ఇటీవలే ముగిసిన పలు అంతర్జాతీయ టోర్నీలతో పాటు జాతీయ చెస్ టోర్నీలోనూ విజేతగా నిలవడం ద్వారా భారతజట్టులో చోటు సంపాదించాడు. చెస్ ఒలింపియాడ్ చరిత్రలో భారతజట్టులో తెలుగు రాష్ట్రాలకు చెందిన నలుగురు గ్రాండ్‌మాస్టర్లు చోటు సంపాదించడం తొలిసారి. విశ్వనాథన్ ఆనంద్ మాటల్లో చెప్పాలంటే స్వదేశీగడ్డపై తొలిసారిగా జరుగుతున్న ఈ ప్రపంచ చదరంగ మహాసంగ్రామంలో భారత్ ఏదో ఒక పతకం నెగ్గి తీరడం ఖాయం. రెండు వారాలపాటు జరిగే ఈ ప్రపంచ చదరంగం పోటీలు ప్రధానంగా భారత చెస్ అభిమానుల మెదడుకు మేత మాత్రమే కాదు, పసందైన చదరంగ విందు అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ★

*గమనిక: గతవారం సంచిక (జూన్ 20-26)లో సాంకేతిక లోపం కారణంగా క్రీడ పేజీ రెండు చోట్ల ప్రచురితమైంది. పొరపాటుకు చింతిస్తున్నాం.*

# విజ్ఞానంతోనే ధర్మ ప్రచారం



ధర్మ ప్రచారం విద్య, విజ్ఞానంతో ముడిపడి ఉందని, విద్యను రక్షించు కోవాలి.. విద్వాంసులను పోషించాలన్నది తమ విధానమని కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారు పేర్కొన్నారు. ధర్మపరిరక్షణ, ధర్మవ్యాప్తికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పడవలసి ఉందని, తమ పీఠం తరపున ఆ దిశగా ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. సికింద్రాబాద్‌లోని స్కందగిరి సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం ప్రాంగణంలో జూన్ 17వ తేదీ శుక్రవారం సాయంవేళ ధర్మనిరతిపై ప్రత్యేకంగా అనుగ్రహభాషణ చేశారు. ధర్మ పరిజ్ఞానం పెంపు, వ్యాప్తికి ప్రతి ఒక్కరు తమ వంతు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. స్వామి వారి అభిభాషణ సారాంశం... 'మనిషి ఎంత సాధించినా ధర్మమార్గం వీడరాదు. ధర్మాచరణే సన్మార్గంలో నడిపిస్తుంది. తమ పెద్దలు చెప్పారనో, ధర్మాన్ని అతిక్రమిస్తే దోషం వాటిల్లుతుందనే భావనతోనో ధర్మాచరణ ఉండేది. కాలం మారుతోంది. పూర్వ విధాన పునరుజ్జీవనానికి, ధర్మ ప్రచారం కోసం ప్రత్యేక వ్యవస్థ రూపొందవలసిన అవసరం ఉంది. ధర్మపరిరక్షణ కోసం పాదయాత్రలకు ప్రణాళిక రూపొం దిస్తున్నాం. అందులో భాగంగా విజయవాడ నుంచి హంసలదీవి వరకు నదీతీరంలో ఆ కార్యక్రమం చేపట్టబోతున్నాం. వేదవిద్యను మరింత ప్రోత్సహించేందుకు, స్మార్తం బోధనకు, వేద పాఠశాలలో పాఠ్యాంశాల (సిలబస్)పై సమీక్ష జరుగుతోంది. ఇతర రంగాలలో మాదిరిగా ఆధ్యాత్మికం లోనూ ఏకగవాక్ష (సింగిల్ విండో) విధానం ఉండాలి. ఇతర వృత్తి విద్యల మాదిరిగానే వేదం, శాస్త్రం, తర్కం, ఛందస్సు లాంటి వైదిక విద్యల సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంటే ఆసక్తి కలవారు నచ్చిన అంశాలను ఎంచుకుని అధ్యయనం చేసే అవకాశం ఉంటుంది. ఈ దిశగా దృష్టి సారించాం. ఆధ్యాత్మిక విశేషాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస ప్రజలలో పెరుగుతున్నందున వారి సందేహాలకు, ఆశయాలకు సరైన వివరణ ఇవ్వాలి. దేవతార్చన, పంచాంగం చూసుకోవడం, యజ్ఞోపవీతధారణ వంటి వాటిపై ప్రాథమిక అంశాలను సులువుగా అర్థమయ్యేలా తెలియచెప్పవలసి ఉంది. అలాగే ప్రజలు తమ తమ గ్రామాలలోని ఆలయాలలో అర్చకులు, వైదిక ప్రముఖుల నుంచి వీటిని నేర్చుకోవచ్చు. 'ధర్మ పరిచయం' అనే పథకం ద్వారా వైదిక విద్యల గురించి ప్రాథమిక సమాచారాన్ని అందుబాటులోకి తెస్తున్నాం. దీనికింద సనాతన ధర్మం, శిల్పశాస్త్రం, వాస్తు, గోసంరక్షణ, పతంజలి యోగశాస్త్రాలు, సంగీతం, నాట్యశాస్త్రం తదితర అంశాలపై నిష్ణాతులతో ప్రాథమిక అవగాహన కల్పిస్తున్నాం. లోతైన అధ్యయనానికి పాఠ్యాంశాలు రూపొందుతున్నాయి.'

ఈ సందర్భంగా స్వామిజీ ముఖాముఖీ ప్రచురితమైన 'జాగృతి' సంచికను వారి స్వహస్తాలతో ఆవిష్కరించారు. ★

# రామాయంపేట, తడ్కల్‌లలో ప్రాథమిక శిక్షావర్గలు

**మెదక్ :** మెదక్ జిల్లా ప్రాథమిక శిక్షావర్గ రామాయంపేటలోని శ్రీవివేకానంద ఆవాసంలో జూన్ 7న ప్రారంభమై 13 సాయంత్రం సార్వజనిక ఉత్సవంతో ముగిసింది. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు, వ్యవసాయ దారులు సహా 103 మంది శిక్షార్థులు పాల్గొన్నారు. సార్వజనిక ఉత్సవానికి సీనియర్ న్యాయవాది తూముల కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ ఓంకార్, జిల్లా వ్యవస్థా ప్రముఖ్ పండరినాథ్, జిల్లా ప్రచారక్ తదితరులు పాల్గొన్నారు. ★






**కంగ్టి :** సంగారెడ్డి జిల్లా ప్రాథమిక శిక్షావర్గ జూన్ 3 నుండి 9 వరకు కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. జిల్లాలోని అన్ని (9) ఖండలు, అన్ని (6) నగరాల నుండి పాల్గొన్నారు. మొత్తం 57 స్థలాల నుండి 181 మంది శిక్షార్థులు పాల్గొన్నారు. వీరిలో 14 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయస్సు వారూ ఉన్నారు. సార్వజనికోత్సవంలో ముఖ్య అతిథిగా నందు జోషి, (వడగావ్ మహరాజ్) ప్రధాన వక్తగా మెదక్ విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో విభాగ్ సహ కార్యవహ బొల్లి నరసింహులు, జిల్లా కార్యవాహ రవి తదితరులు పాల్గొన్నారు. ★



# స్ఫూర్తిప్రదం 'శివభారతం'

**'ఛత్రపతి శివాజీ గురించి అనేక పుస్తకాలు ఉన్నాయి. విదేశీయులు కూడా అనేక విషయాలు రాశారు. అవన్నీ ఆయన జీవితాన్ని గురించి వివరాలు. 'శివభారతం' మాత్రం శివాజీ జీవితపు స్ఫూర్తిని, ప్రేరణను మన అనుభూతికి తెస్తుంది. అది ఈ కావ్యం ప్రత్యేకత' అని ఆర్.ఎస్.ఎస్. అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులు రామ్‌మాధవ్ అన్నారు. లోక కల్యాణాన్ని సాధించడం కావ్యపు లక్ష్యమని, దానిని శివభారతం పూర్తిగా నెరవేర్చిందని అభిప్రాయ పడ్డారు. భాగ్యనగర్ కూకట్‌పల్లిలోని పి.ఎం.ఆర్.పారశాల ఆడిటోరియం జూన్ 18న 'శివభారతం' కావ్య పునర్ముద్రణ ప్రతి ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొన్నారు.**

ఈ గ్రంథ ప్రచురణకు రచయిత గడియారం వేంకటశేష శాస్త్రి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అయిన సమాజ శ్రేయస్సు కోసం వాటిని లెక్క చేయకుండా ముందుకు వెళ్లారని రామ్‌మాధవ్ గుర్తుచేశారు. 'తరతరాలను ప్రభావితం చేసే శక్తి సాహిత్యానికి ఉంటుంది. శ్రీశ్రీ సాహిత్యం కూడా అనేకమందిని కదిలించింది. కానీ అది సామాజిక ప్రయోజనాన్ని, యువతరానికి మార్గ నిర్దేశనాన్ని చేయలేకపోయింది. అయితే శివభారతం ఆ పని చక్కగా నెరవేర్చింది. ఈ కావ్యంలో అన్నీ పద్యాలే. వాటిని ఇప్పుడు చదివి అర్థం చేసుకోవడం కష్టం. ఇలాంటి స్థితి రావడానికి మనం మాతృభాషను నిర్లక్ష్యం చేయడమే' అని రామ్ మాధవ్ విచారం వ్యక్తం చేశారు. దేశ ప్రజానీకం అనుసరించవలసిన విలువైన అంశాలను గ్రంథ రచయిత గడియారం వివరించారని అన్నారు. మహిళల పట్ల పూజ్యభావం ఉండడమే భారతీయతని, దానిని పాటిస్తే నేడు చూస్తున్న అత్యాచారాలు, ఘోరాలకు తావు ఉండదని, అదే విషయాన్ని శివాజీ జీవితం మనకు చెపుతుందని రామ్ మాధవ్ అన్నారు. యువతలో సంస్కారాలను నింపే ఇల్లు, గుడి, సమాజం నేడు ఆ పని చేయలేక పోతున్నందు వల్లనే సర్వత్ర గొడవలు, అవినీతి వంటివి కనిపిస్తున్నాయన్నారు. సైన్యంలో చేరాలనుకునేవారు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని ఇది సంస్కార లోపమేనని ఆయన అన్నారు. సాధారణ గిరిజనులలో సంస్కారాలు, దేశభక్తి నింపడం ద్వారా శివాజీ హిందూ సామ్రాజ్య స్థాపన చేయగలిగారని, ఇదే విషయాన్ని శివభారతం మనకు చెపుతుందని అన్నారు. ఇటువంటి గ్రంథాన్ని పునర్ముద్రించి ప్రజల మధ్యకు మరోసారి తెచ్చిన సంవిత్ ప్రకాశన్, గ్లోబల్ ఇల్యూమైన్ సంస్థలు ప్రశంసా పాత్రమైనవని ఆయన అభినందించారు.




కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఏమిటి? ఎందుకు? అనే విషయాల్లో స్పష్టత, ఏకాభిప్రాయం లోపించడం వల్లనే గత 70 ఏళ్లుగా మన దేశం ఒక అడుగు ముందుకు వెళితే నాలుగు అడుగులు వెనుకకు వేస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే సరైన దిశలో కదలి ఉంటే నేడు అనుభవిస్తున్న నష్టాన్ని నివారించగలిగే వారమని ఆయన అభిప్రాయపడ్డారు. శివాజీ మహారాజ్ అనుసరించిన విదేశాంగ, వ్యవసాయ, ఆర్థిక విధానాలు నేటికీ ఉపయోగకరమని అన్నారు. శివభారతం వంటి కావ్యాలను బోధిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగమని అన్నారు. మరో ముఖ్య అతిథి, శ్రీశైలం శివాజీ స్ఫూర్తి కేంద్ర కార్యదర్శి రఘురామయ్య, స్ఫూర్తి కేంద్ర నిర్మాణాన్ని వివరించారు. అందరూ స్ఫూర్తి కేంద్రాన్ని తప్పక సందర్శించి ప్రేరణ పొందాలని ఆహ్వానించారు.

వందేమాతర గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. తరువాత గ్లోబల్ ఇల్యూమైన్ సంస్థాపక సభ్యులు సంతోష్ 'శివభారతం' పునర్ముద్రణ గురించి వివరించారు. గడియారం వేంకటశేష శాస్త్రి గారి జీవిత విశేషాలను వారి మనవడు వేంకట శేషశర్మ సభికులకు పరిచయం చేశారు.

డా. కె.కె.వి. శర్మ 'శివభారతం' పుస్తక పరిచయం చేశారు. ఆ గ్రంథాన్ని డిజిటల్ రూపం లోకి తేవడానికి విశేష కృషి చేసిన శ్రీమతి నడింపల్లి సరోజినీరావును, గ్రంథ ప్రచురణకు సహకరించిన నాగేశ్వర్ గారిని సత్కరించారు. గ్రంథ రచయిత ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కూకట్‌పల్లి జిల్లా సంఘచాలక్ సుభాష్ చంద్ర బోస్, గ్లోబల్ ఇల్యూమైన్ సభ్యులు విజయసారథి పాల్గొన్నారు.

చిన్నారులు ఆలపించిన 'శివభారతం' కావ్యంలోని పద్యాలు సభికులను ఎంతగానో అలరించాయి. ★

తెలుసుకుందాం

## సత్యనారాయణస్వామి ఆలయం - గూడెం



తెలంగాణలోని మంచిర్యాల జిల్లా, దండేపల్లి మండలం, గూడెం గ్రామంలో గోదావరి నదీతీరాన, ప్రకృతి రమణీయతల మధ్య ఎత్తైన గుట్టపై ఈ ఆలయం కొలువుదీరింది. దీనిని 'తెలంగాణ అన్నవరం క్షేత్రం'గా పిలుస్తారు. గూడెం గ్రామానికి చెందిన గోవర్ధన పెరుమాండ్లస్వామి ఈ గుడిని నిర్మించినట్లుగా తెలుస్తోంది. ఆలయంలో స్వామివారు నిత్యపూజలు అందుకుంటున్నారు. నిత్యం ఎందరో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతం జరుపుకుంటూ ఉంటారు.

కథ

## సుమంతుడి తెలివి



జయపురాన్ని పరిపాలించే ధర్మనందన మహారాజు మంత్రివర్గంలో సుమంతుడు అనే మంత్రి ఉండేవాడు. అతను చాలా తెలివైనవాడు. మహారాజుకి చక్కటి సలహాలు ఇచ్చేవాడు. మహారాజుకి అతనంటే అభిమానం. ఇది చూసి ఓర్వలేక పోయారు, మిగతా మంత్రులు.

ఎలాగైనా సుమంతుడిని మంత్రివర్గం నుండి తప్పించాలని ఒక పథకం పన్నారు. అందరూ కలసి మహారాణి తమ్ముడి దగ్గరికి వెళ్లి, 'నీ అంత తెలివైన వాడిని రాజుగారు తన మంత్రివర్గంలో పెట్టుకోకపోవడం మాకు చాలా బాధగా ఉంది. సుమంతుడి కన్నా నువ్వు ఎందులో తక్కువ? అసలు నువ్వే సుమంతుడి కన్నా చాలా తెలివైనవాడివి. అతని బదులు నువ్వే మంత్రిగా ఉండాలని మా అందరి కోరిక' అని చెప్పారు. దీంతో అతను మహారాణి దగ్గరికి వెళ్లి, సుమంతుడి స్థానంలో తనను మంత్రిని చేయమని కోరాడు.

మహారాణి ఈ విషయాన్ని మహారాజుతో చెప్పింది. దానికి ఆయన అంగీకరించలేదు. ఏ తప్పు లేకుండా సుమంతుడిని తొలగించలేనన్నాడు. అప్పుడు మహారాణి, 'అయితే నేనొక ఉపాయం చెబుతాను వినండి. మీరు రేపు ఉద్యానవనంలో నాపై కోపంగా ఉన్నట్టు నటించండి. సుమంతుడితో నన్ను మీ దగ్గరికి పిలుచుకు రమ్మని చెప్పండి, నేను రాకపోతే అతన్ని మంత్రి పదవి నుండి తొలగిస్తానని చెప్పండి. అతను ఎంత పిలిచినా నేను రాను. దీంతో అతనిని తొలగించి మా తమ్ముడిని అతని స్థానంలో నియమించవచ్చు' అని కుటిల పథకం పన్నింది మహారాణి. మహారాజుకు ఇది నచ్చకపోయినా రాణి మాటను కాదనలేకపోయాడు. మరుసటి సాయంత్రం మహారాణి చెప్పినట్లే చేస్తూ, 'వెళ్లి మహారాణిని పిలుచుకురా! ఆమెతో నాకు క్షమాపణ

## పద్యము

వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
గని కల్ల నిజము దెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!

భావం : ఎవరు చెప్పినా వినాలి. వినగానే తొందర పడక నిదానంగా ఆలోచించాలి. అలా ఆలోచించి సత్యమేదో, అసత్యమేదో తెలుసుకున్నవారే విచక్షణ కలిగినవారు అని భావం.

## శ్లోకము

న జాతు కామః
కామానాముపభోగేన శామ్యతి।
హవిషా కృష్ణవర్త్మేవ
భూయ ఏవాభివర్ధతే॥

భావం : భోగాలను అనుభవించటం వల్ల కోరికలు చల్లారవు. పైగా వృద్ధిపొందుతూనే ఉంటాయి. అగ్నిహోత్రంలో ఆజ్యం, హవిస్సు వేయడం వల్ల అగ్ని వృద్ధి చెందుతుంది గానీ ఆరిపోదు కదా!

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| జయలలిత | రాజస్తాన్ |
| మాయావతి | తమిళనాడు |
| సుష్మాస్వరాజ్ | పశ్చిమబెంగాల్ |
| వసుంధర రాజె | ఢిల్లీ |
| మమతా బెనర్జీ | ఉత్తరప్రదేశ్ |

జవాబులు : జయలలిత–తమిళనాడు, మాయావతి–ఉత్తరప్రదేశ్, సుష్మాస్వరాజ్–ఢిల్లీ, వసుంధర రాజె–రాజస్తాన్, మమతా బెనర్జీ–పశ్చిమబెంగాల్

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### పురిపండా అప్పలస్వామి



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. బహుభాషావేత్త, జాతీయవాది, రచయిత, పాత్రికేయులు. నవంబర్ 13, 1904న విజయనగరం జిల్లా, సాలూరులో జన్మించారు. సహాయ నిరాకరణోద్యమం, హరిజనోద్యమం, ఖాదీ ప్రచారోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. విశాఖపట్నంలో అఖిల భారత చరఖా సంఘం వారి ఖాదీ భాండాగారంలో నిర్వాహకుడిగా కొంతకాలం పనిచేశారు. ఒరియా, హిందీ, బెంగాలీ, ఆంగ్ల భాషలలో సమధిక పాండిత్యాన్ని ఆర్జించారు. నవంబర్ 18, 1982న మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. భారతదేశంలో అతిపెద్ద గుహాలయం ఎక్కడుంది?
2. ఆరెంజ్ సిటీ అని ఏ నగరాన్ని పిలుస్తారు?
3. రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఎన్ని సంవత్సరాలు?

జవాబులు: 1. ఎల్లోరా (మహారాష్ట్ర); 2. నాగ్‌పూర్; 3. ఆరేళ్లు



చెప్పించు. లేకపోతే నిన్ను మంత్రిపదవి నుండి తొలగిస్తాను' అని సుమంతుడితో కోపంగా చెప్పాడు రాజు.

ఒక నమ్మకస్తుడి ద్వారా సుమంతుడికి మహారాణి పథకం తెలిసిపోయింది. సుమంతుడు మహారాణి దగ్గరికి వెళ్లి, రాజుగారు పిలుచుకు రమ్మన్నారని చెప్పకుండా, కుశల ప్రశ్నలు వేయసాగాడు. కాసేపటికి ఆ నమ్మకస్తుడు వచ్చి సుమంతుడి చెవిలో ఏదో చెబుతున్నట్టు నటించాడు. సుమంతుడు ఆశ్చర్యం నటిస్తూ, 'అయ్యో! అలాగా! మహారాణి గారు దుర్మార్గపు పనులు చేయమన్నారని మహారాజు గారికి కోపం వచ్చిందా! దీంతో అతను వేరే పెళ్లి చేసుకొని కొత్త రాణిని తెస్తానన్నారా?" అని అన్నాడు. తన పథకం బెడిసికొట్టి, తనకే ఆపద వచ్చిందని మహారాణి భయపడింది. పరుగు పరుగున మహారాజు దగ్గరికి వెళ్లి, అతని కాళ్లమీద పడి క్షమించమని వేడుకుంది. 'మీరు చెప్పినట్లే చేశాను మహారాజా!' అని అంటూ సుమంతుడు అక్కడి నుండి వెళ్లిపోయాడు.

"సుమంతుడు నీతో ఏం చెప్పాడు?" అని మహారాజు అడగగా, రాణి జరిగినదంతా వివరించారు. సుమంతుడి తెలివికి మహారాజు మనసులోనే అభినందించాడు. ★

## మెదడుకు మేత

ఆకాశంలో చెట్టు.. చెట్టు నిండా పువ్వులు.. ఎంత కొట్టినా రాలవు?

జవాబు: నక్షత్రాలు


## మంచిమాట

తోటివారితో కలసి నడుస్తూనే, వారిని తన దారిలో నడిపించడమే నాయకత్వం..




# వారఫలాలు

**27 జూన్-03జులై 2022**




సింహంభట్ల సుబ్బారావు
6300674054


**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. ఆలోచనలు స్థిరంగా ఉండవు. తొందరపాటు వద్దు. తరచూ ప్రయాణాలు సంభవం. దేవాలయాల సందర్శనం. వ్యాపారులకు లాభనష్టాలు సమానం. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు తప్పవు. పారిశ్రామికవేత్తలు, రచయితలకు విదేశీ పర్యటనలు వాయిదా పడవచ్చు. 1, 2 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆదాయానికి లోటుండదు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న కొన్ని సమస్యల నుంచి గట్టెక్కుతారు. చర, స్థిరాస్తుల వృద్ధి. విద్యార్థుల నైపుణ్యానికి గుర్తింపు లభిస్తుంది. గృహం, వాహనాలు కొంటారు. వ్యాపారులు చిక్కులు అధిగమిస్తారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు రావచ్చు. కళాకారులు, క్రీడా కారులకు అవార్డులు. 2,3 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

భూ, గృహ యోగాలు కలిగే సూచనలు. మీ నిర్ణయాలను అందరూ హర్షిస్తారు. పెద్దల సలహాలు స్వీకరిస్తారు. వ్యాపారులకు మరింత అనుకూలస్థితి. ఉద్యోగులకు ఉన్నత శ్రేణి నుంచి ప్రశంసలు అందుతాయి. కళాకారులకు అవార్డులు. పరిశోధకులు, క్రీడాకారులు సత్తా చాటుకుంటారు. 27,28 తేదీల్లో దూరప్రయాణాలు. వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఇళ్లు, వాహనాలు సమకూర్చుకుంటారు. విద్యార్థులు ప్రతిభ చాటుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉండి అప్పులు తీరతాయి. వ్యాపారులకు అనుకూల పరిస్థితులు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఆటంకాలు తొలగుతాయి. పారిశ్రామికవర్గాలకు విదేశీయానం. కళాకారులు, సాంకేతిక నిపుణులకు విదేశీ పర్యటనలు. 2,3 తేదీలలో అనారోగ్యం. ఆకస్మిక ప్రయాణాలు. దేవీఖడ్గమాల పఠించండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఆశించిన రాబడి సమకూరి అవసరాలు తీరతాయి. వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. వాహనయోగం. ఇంటి నిర్మాణ యత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారులు పెట్టుబడులకు తగినంతగా లాభాలు పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు రావచ్చు. రాజకీయ వర్గాలకు కొత్త పదవులు. 30, 1 తేదీల్లో ఆరోగ్య, కుటుంబ సమస్యలు. మానసిక అశాంతి. కనకదుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

రాబడి పెరిగి అప్పులు తీరతాయి. విద్యార్థులు ప్రతిభను నిరూపించుకుంటారు. ఇంట్లో శుభ కార్యాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఆటంకాలు తొలగుతాయి. కళాకారులు, పరిశోధకులకు ఆహ్వానాలు అందుతాయి. 28,29 తేదీలలో దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. ఖర్చులు అధికం. ఆదిత్య హృదయం పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కొత్త ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబంలో శుభకార్యాలపై సంప్రదింపులు జరుపుతారు. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులు విధి నిర్వహణలో చికాకులు తొలగి ముందుకు సాగుతారు. కళాకారులకు సన్మానాలు. పరిశోధకులు, క్రీడాకారులకు అరుదైన పురస్కారాలు దక్కవచ్చు. 27,28 తేదీలలో వివాదాలు. సుబ్రహ్మణ్యేశ్వరుని పూజించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

నిరుద్యోగుల కల ఫలించే సమయం. అదనపు ఆదాయం సమకూరుతుంది. ఇంటిలో శుభకార్యాలు. వ్యాపారులకు నూతన పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు హోదాలు మరింత పెరుగుతాయి. కళాకారులకు పురస్కారాలు, సన్మానాలు. సాంకేతిక నిపుణులు, రచయితలు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. 29, 30 తేదీల్లో ఖర్చులు. ఆస్తి వివాదాలు. గణేశాష్టకం పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

యత్నకార్యసిద్ధి. ఆదాయం పెరిగి సంతృప్తిని ఇస్తుంది. దీర్ఘకాలిక రుణబాధలు తొలగుతాయి. నిరుద్యోగులకు ఉద్యోగయోగం. మీ నిర్ణయాలు కుటుంబ సభ్యులను మెప్పిస్తాయి. వాహనయోగం. రాజకీయవర్గాలకు పదవీ యోగం. క్రీడాకారులు, సాంకేతిక నిపుణులకు విశేష గుర్తింపు. 27,28 తేదీల్లో ఖర్చులు. శారీరక రుగ్మతలు. లక్ష్మీస్తుతి మంచిది.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయం అంతంత మాత్రంగా ఉంటుంది. వ్యాపారులు ఒడిదుడుకుల నుంచి బయటపడతారు. ఉద్యోగులకు శుభవార్తలు అందుతాయి. విలువైన సామగ్రి కొనుగోలు చేస్తారు. రాజకీయవేత్తలు, కళాకారులకు సామాన్యంగా ఉంటుంది. రచయితలు, మేధావులు సత్తా నిరూపించుకుంటారు. 2, 3 తేదీల్లో ఆస్తి వివాదాలు. అనుకోని ఖర్చులు. రాఘవేంద్ర స్తోత్రాలు పఠించండి.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

శుభవార్తా శ్రవణం. అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేసే వరకూ విశ్రమించరు. మీ ఆశయాలు, లక్ష్యాలు సాధిస్తారు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. వాహనాలు, భూములు కొనుగోలులో ప్రతిబంధకాలు తొలగుతాయి. వ్యాపారులు లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు వచ్చే అవకాశం. 30,1 తేదీలలో వృథా ఖర్చులు. ఆరోగ్య సమస్యలు. నవగ్రహ స్తోత్రాలు పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

కష్టానికి ఫలితం పొందుతారు. ఆర్థిక ఇబ్బందులు తీరి ఊరట చెందుతారు. అనుకున్న కార్యక్రమాలు సమయానికి పూర్తిచేస్తారు. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు అరుదైన అవకాశాలు దక్కుతాయి. 29,30 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక అశాంతి. విష్ణుసహస్ర నామ పారాయణ పఠించండి. ★

# పదరసం-372

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 | | 2 | | 3 | | 4 | ✠ | 5 |
| 6 | | ✠ | | ✠ | | ✠ | 7 | 8 | |
| 9 | | 10 | | ✠ | ✠ | 11 | | | |
| | ✠ | | ✠ | 12 | 13 | | ✠ | | ✠ |
| ✠ | 14 | | | ✠ | | ✠ | 15 | ✠ | 16 |
| 17 | ✠ | | ✠ | 18 | ✠ | 19 | | | |
| 20 | | ✠ | 21 | | | | | ✠ | |
| | ✠ | 22 | | | ✠ | | ✠ | 23 | ✠ |
| 24 | | | ✠ | 25 | 26 | ✠ | 27 | | 28 |
| | ✠ | 29 | | ✠ | 30 | | | ✠ | |

**పదరసం – 372**

పేరు : ..........................................................................................

చిరునామా:..........................................................................................

..........................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..........................................

## ఆధారాలు

**అడ్డం**

1. బోన్సాయ్ మొక్కలు కథతో ప్రసిద్ధ రచయిత్రి (7)
6. పార్వతి (2)
7. చిలుకను బంధించి ఉంచే ఊచల పరికరం (3)
9. రాజహంస, రాజశ్రేష్ఠుడు (4)
11. మోసగింపబడినవాడు (4)
12. పంకము (3)
14. మన్మథుడు (3)
19. బేగి, తొందరగా మధ్యలో ఇంగ్లిష్ పుస్తకం ఉంది (4)
20. భూమి (2)
21. బాగు కానిది, పొసగనిది (5)
22. కులాలుడు (3)
24. దారంతో ఓ ఎర్రని పువ్వు (3)
25. నీటికాకి (2)
27. వేట కుక్క (3)
29. అరవై నిముషములు (2)
30. బుద్ధి, మనీష (3)

**నిలువు :**

1. నాగార్జున పత్ని, అఖిల్ తల్లి సినీరంగం (3)
2. రమింపనిచ్చు (3)
3. స్మృతి, జ్ఞాపకం (2)
4. వీణ (3)
5. కుర్రవాడు, వెళ్లిపొమ్మని రమ్మని ఒకే పదంలో (3)
6. పక్షి, పులుగు, చర్మము (3)
8. గానము లోనివే! (3)
10. సరస్వతీ శివ వాహనాలతో ఒక రాగం (4)
11. శతము (2)
13. కాంతి (2)
15. పాము విడిచేది (3)
16. గరుత్మంతుని తల్లి (3)
17. పి.వి.నరసింహారావు అధిష్ఠించిన పెద్ద పదవి (5)
18. కామెర్ల జబ్బు, చెట్ల మీద ఉండే ఓ రకం పాము (4)
19. ఏనుగు (3)
21. తల్లి (2)
22. లేడి, జింక (3)
23. వ్యాధి బారిన పడినవాడు (2)
26. ఇది బలీయంట! (2)
27. నెల్లూరు స్త్రీకి వ్యవహారం (2)
28. రావణపురి, ఇదోరకం చుట్ట (2)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 జూలై 10 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 368 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 క | 2 వి | సే | 3 స | ✠ | 4 ధూ | 5 మ | పా | 6 నం |
| 7 గు | ✠ | రి | ✠ | కు | ✠ | ✠ | తి | ✠ | ద |
| 8 స | తి | ✠ | 9 ప | లు | మా | 10 రు | ✠ | 11 వా | న |
| గు | ✠ | 12 తె | ✠ | డు | ✠ | 13 ద్రా | క్ష | ✠ | ము |
| 14 స | 15 క | లం | ✠ | ✠ | ✠ | భ | ✠ | 16 ద్వా | ✠ |
| ✠ | 17 అ | గా | టు | ✠ | 18 ర్ | షే | ✠ | 19 రం | 20 భ |
| 21 త్య | ✠ | ణ | ✠ | ✠ | ✠ | 22 క | పి | ✠ | క్తి |
| 23 మే | కు | ✠ | 24 ప | న్న | 25 గ | ము | ✠ | 26 యూ | గీ |
| వా | ✠ | 27 మం | ✠ | ✠ | ర్య | ✠ | 28 వీ | ✠ | తం |
| 29 హం | త | కు | డు | ✠ | 30 ము | ద్ర | ణ | ము | ✠ |

**విజేతలు:** ఎస్.నాగార్జునాచారి, పి.రాజేశ్వర్‌రావు, సి.గిరిజా శంకరరావు, జి.సుధీర్, బి.ఇందుశేఖర్–హైదారాబాద్, వి.రామలింగాచారి, టి.రేవతి–యాదగిరిగుట్ట, వి.పద్మా రంగనాథ్–నిజామాబాద్, జి.రవీంద్ర, జి.రంజని, కె.అల్లీ రాణి–చిత్తూరు, సి.హెచ్.చక్రపాణి–గుంటూరు, వి.ఉమా మహేశ్వరశర్మ–అనంతపురం, ఎస్.రాజు–కర్నూలు, జి.ఆదినారాయణరెడ్డి–కడప, డా॥బి.ధన్వంతరి–మచిలీపట్నం, ఎన్.సుభాష్ చంద్రబోస్–విశాఖపట్నం, డా॥కె.ప్రకాశరావు– విజయనగరం, వి.భాస్కరయ్య–చెన్నై, కె.కాంతామణి– భువనేశ్వర్.

**బహుమతి పొందిన విజేత:**
**డా॥కె.ప్రకాశరావు - విజయనగరం**

'విరాటపర్వం' నిజ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన సినిమా. 1992 ప్రాంతంలో ఖమ్మంకు చెందిన సరళ అనే మహిళా నక్సలైట్ కథ ఇది. కమ్యూనిస్టు కుటుంబానికి చెందిన సరళ ఇంటర్మీడియెట్ చదువుతున్న సమయంలోనే విప్లవం మీద అభిమానంతో దళంలో చేరాలని ఇంట్లో చెప్పకుండా అడవి బాట పట్టింది. ఎంతో కష్టపడి నక్సలైట్లను కలుసుకుని, దళంలో చోటు దక్కించుకుంది. అయితే ఆమె పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతో నక్సలైట్ నేత శంకరన్న ఆమెను చిత్రహింసలకు గురిచేసి, చంపేసి, శవాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా దహనం చేశాడని అప్పట్లో వార్తలు వచ్చాయి. సరళ జీవిత కథను తెలుసుకున్న దర్శకుడు వేణు కమ్యూనిస్టు సాహిత్యం వైపు మళ్లుతుంది. నక్సలైట్ దళ నాయకుడు శంకరన్న (రానా) రాసే కవిత్వం, ఇతర రచనలు ఆమెను ఆకట్టుకుంటాయి. ఒకానొక సమయంలో తమ ఊరికి వచ్చి శంకరన్న పోలీసులను ఎదురించడం చూసి, తనకు తెలియకుండా అతనితో ప్రేమలో పడిపోతుంది. ఎలాగైనా శంకరన్నను కలుసుకుని అతనితో జీవితాన్ని పంచుకోవాలని ఆశపడుతుంది. రకరకాల అవరోధాలను అధిగమించి అడవి చేరుతుంది. మధ్యలో ఆమెకు నక్సలిజం గురించి, వారు చేసే హింస గురించి కొంత బోధపడుతుంది. నిస్సహాయుడిగా ఉన్న శత్రువును కాల్చిచంపడం సబబు కాదనీ అనిపిస్తుంది. ప్రేమతో ఎదుటి వ్యక్తి మనసుల్ని జయించాలి తప్పితే ఆయుధంతో కాదనీ అర్థం అవుతుంది. అయితే నక్సలైట్లకు అనుకూలంగా మలచడం దారుణం.

వెన్నెల విషాదగాథను తెరకెక్కించాలని తపించిన వేణు ఊడుగుల నిజానికి ఆమె ప్రేమను వెండితెరపై చూపించే క్రమంలో కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని, దానిలో ఉన్న గొప్ప గుణాలను కీర్తించే పనిని భుజానకెత్తుకున్నారు. పోలీసులు ప్రజలను హింసించే పరమ కిరాతకులు కాగా, నక్సలైట్ల వల్లే వారికి రక్షణ అన్నట్టు చూపించారు. రాజ్యహింసను గ్లోరిఫై చేస్తూ, దానికి విరుగుడు నక్సలిజం మాత్రమే అని చెప్పారు. ఇది వెన్నెల జీవితకథ అయినా, ఆ పాత్రకూ సంపూర్ణ న్యాయం దక్కలేదు. వెన్నెల విప్లవాన్ని ప్రేమించిదని ఆమె కుటుంబ సభ్యులు చెబుతుండగా, నక్సలైట్ నేత శంకరన్న రచనల పట్ల ఆకర్షితురాలై, అతనిపై ప్రేమ పెంచుకుని అడవిబాట పట్టినట్టు ఇందులో

విఫలమైన సిద్ధాంతాన్ని పట్టుకుని వేళ్లాడటమంత మూర్ఖత్వం మరొకటి ఉండదు. కానీ గత కాలపు అనుభవాల నుండి బయటకు రాలేక కొందరు అందులోనే పడి కొట్టుకుంటూ ఉంటారు. అదే సమయంలో తాము ఇష్టపడ్డ అరాచక సిద్ధాంతాన్ని ఈ తరం మదిలో ఇంజెక్ట్ చేయాలని తపన పడుతుంటారు. తెలుగు సినిమా రంగంలో ఇప్పుడు కొందరు దర్శకులు అదే పని చేస్తున్నారు. 'పక్క రాష్ట్రాలలో ఇలాంటి చిత్రాలదే హవా.. కమర్షియల్ సక్సెస్ ఖాయం' అంటూ నిర్మాతలకు ఊదరగొట్టేసరికీ ఆ దర్శకుడు చెప్పింది నిజమని నమ్మి, అందులోని లోటుపాట్లను, దాని వల్ల సమాజానికి జరిగే హానిని గుర్తించకుండా, కురువబోయే కాసుల వర్షాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. తీరా సినిమా విడుదలయ్యాక వారికి తత్త్వం బోధపడతోంది. తాజాగా విడుదలైన 'విరాటపర్వం' విషయంలోనూ అదే జరిగింది. గతంలో 'నీదీ నాదీ ఒకే కథ' చిత్రాన్ని తెరకెక్కించి, చక్కని గుర్తింపు పొందిన వేణు ఊడుగుల ఈ సినిమాను రూపొందించారు.




# కాలంచెల్లిన సిద్ధాంతానికి పట్టంకట్టే యత్నం


ఊడుగులకు ఆమెపై బోలెడంత సానుభూతి కలిగింది. ఓ అమాయకపు మహిళ నక్సలిజం మీద అభిమానంతో తన జీవితాన్ని ఎలా అర్ధాంతరంగా ముగించుకుందో వెండితెరపై చూపాలని అనుకున్నాడు. సంతోషం. ఈ హృదయ విదారకమైన కథను సినిమాగా తీస్తానని వేణు ఊడుగుల నిర్మాతలకు చెబితే, పెద్దమనసుతో సుధాకర్ చెరుకూరి, సురేశ్ బాబు అంగీకరించి ఉండొచ్చు. అయితే 'విరాట పర్వం' సినిమా ఇందుకు పూర్తి భిన్నంగా తెరకెక్కింది.

సినిమా కథ ఏమిటంటే.. వెన్నెల (సాయి పల్లవి) చిన్నప్పటి నుండి కృష్ణుడి భక్తురాలు. ఆమె తండ్రి (సాయిచంద్) గ్రామంలో ఒగ్గు కథలు చెబుతుంటాడు. తండ్రి చెప్పే ఒగ్గుకథలలో కృష్ణుడు–మీరాబాయి బంధం ఆమెను విశేషంగా ఆకట్టుకుంటుంది. యుక్తవయసు రాగానే వెన్నెల మనసు శంకరన్న మీద ఉన్న గుడ్డి ప్రేమ ఆమెను మైకంలా కమ్మేస్తుంది. చివరకు ఆమె కూడా తుపాకీ పట్టుకుంటుంది. అదే సమయంలో తమ దళంలో ఓ కోవర్ట్ చేరిందనే సమాచారం హైకమాండ్ నుండి రావడంతో వెన్నెలే కోవర్ట్ అని భావించి, శంకరన్న ఆమెను కాల్చేస్తాడు. తిరిగి జన్మంటూ ఉంటే తాను అదే తల్లిదండ్రులకు పుడతానని, అడవి బిడ్డగా ఇదే జీవితాన్ని గడుపుతానని మనసులో వెన్నెల అనుకుంటూ ప్రాణం విడుస్తుంది. అదే సమయంలో తమకొచ్చిన సమాచారం తప్పని, వెన్నెల కోవర్ట్ కాదనే విషయం శంకరన్నకు తెలుస్తుంది. కానీ అప్పటికే జరగాల్సిన అనర్థం జరిగిపోతుంది. ఓ అనాలోచిత, ఆవేశపూరిత నిర్ణయం కారణంగా ఓ నిండు ప్రాణం అప్పటికే బలైపోతుంది. కానీ దీనిని కూడా మసిపూసి మారేడు కాయ చేసిన చందాన చూపించారు. నక్సలిజం గురించి తెలుసుకోకుండా అమాయకంగా ఆమె ఆ బాటలో సాగినట్టు సినిమాలో చూపించారు. నిజానికి ఆమెది కమ్యూనిస్టు కుటుంబం. వారికి నక్సలిజం గురించి తెలియదని అనుకోలేం. ఇక సరళ అగ్రకులానికి చెందిన మహిళ కాగా సినిమాలో వెన్నెలను అట్టడుగు వర్ణానికి చెందినదిగా చూపారు. నక్సలైట్లు ఆమెను హత్య చేసే సమయంలో కూడా ఆ సిద్ధాంతం పట్ల వెన్నెలకు ఎలాంటి ద్వేషం లేదని చెప్పించారు. తరచి చూస్తే 'వెన్నెల కథ' అనే పేరుతో నక్సలిజాన్ని ఎలివేట్ చేయడమే మనకు కనిపిస్తుంది.

అయితే ఇవాళ్టి ప్రేక్షకులు తెలివైనవారు కావడంతో నిర్ద్వంద్వంగా ఈ సినిమాను తిప్పి కొట్టారు. శుభం!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.200/-




వెల : ₹.200/-




వెల : ₹.390/-




వెల : ₹.300/-




వెల : ₹.200/-





వెల : ₹.250/-





వెల : ₹.200/-





వెల : ₹.200/-





వెల : ₹.250/-





వెల : ₹.250/-





వెల : ₹.599/-





వెల : ₹.349/-




వెల : ₹.695/-




వెల : ₹. 799/-




వెల : ₹.50/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 74 Issue : 35

